Pubilshed from Eluru

PRGI NO : APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




ఏలూరు ELURU | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 119 Issue No : 119 | బుధవారం Wednesday | ఏప్రిల్ 1, 2026 1 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## జూలై కల్లా రాష్ట్రమంతటా సంజీవని అమలు



### ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్'

- మెరుగైన ప్రజారోగ్యం కోసం గ్రామ సభలు, హెల్త్ క్యాంపులు
- ఏడాదిలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు - రూ.162 కోట్ల వ్యయం
- 5 పిల్లర్లతో పటిష్టంగా 'ఏపీ హెల్త్ మేనేజ్మెంట్ పాలసీ'
- సంజీవని ప్రాజెక్టుపై సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు

2 లో



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మెరుగైన ప్రజారోగ్యం కోసం అందరూ ఉద్యమంలా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏప్రిల్ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు. ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంజీవని ప్రాజెక్టుపై క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్థవంతంగా అమలవుతోన్న ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు.

## శభాష్ నాయకా..!

( రామమోహన్ రెడ్డి )

ప్రజా క్షేమం ఆకాక్షించే వాడే నిజమైన రాజకీయుడు.ప్రజా సమస్యల కోసం పదవులని కూడా లెక్క చేయక తమ ను నమ్మిన ప్రజానీకం కోసం పరితపించే నాయకుడు దొరకడం ఎంతో అదృష్టం అలాంటి నాయకుడే యానాం సీనియర్ నాయకుడు, ప్రస్తుత కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మల్లాడి కృష్ణారావని ఉభయ రాష్ట్రాల ప్రజలు ఆయన్ని కొనియాడుతు ఉన్నారు.



### నాయకుడంటే మల్లాడినే...

- ప్రజా సమస్యలపై పోరటమే పరమావధిగా...
- స్వరాష్ట్రం తో పాటు పొరుగు రాష్ట్రాల ప్రజల కొసం..
- ఆంధ్రా సీఎం తో ప్రత్యేక సమావేశం..
- ఓ ఎంజీసీ పరిహారం కోసం ఆగని పోరాటం..
- బాధితుల శ్రేయస్సుకోసం బాసటగా నిలిచేందుకు ..
- ప్రజా సంక్షేమ కోసం పరితపిస్తూ..
- ప్రత్యక్ష రాజకీయాలతో సంబంధం లేకుండా..
- పోరాట స్పూర్తితో ముందుకు సాగుతూ..
- ప్రజలు అల్లాడుతుంతే మల్లాడి చూడలేక..
- దటీజ్ మల్లాడి కృష్ణారావు..

2 పేజీలో..



### ఆసుపత్రి నుంచి సోనియా డిశ్చార్జ్



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత సోనియాగాంధీ ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. వాతావరణ మార్పుల వల్ల ఆమె పొట్ట, మూత్రనాళ ఇన్ఫెక్షన్‌కు గురవ్వడంతో చికిత్స కోసం కుటుంబ సభ్యులు సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చేర్పించారు. తన ఆరోగ్యం మెరుపడిన తర్వాత మంగళవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

2 లో



### బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

- నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి
- సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం

కోల్‌కతా : భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు.

2 లో

## చేనేతలకు 'పవర్' గిఫ్ట్

### నేటి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత విద్యుత్ అమలు

- మగ్గాలకు 200, మరమగ్గాలకు 500 యూనిట్లు ఫ్రీ
- ఏడాదికి రూ.150 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం
- 1,04,488 చేనేత కుటుంబాలకు లబ్ధి
- ఎన్నికల ముందు ఇచ్చిన మరో హామీని నిలబెట్టుకున్న ఎన్డీఏ ప్రభుత్వం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో చేనేత వర్గానికి చారిత్రాత్మకమైన భరోసా కల్పిస్తూ సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బుధవారం నుంచి చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం అమల్లోకి రానుంది. లక్షలాది మంది చేనేత కళాకారుల కుటుంబాల్లో ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావడమే లక్ష్యంగా చేపట్టిన ఈ పథకం ద్వారా మగ్గాలకు నెలకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌కు నెలకు 500 యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా అందిస్తోంది. విద్యుత్ ఛార్జీల భారాన్ని తగ్గించి, చేనేత వృత్తికి మరింత అండగా నిలిచేందుకు ప్రజా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.



2 లో..

#### లక్ష చేనేత కుటుంబాలకు లబ్ధి

ఉచిత విద్యుత్ పథకం అమలుతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93,000 మగ్గాలున్న కుటుంబాలు, 11,488 పవర్ లూమ్ కుటుంబాలు ప్రత్యక్షంగా లబ్ధి పొందనున్నాయి. దీని కోసం ప్రభుత్వం ఏడాదికి దాదాపు రూ.150 కోట్లు వెచ్చించనుంది. ఈ రాయితీ ద్వారా ఒక్కో చేనేత కార్మికుని కుటుంబానికి ఏడాదికి రూ.8,640, అలాగే పవర్ లూమ్ యూనిట్లకు



### విజయ్ పై కేసు నమోదు

చెన్నై : తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ చీఫ్ విజయ్‌కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు ఆయనపై ఇసి కేసు నమోదు చేసింది. వచ్చే నెలలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఈ నేపథ్యంలో టీవీకే చీఫ్ విజరు రాష్ట్రమంతా పర్యటిస్తున్నారు. ఇటీవల చెన్నైలో రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో ద్వారా ఎంతోమందికి ఇబ్బందులెదురయ్యాయి.

- మిగతా 2లో..

## నెల్లూరు, కడప జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

- వింజమూరులో నేడు పింఛన్ల పంపిణీలో పాల్గొననున్న ముఖ్యమంత్రి
- ఒంటిమిట్టలో సీతారాములవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్న సీఎం దంపతులు
- రాత్రికి ఒంటిమిట్టలోనే సీఎం బస



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి : నెల్లూరు, కడప జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు పర్యటించనున్నారు. ఓవైపు పేదల సేవలో, మరోవైపు భగవంతుని సేవలో అన్నట్టుగా ఒకే రోజు రెండు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు. మొదట నెల్లూరు జిల్లా, వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు అందించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా ఒంటిమిట్టకు వెళ్లి సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సంధర్భంగా సీతారాముల వారికి సతీసమేతంగా పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పిస్తారు.

2 పేజీలో..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు నేరుగా అతిపెద్ద నగదు బదిలీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా జరుగుతోంది. 22 నెలల్లోనే రూ.60,437 కోట్లను ప్రభుత్వం పింఛన్ల రూపంలో పేదలకు అందించింది. ఈ ఏప్రిల్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 62.60 లక్షల మందికి



## బందరులో ఒక బఫూన్ ఉన్నాడు

### మంత్రి కొల్లు రవీంద్ర

- వైసీపీ నేత పేర్ని నానిపై తీవ్ర విమర్శలు
- మడ అడవులు ఆక్రమించి పేర్ని నాని అక్రమంగా చెరువులు తవ్వారన్న ఆరోపణ
- తప్పు చేసిన వారిని ఎవరినీ వదిలిపెట్టబోమని అధికారులకు ఆదేశాలిచ్చినట్లు వెల్లడి
- మంత్రి కొల్లు రవీంద్ర మీడియా సమావేశం

2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాష్ట్ర ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. మంగళవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్‌తో పాటు పేర్ని నానిని లక్ష్యంగా చేసుకుని ఆయన తీవ్ర

## సంపాదకీయం

# భారత ఎన్నికల తీరు మారాల్సిందే !

ఎన్నికల సంస్కరణలు చేయకుండా, పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెంచినంత మాత్రాన భారత్ భవిష్యత్ మారదు. రాజకీయ పార్టీలకు మేలు చేసే నిర్ణయాలు తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం లేదు. ప్రధానంగా పదేపదే సభ్యులు కొందరే పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఎన్నికవుతున్నారు. దీనిని అరికట్టాల్సి ఉంది. సీట్లు పెంపు తీరును తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తప్ప పడుతున్నారు. దీంతో దక్షిణాదికి అన్యాయం జరుగుతుందని అంటున్నారు. దీనిపైనా చర్చించాలి. దేశంలో ప్రజలకు రాజకీయ అవకాశం రావాలి. ముఖ్యంగా దళిత, గిరిజన, మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు రావాలి. వారిని ఈ దేశ అధికారంలో భాగస్వామ్యం చేయాలి. కానీ అలా జరగడం లేదు. కేవలం కొన్ని సీట్లు వారికి కేటాయిస్తు న్నాయి. రాకీయంగా దళితులు, గిరిజనులకు కనీసం 50శాతం సీట్లు రిజర్వ్ చేయాలి. అందులోనూ గతంలో వరుసగా ఎన్నికవుతూ వస్తున్న వారిని మళ్లీ పోటీకి దూరం చేయాలి. అలాగే రెండు టర్మ్‌లకు మించి అవకాశం లేకుండా సంస్కరణలు చేయాలి. లేదా రాజ్యాంగ సవరణ చేయాలి. అప్పడే ఇప్పడు పాతుకు పోయిన వారు బయటకు పోతారు. పార్లమెంట్, అసెంబ్లీలో కొత్తతరం ప్రవేశిస్తుంది. కొత్తగా ఆలోచిస్తారు. ఇటీవల పార్లమెంటులో ఎన్నికల సంస్కరణలపై చర్చ తూతూ మంత్రంగా సాగింది. అసలు విషయాలను పక్కదారి పట్టించేలా చేశారు. ఇలాంటి విషయాలను ఏ ఒక్కరూ ప్రతిపాదించలేదు. అధికార బిజెపి లేదా ఎన్‌డిఎ కూడా పక్కాగా ఎన్నికల సంస్కరణల ప్రతిపాదనలు ప్రకటించడంలేదు. విపక్షనేత రాహుల్ కేవలం సర్‌ను వ్యతిరేకించడం మాత్రమే అలవాటు చేసుకున్నారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకుని ఊరేగుతున్న రాహుల్‌కు రాజ్యాంగంలో ఏముందో తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఎందుకంటే ఎన్నికల ప్రక్రియ విఫలం అవుతోంది. డబ్బున్న వారే ఎన్నికవుతున్నారు. ఒక్కరే పదేపదే చట్టసభల్లో ఉంటున్నారు. వీలయితే జీవితాంతం చట్టసభ సభ్యులుగా ఉంటున్నారు. ఇక దొంగ ఓట్లను చేర్పించి, ఓట్లను చోరీ చేస్తున్నారు. పదేపదే ఎన్నికల నిర్వహణతో దేశ ఖజానాపై భారం మోపుతున్నారు. ఒకేదేశం, ఒకే ఎన్నిక అంటున్న బిజెపి కూడా దీనిపై సమగ్ర విధానం ప్రకటించడం లేదు. మన ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాలను చర్చించి, రాజ్యాంగ సవరణకు పూనుకోవాలి. ప్రధానంగా దేశానికి భారంగా మారిన పదేపదే ఎన్నికల నిర్వహణ విధానం మారాలి. అన్ని రాష్ట్రాల్లో ఒకే తడవలో ఎన్నికలు జరిగేలా చూడాలి. రాజకీయ పార్టీలు నిరంతరం ఎన్నికలు ఉండాలని కోరుకుంటున్నాయి. అలాగే తామే నిరంతరం ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో తిష్టవేయాలని చూసుకుంటున్నారు. ఇదే వీరి ఎన్నికల సంస్కరణగా ఉంది. ఇలాంటి ఎన్నికల వల్ల కొందరే ప్రజాప్రతినిధులుగా కొనసాగుతున్నారు. అలాగే ఒక వ్యక్తి రెండుచోట్ల పోటీ చేసే పద్ధతిని కూడా రద్దు చేయాలి. గతంలో రాహుల్ రెండుచోట్ పోటీ చేశారు. మోడీ చేశారు. ఇప్పడు తమిళనాట విజయ్ కూడా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీనివల్ల కూడా ఖజానాపై భారం పడుతుంది. ఇలాంటి విషయాల్లో అన్ని పార్టీలది ఒకటే దారిగా ఉంది. ఎందుకంటే ప్రజాస్వామ్యం ముసుగులో నేతలు నియంతలుగా మారుతున్నారు. ఈ క÷-రమంలో ఇప్పడు పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు పెరగడం వల్ల మరికొందరు చట్టసభల్లోకి వస్తారు. దీంతో ఖజానాపై మరింత భారం పడుతుంది. అలాగే వారికి సౌకర్యాలు పెరుగుతాయి. అందువల్ల ప్రజాప్రతినిధులకు లక్షల్లో జీతాలు, జీతభత్యాలు, పెన్షన్లను కూడా రద్దు చేయాలి. ఒక్కో ప్రజాప్రతినిధి రెండేసి పెన్షన్లు కూడా పొందుతున్నారు. పార్లమెంటుకు పనిచేసి, అసెంబ్లీకి ఎన్నికైన వారు రెండుచోట్లా పెన్షన్లు పొందుతున్నారు. అందుకే చట్టసభలకు తప్ప, సభ్యులకు అధికారాలే తక్కువగా ఉంటే సమస్య రాదు. చట్టసభలకు ఎన్నికైన సభ్యులకు అలవిమాలిన సౌకర్యాలను కూడా తగ్గించాలి. పెన్షన్లు తక్షణం ఎత్తేయాలి. 2026 జనాభా గణన ఆధారంగా పార్లమెంటరీ నియోజకవర్గాల పునర్విభజన జరగాల్సి ఉంది. ఒకే దేశం, ఒకేఎన్నిక అంటే పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఒకేసారి ఎన్నికల నిర్వహణ జరగాలి. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ జరగాల్సిందే. అలాగే దొంగ ఓట్లు లేకుండా పక్కాగా ఓటరు కార్డు ఉండాలి. నిరంతరం ఓటరు జాబితాను సమీక్షించే విధానం రావాలి. ఎక్కడ నివాసం ఉంటే అక్కడే ఓటేసేలా చట్టబద్ధత ఉండాలి. నేతలు రెండు పర్యాయాలకు మించి పోటీ చేసే అవకాశం లేకుండా చూడాలి. ఒక దేశం, ఒక ఎన్నిక అనేది బీజేపీకి ప్రయోజనాలను సమకూరుస్తుందనే వాదనలో పసలేదు. పార్లమెంటు, రాష్ట్ర శాసనసభకు ఒకేసారి ఎన్నికలు జరపడం వల్ల అధికారంలో ఉన్న పార్టీకి పరిస్థితులు అనుకూలమవుతాయని వితండ వాదనతో దీనిని వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఎన్నికల సంస్కరణ అనేది ఓటర్లకు సంబంధించినది మాత్రమే కాదు. యావత్తు భారత జాతికి సంబంధించినది. ఇది పార్లమెంటులో ప్రస్తుతం ఉన్న ఎంపిల వ్యవహారం అస్సలు కానేకాదు. తమను అత్యున్నత చట్టసభకు తీసుకువచ్చి, తద్వారా అధికారాన్ని అప్పగించిన ఓటర్లు తమ ఓటు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సి ఉంది. పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థ కోసం నియమ నిబంధనలను మార్చాల్సిన ఆవశ్యకత విషయమై పార్లమెంటేరి యన్లంతా చర్చించాలి. అలాగే ఎన్నికలలో ధనబలం, కండబలం ప్రభావాన్ని తగ్గించేందుకు తీసుకురావాల్సిన చట్టాల గురించీ చర్చించాలి. ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికత చాలా ముఖ్యం అన్న విషయం ఇక్కడ గుర్తించాలి. ఎన్నికల వ్యవస్థలో ఉన్న లోపాల కారణంగా రాజకీయ నేతలు అనుసరిస్తున్న వికృతాలను నిరోధించేందుకు పార్లమెంటు చర్చించడం కూడా ముఖ్యం. ప్రధానంగా ప్రజల భాగస్వామ్యం పెరగాలి. పేదలైన ప్రజలకు చట్టసభలో ప్రవేశించే అవకాశం రావాలి. అవసరమైతే ఇందుకు నిబంధనలు లేదా రిజర్వేషన్లు పెట్టాలి. చట్టసభల్లో నిరంతరం కొత్తవాళ్లు ఎన్నికలైతేనే అవినీతి, మోనోపలి తగ్గుతుంది.

# శభాష్ నాయకా...!



ఓ వైపు యానాం ఎన్నికలు మరోవైపు అటు యానాం ఇటు ఆంధ్రా లోని అమలాపురం, కాకినాడ ,కొత్తపేట,ముమ్మిడివరం ఎమ్మెల్యేలతో కలిసి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తో ప్రత్యేకంగా సమావేశం అయ్యి ఓ ఎన్జీసీ బాధితుల కోసం అండగా నిలబడటం ఆయన చిత్తశుద్ధి పై ప్రశంసలు కురిపిస్తున్నారు ఆయా ప్రాంత ప్రజలు.రాజకీయ రంగంలో ప్రజలను అడ్డుపెట్టుకుని ప్రభుత్వ సొమ్మును దోచుకునే నాయకులను ఎందరినో చూస్తున్న నేటి పరిస్థితులలో ప్రజల కు సేవ చేయడానికి ఏ మాత్రం వెనుకాడని నేతగా మల్లాడి నిలవడమనేది ఆయనకు ప్రజల పట్ల ఉన్న ప్రత్యేక అభిమానం అనేది స్పష్టం అవుతోంది.

**ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే..**

యానాం-ఆంధ్రా ప్రాంతాల్లో బాధిత ప్రజలకు ఓఎన్జీసీ నుండి నష్టపరిహారం రాబట్టడానికి సంబంధించి ఆంధ్రా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించేలా యుద్ధప్రాతిపదిధకిన యంత్రాంగాన్ని సమాయత్తపరిచేలా ఆదేశాలు జారీచేయాలని పుదుచ్చేరి పూర్వ మంత్రి మల్లాడి కృష్ణారావు సారధ్యంలో ముగ్గురు ఎమ్మెల్యేలతో కలిసి సీఎం చంద్రబాబునాయుడుకు పూర్తి పత్రాలను అందజేశారు.

బాధితులకు రూ.కోట్ల నష్టపరిహారాన్ని ఓఎన్జీసీ ద్వారా ఇప్పించేలా పుదుచ్చేరి ప్రభుత్వం మాదిరిగానే ఆంధ్రా ప్రభుత్వం స్పందించి కలెక్టర్ స్థాయిలో అత్యున్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని వాటికి సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను కాకినాడ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిరాజు, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావులతో కలిసి అందజేశారు. ఓఎన్జీసీ చమురుక్షేత్రంలో యానాం - ఆంధ్రా ఉమ్మడి సరిహద్దులో బ్లో ఔట్ జరిగి వేలాదిమంది జీవనోపాధికి భంగం, నష్టం జరిగి నెలల గడుస్తున్నా ఇంతవరకు బాధితులు నష్టపరిహారానికి నోచుకోలేదని పుదుచ్చేరి, ఆంధ్రప్రదేశ్, డిల్లీ స్థాయిలో పరిహారాన్ని రాబట్టడానికి మల్లాడి కృష్ణారావు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. యానాం ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న మల్లాడి కృష్ణారావు తన ప్రచారాన్ని సైతం పక్కనపెట్టి ప్రధాన సమస్య పరిష్కారమే ద్యేయం గా సరిహద్దు ఎమ్మెల్యేలతో

కలిసి ఆంధ్రా సిఎం చంద్రబాబును కలిసి 39 నిమిషాలపాటు భేటీ అయ్యారు. సత్వరం సమావేశం ఏర్పాటు చేసేలా కాకినాడ కలెక్టర్ కు సమాచారం పంపాలని ప్రిన్సిపాల్ సెక్రటరీ రాజమౌళి నీ ఆదేశించారని మల్లాడి కృష్ణారావు తెలిపారు. ఆంధ్రా ప్రభుత్వం తుది సమావేశం ఏర్పాటు చేసి అటు పుదుచ్చేరి, ఇటు ఆంధ్రాప్రభుత్వాల సమిష్టి ఏకాభిప్రాయంతో కీలక విధాన నిర్ణయం బాధితులకు బాసటగా ఉండేలా తీసుకోవాలని మల్లాడి సీఎం ను కోరారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి తో ఈ విషయమై తాను చర్చించడం జరిగిందని, అందరిస హకారంతో సమస్యా పరిష్కారం ఒక కొలిక్కి వచ్చేలా ఎదురుచూస్తున్నామని మల్లాడి సీఎం కు నివేదించారు. ప్రభుత్వపరంగా తమ సహకారాన్ని అందించి కేంద్రాన్ని కోరుతూ లేఖ పంపిస్తామని మల్లాడి కృష్ణారావు బృందానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇవ్వడం చూస్తుంటే ప్రజల మనస్సు ను మల్లాడి దోచుకున్నారని మేధావి వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# జూలై కల్లా రాష్ట్రమంతటా సంజీవని అమలు

**మొదటి పేజీ తరువాయి**

వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు జరపాలనే లక్ష్యాన్ని అధికారులకు సీఎం నిర్దేశించారు. వైద్య పరీక్షల ఫలితాలను వాట్సప్ ద్వారా నేరుగా 48 గంటల్లో వారికి అందించాలన్నారు. అయితే ఇందుకోసం 904 మొబైల్ మెడికల్ యూన్సిట్ అవసరం కానున్నాయని, రూ.162 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు వివరించగా... ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 3.14 లక్షల మంది సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ డేటాబేస్‌లో నమోదు చేసుకున్నారని అధికారులు వివరించారు. మరోవైపు వ్యక్తిగత హెల్త్ రికార్డ్ ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం ఈ సందర్భంగా అన్నారు. భవిష్యత్‌లో వైద్య ఖర్చులు తగ్గేలా సేవలు అందించగలగాలని, ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టాలన్నారు. యోగా, న్యూట్రిషన్, మెడిటేషన్, ప్రాణాయామం వంటివి తప్పనిసరిగా అనుసరించడం వల్ల చాలా వరకు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం చెప్పారు. సంజీవని ప్రాజెక్టు అమలవుతున్న చిత్తూరు జిల్లాలో ప్రజారోగ్యం ఏమేరకు మెరుగయ్యిందో పరిశీలించాలని సూచించారు.

**త్వరలో 'యూనివర్సల్ హెల్త్ పాలసీ'**

మాతృత్వ, శక్తి, నైపుణ్యం, క్షేమ, సంజీవని... ఈ 5 పిల్లర్లతో త్వరలో 'ఏపీ హెల్త్ మేనేజ్మెంట్ పాలసీ' తీసుకురావాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. త్వరలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుపైనా సీఎం సమీక్షించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగస్వామి అయ్యేందుకు పలు బీమా సంస్థలు ముందుకు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. పీపీపీ విధానంలో చేపట్టదలచిన మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం చర్చించారు. వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదని, రేషనలైజేషన్ ద్వారా ఖాళీలు ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని స్పష్టం చేశారు. ఫార్మసీ నెట్వర్క్, ల్యాబొరేటరీ ఇంటిగ్రేషన్ జరగాలన్నారు. అనారోగ్య సమస్యలు, అత్యవసరవ వైద్య పరిస్థితులు, వైద్య బృందం సూచనల మేరకు మాత్రమే గర్భిణులకు ఇకపై సిజేరియన్లు చేయాలని, మిగిలిన సమయంలో నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 20 శాతానికి మించి సిజేరియన్లు జరిగితే ఆడిటింగ్ చేయాలన్నారు. సమీక్షలో



వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ పాల్గొన్నారు.


# నెల్లూరు, కడప జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన

పింఛనుదారులకు రూ.2,724 కోట్లను విడుదల చేసింది.

**22 నెలల్లో రూ.60,437 కోట్లు పంపిణీ**

ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొనే నెల్లూరు జిల్లాలో 2.91 లక్షల మందికి రూ.128 కోట్లు, ఉదయగిరి నియోజకవర్గంలో 39,330 మందికి రూ.17.81 కోట్లు, వింజమూరు మండలంలో 5,484 మందికి రూ.2.47 కోట్లను ప్రభుత్వం పింఛన్లు ఇవ్వనుంది. నెల్లూరు జిల్లా వింజమూరు పర్యటన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా కడప జిల్లా, ఒంటిమిట్ట చేరుకుంటారు. ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తారు.

**సీఎం పర్యటన జరిగేదిలా...**బుధవారం ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11 గంటలకు సీఎం చంద్రబాబు వింజమూరు చేరుకుంటారు. వింజమూరులోని ఉత్తర ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీని చేపడతారు... లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పాతూరు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 02.15 గంటలకు ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. ఈ కార్యక్రమాన్ని ముగించుకుని సాయంత్రం 04.25 గంటలకు ఒంటిమిట్టకు సీఎం చేరుకుంటారు. 06.15 గంటలకు కోదండ రామస్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. 06.45 గంటలకు కళ్యాణవేదికలో నిర్వహించే సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో



సీఎం సతీమణి భువనేశ్వరి పాల్గొంటారు. బుధవారం రాత్రికి ఒంటిమిట్టలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు బస చేయనున్నారు.

# బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బిహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బిహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్సీ



తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోదని అన్నారు.

# ఆసుపత్రి నుంచి సోనియా డిశ్చార్జ

ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. మార్చి 24న చికిత్స కోసం సోనియాగాంధీ ఆసుపత్రిలో చేరారు. ఆమెకు డాక్టర్ డి.ఎస్.రాణా, డాక్టర్ ఎస్. నంది, డాక్టర్ అరూప్ బసుల బృందం పర్యవేక్షణలో చికిత్సనందించడం జరిగింది. ఇన్ఫెక్షన్ తగ్గించడానికి ఆమెకు యాంటీబయోటిక్స్ అందించాము. చికిత్సకు స్పందించి ఆమె కోలుకున్నారు. మంగళవారం డిశ్చార్జ్ అయ్యారు. ఆమె తదుపరి చికిత్స ఇంటివద్దే కొనసాగుతుంది అని ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ అజరు స్వరూప్ వెల్లడించారు.

# విజయ్ పై కేసు నమోదు



సోమవారం ఎస్ఆర్‌పి కోయిల్ సౌత్ స్ట్రీట్ నుండి పెరవల్లూరు జంక్షన్ వద్ద విధి నిర్వహణలో ఉండగా టివికెకు చెందిన సుమారు మూడు వేల మంది సభ్యులు రోడ్డుపై గుమిగూడారని కొలత్తూరు నియోజకవర్గ సర్వైలెన్స్ టీమ్ ఇన్‌ఛార్జి అధికారి వి.కుమార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పార్టీ జెండాలు పట్టుకుని ప్రజలకు, వాహనాలకు ఆటంకం కలిగించారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా గ్రేటర్ చెన్నై నగర పోలీసుల పరిధిలోని పెరవల్లూరు పోలీసులు ఈ కేసును నమోదు చేశారు. రోడ్లు బ్లాక్ చేయడం, అంబులెన్స్‌కు దారి ఇవ్వకపోవడం, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం వంటి అంశాల్ని పిర్యాదులో పేర్కొనడంతో విజరుపై ఐదు సెక్షన్ల కింద కేసు నమోదైంది. విజయ్ తోపాటు సభకు హాజరైన దాదాపు వేలాది మంది పార్టీ కార్యకర్తల్ని కూడా ఎఫ్ఐఆర్‌లో చేర్చినట్లు సమాచారం. దీనిపై తదుపరి చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.

# చేనేతలకు 'పవర్' గిఫ్ట్

ఏడాదికి రూ.21,600 వరకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుంది. నేత వృత్తిలో విద్యుత్ ఒక అనివార్య ఖర్చుగా మారిన తరుణంలో, మగ్గాల నిర్వహణ, అల్లిక, డైయింగ్ వంటి పనుల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ తోడ్పాటు నేతన్నలకు వెన్నెముకగా నిలవనుంది.

**చేనేతలకు చేదోడుగా...**

గత ప్రభుత్వ హయాంలో సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంస్కరణలు చేపట్టింది. అందులో భాగంగానే నేతన్నలకు ఇచ్చే పెన్షన్‌ను రూ.4 వేలకు పెంచింది. రూ.5 కోట్ల మేర త్రిఫ్ట్ ఫండ్ నిధులు చేనేత సహకార సంఘాలకు కేటాయించింది. ఆధునిక యంత్రాల కొనుగోలుపై 90 శాతం వరకు రాయితీ కల్పిస్తోంది. ముడి సరుకులపై 15 రాయితీ ఇవ్వడంతో పాటు, నాణ్యమైన నూలు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటోంది. చిన్న క్లస్టర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.10.44 కోట్లు నిధులు మంజూరు చేసింది. వీటితో పాటు మార్కెటింగ్ సదుపాయం



కోసం అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల ద్వారా నేరుగా వినియోగదారులు అమ్మకాలు జరిపేలా అవకాశం కల్పిస్తోంది. తాజాగా ఇప్పుడు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది.

# బందరులో ఒక బఫూన్ ఉన్నాడు

**మొదటి పేజీ తరువాయి**

విమర్శలు చేశారు."బందరులో ఒక బఫూన్ ఉన్నాడు. షాడోలను అడ్డుపెట్టుకుని అక్రమంగా చెరువులు తవ్వించాడు. మడ అడవులను సైతం ఆక్రమించి చెరువులుగా మార్చేశాడు" అని పేర్ని నానిని ఉద్దేశించి కొల్లు రవీంద్ర ఆరోపించారు. అధికారులను బ్లాక్ మెయిల్ చేసి భూములు దోచుకోవడానికి నాని ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో ఇలాంటి అక్రమాలకు తావులేదని స్పష్టం చేశారు. తప్పు చేస్తే ఎవరినీ ఉపేక్షించవద్దని ఇప్పటికే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని మంత్రి తెలిపారు.

# గ్రామీణ పర్యాటక అభివృద్ధిలో ఎదురుమొండి మార్గదర్శి

**ఎదురుమొండిలో రివర్ వ్యూ ఎకో పార్క్, షెల్టర్ ప్రారంభించిన ఎమ్మెల్యే సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే**



ప్రజాభూమి ప్రతినిధి నాగాయలంక:

గ్రామీణ పర్యాటక అభివృద్ధిలో రాష్ట్రానికి మార్గదర్శిగా ఎదురుమొండి గ్రామం నిలుస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం నాగాయలంక మండలం ఎదురుమొండిలో దీవి ముఖద్వారం వద్ద గ్రామ పంచాయతీ నిధులు రూ.2.50 లక్షలతో ఏర్పాటు చేసిన రివర్ వ్యూ ఎకో పార్క్, రూ.లక్షన్నరతో నిర్మించిన ప్రయాణికుల షెల్టర్లను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పర్యాటకానికి ఎదురుమొండి నాంది పలికిందన్నారు. పర్యాటక అభివృద్ధి అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చేయాలనే భావనకు వెళ్ల కుండా, తక్కువ ఖర్చులో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని కలిగించేలా ఈ రివర్ వ్యూ ఎకో పార్క్ నిర్మించటం శుభ పరిణామం అన్నారు. ఎదురుమొండి గ్రామ పంచాయతీ కనబరిచిన స్ఫూర్తితో నియోజకవర్గంలో కృష్ణానది ఒడ్డున ఉన్న గ్రామ పంచాయతీలన్నీ ఈ తరహాలో రివర్ వ్యూ పార్కులు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కృష్ణానది ఒడ్డున ఉండే సహజ సిద్ధమైన ఆహ్లాదభరిత వాతావరణాన్ని ప్రతి ఒక్కరూ ఆస్వాదించేలా ఈ పార్క్ ఏర్పాటు జరిగిందన్నారు. ప్రకృతి రమణీయమైన ప్రదేశంగా ఉన్న ఎదురుమొండిలో ఇలాంటి పార్క్, షెల్టర్ ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సర్పంచ్ కన్నా సుధా కీర్తన, పంచాయతీ కార్యదర్శి ఆది అశోక్ లను అభినందించారు. అనంతరం ఎదురుమొండి పంచాయతీ బ్రహ్మయ్య గారి మూలలో ఉపాధి నిధులు రూ.6.85లక్షలతో నిర్మించిన 106 మీటర్లు రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, టీడీపీ తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత, జనసేన పార్టీ నాయకులు





బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, పార్టీ రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, మాజీ ఎంపీటీసీ కన్నా నాగరాజు, ఎంపీడీఓ కే.చంద్రశేఖర్, సర్పంచ్ కన్నా సుధా కీర్తన, పంచాయతీ కార్యదర్శి ఆది అశోక్, నీటి సంఘం అధ్యక్షులు నాయుడు బాబూరావు, వైస్ ఎంపీపీ మోకా నాగ ప్రసాద్, ఫిషర్ మెన్ సొసైటీ అధ్యక్షులు చెన్ను వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షులు కొక్కిలిగడ్డ నాగరాజు, మాజీ సర్పంచ్ నాయుడు మస్తాన్ రావు, మాజీ నీటి సంఘ అధ్యక్షులు సైకం వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# వంట గ్యాస్ కొరత లేదు.. ఆందోళన అనవసరం

**- ప్రతి గ్యాస్ ఏజెన్సీకి ప్రత్యేక అధికారిని నియమించాం**
**- డిమాండ్, సరఫరాపై నిరంతర పటిష్ట పర్యవేక్షణ**
**- వాణిజ్య గ్యాస్ సిలిండర్ల జరుగుతోంది**
**-ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ**




ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదని.. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతి గ్యాస్ ఏజెన్సీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ తెలిపారు.జేసీ ఇలక్కియ మంగళవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాలో గ్యాస్ సరఫరా స్థితిగతులపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మూ డు చమురు సంస్థలకు సంబంధించి 8,63,778 ఎల్పీజీ కనెక్ష న్లు ఉన్నాయని.. అదేవిధంగా 18 హెచ్పీసీఎల్, 12 బీపీసీఎల్, 26 ఐవోసీఎల్ కు సంబంధించి మొత్తం 56 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 30న 15,186 బుకింగ్స్ జరగ్గా.. ఆ రోజు 19,440 సిలిండర్ల డెలివరీ జరిగిందని వివ రిం చారు. గ్యాస్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొ న్నారు. డి మాండ్, సరఫరా పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా పెండింగ్ ఎక్కువగా ఉంటే అక్కడ పరిస్థితిని చక్కదిద్దేందుకు సప్లయ్ మేనేజర్లు ద్వారా తగిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. అదేవిధంగా గృహ అవసరాలకే కాకుండా వాణిజ్య గ్యాస్ సిలిండర్ల సరఫరా కూడా సోమవారం నుంచి సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు. ప్రజలు కూడా అవసరముంటేనే గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఎవరూ ఏజెన్సీకి వెళ్లనవసరం లేదని.. డెలివరీ సిబ్బంది ఓటీపీ ఆధారంగా గ్యాస్ సిలిండర్ను ఇంటివద్దే అందిస్తారని జేసీ పేర్కొన్నారు.90 శాతం ఓటీపీ ద్వారానే:బ్లాక్ మార్కెట్ కు చెక్ పెట్టేందుకు వీలుగా జిల్లాలో దాదాపు 90 శాతం ఓటీపీ ఆధారంగానే సిలిం డర్ల డెలివరీ జరుగుతోందని.. ఈ విషయంలో వెనుకబడ్డ కంచి కచర్లలోని భాస్కర్ గ్యాస్ ఏజెన్సీకి షోకాజు నోటీసులు ఇచ్చి నట్లు వివరించారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్ కార్యకలాపాలకు పాల్పడినా, కృత్రిమ కొరత సృష్టించినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ కేంద్రం (91549 70454) అందుబాటులో ఉందని.. ఫిర్యా దులు, విజ్ఞప్తులను ఈ నంబరుకు కాల్ చేసి తెలియజే యవచ్చని సూచించారు. ప్రస్తుతం ఎల్పీజీ వంట గ్యాస్ సరఫ రాకు ఎలాంటి ఇబ్బందులు లేవని, అయితే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందుజాగ్రత్తగా ప్రజలు పైప్డ్ నేచురల్ గ్యాస్ (పీఎన్జీ) వినియోగం వైపు మళ్లాలని కోరారు. తక్కువ ఖర్చుతో అధిక భద్రతతో నిరంతర గ్యాస్ సరఫరాకు పీఎన్జీ కనెక్షన్లు వీలుకల్పిస్తాయన్నారు. ప్రస్తుతం జిల్లాలో 10 వేలు మాత్రమే పీఎన్జీ కనెక్షన్లు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఇలక్కియ వివరించారు. సమావేశంలో డీఎస్వో పల్నాటి వాణి, ఏఎస్వో వి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వై జె ఆర్. డి ఎం ఎస్ కళాశాలలో
# ఘనంగా ముగిసినరెండు రోజుల కార్యశాల

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజినీరింగ్ కళాశాల లో హ్యుమానిటీస్ మరియు సైన్సెస్ విభాగ మాథెమాటిక్స్ ఫాకల్టీ అధ్వర్యంలో ఇంజినీరింగ్ విద్యార్థులకు మాథెమటికల్ కంప్యూ టింగ్ విత్ పైథాన్ అనే అంశం మీద రెండు రోజుల కార్యశాల జరిగినది సిద్ధార్థ అకాడమీ అఫ్ హయ్యర్ ఎడ్యుకే షన్ , వి ఆర్ సిద్దార్థ ఇంజనీరింగ్ కళాశాల విజయవాడ గణిత శాస్త్ర విభాగపు అధ్యాపకులు ప్రొఫెసర్ డాక్టరు సీ హెచ్ .బేబీ రాణి మరియు ప్రొఫెసరు డాక్టరు జె.శివరాం ప్రసాద్ రిసోర్సు పెర్సన్స్ గా పాల్గొని విద్యార్థులకు గణిత శాస్త్రం యొక్క ప్రాముఖ్యత మరియు పైథాన్ కోడింగ్ ఉపయోగించి గణిత శాస్త్రం కి సంబంధించిన వివిద అంశాలు బోధించారు , వీటి ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో కృతిమ మేధ, డేటా సైన్స్, మరియు అన్ని ఇంజినీరింగ్ విభాగములలో అనేక ఉద్యోగ ము లు లభిస్తా యని వివరించారు దీనిలో భాగంగా విద్యార్థు లకు టెక్నికల్ క్విజ్ మరియు పోస్టర్ ప్రెసెంటేషన్ వంటి సాంకేతిక పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారుఈ



కార్యక్రమానికి సమన్వయ కర్తలు గా హ్యూమా నిటీస్ మరియు సైన్సెస్ విభాగాధిపతి డాక్టరు అబ్దుల్ నబి మరియు మాథెమటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసరు జె.సరస్వతి వ్యవహరించారు ఈ కార్యక్రమంలో కళాశాల మానేజ్మెంట్ మెంబర్ శ్రీ వీరమాచినేని కిరణ్ , ప్రిన్సిపల్ డాక్టరు టి. రవికుమార్ , వైస్ ప్రిన్సిపాల్ డాక్టరు బి. నాగజ్యోతి , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి




అఖిల భారత మహిళ సంఘం (ఐద్వా )మచిలీ పట్నం నగర కమిటీ డిమాండ్

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

మైనర్ బాలికపై లైంగిక దాడి జరిపిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని మచిలీపట్నం మహిళ సంఘం (ఐద్వా )నగర కమిటీ కార్యదర్శి కొడాలి సుజాత, అధ్యక్షురాలు చిరువోలు విజయలక్ష్మి, బూర భవాని డిమాండ్ చేశారు. జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికను పరామర్శించిన అనంతరం మంగళవారం బుట్టాయిపేట జ్యోతిబాపూలే విజ్ఞాన కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పౌర సంక్షేమ సంఘం నాయకులు కొడాలి శర్మ, బూర సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ సత్య జన్మదిన వేడుకలు

పామర్రు,ప్రజా భూమి :

ప్రజా సమస్య ల పట్ల నిరంతరం ఎలాంటి ప్రలోబాలకు లోను కాకుండా ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తన కలం తొ ప్రతి నిత్యం ప్రజల కోసం పోరాటం చే సే వ్యక్తి సీనియర్ పాత్రే కేయు లు టి సత్య నారాయణ (సత్య ) నని పలువు రు వక్తలుపేర్కొన్నారు.పామర్రు పట్టణం లోని శివా స్టూడియోల లో మంగళవారం సత్య జన్మదినవేడు కలను ఆయన అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య చేతులు మీద గా కేక్ కటింగ్ చే యి ంచారు. పలువురు కూటమి పార్టీ, మరియు వామపక్ష పార్టీ నేతలు సత్య మిత్రులు మాట్లాడుతూ, పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తూ నీతికి నిజాయితీకి నిలబడుతూ సమాజానికి మంచి సేవలు అందిస్తున్న సత్య భవిష్యత్తులో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని,ఆపదలో ఉన్నమన్నా అని వెళ్లే వారికీ కొండంత అండగా నీలిచే వ్యక్తి సత్య ననే నాన్నరు. అనంతరం సత్య ను పూలమాలలు దు శాలువాల తో ఘనంగా సత్కరించారు. తన జన్మదిన వేడుకలను పురస్కరించు కొని ఎంతో అభిమానంతో నన్ను సత్కరించడం, ఆప్యాయత అనురా గాలు పంచటం తాను మరువలేనని సత్య కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో సిపిఎం పార్టీ సీనియర్ నేతలు బరికెల భీమేశ్వరరావు, దునుకు రఘునాధరావు, సని శెట్టి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కూనపరెడ్డి సుబ్బారావు పాత్రికేయ మిత్రులు చిన్నంసుధాకర్, విలాసాగరపు శివకృష్ణ, చింతలపూడి నాగరాజు పెనుమల ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు. సత్యా జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆయన మిత్ర బృందం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారరు.ఇదిఇలాఉండగా రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ చందు జనార్ధన్ నాయుడు, డిప్యూటీ కలెక్టర్లు స్వామి నాయుడు సుబ్బారావు తో పాటు గా పలువురు రాష్ట్ర ప్రభుత్వ జిల్లాస్థాయి ముఖ్య అధికారులు మాజీ అధికారులు, సెంట్రల్ విజిలెన్స్ మాజీ కమిషనర్ కేవీ చౌదరి, మాజీ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాజీ ప్రత్యేక కార్యదర్శి ఎంఎండి ఇంతియాజ్, సీనియర్ సివిల్ జడ్జి మాధవి సిఐడి విభాగం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ తది తర అధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ స్వచ్ఛంద సేవ సంస్థ అధినేత లు సిబ్బంది సత్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 2న ఉపాధి హామీ పథకం పనులు నిర్వహణ తనిఖీ

పామర్రు, ప్రజాభూమి:

మండలంలోని 25 గ్రామపంచాయతీలో నిర్వహించిన ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణ పై సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని ఏప్రిల్ 2వ తేదీన స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కాండ్రు జ్యోతి మంగళవారం తెలిపారు. ఈ సామాజిక తనిఖీలు జిల్లా స్థాయి అధికారులు హాజరుకానున్నట్లు చెప్పారు

# పోలీసు సిబ్బందిని పరామర్శించిన మంత్రి రవీంద్ర



మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎస్సై, ఇద్దరు కానిస్టేబుళ్లు మంగళగిరి ఎన్ఆర్ఐ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పోలీసు సిబ్బందిని రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పరామర్శించారు.వారి ఆరోగ్య స్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి రవీంద్ర హామీ ఇచ్చారు.

# చల్లపల్లి పోలీస్ స్టేషన్ పేలుడు ఘటన దురదృష్టకరం

## క్షతగాత్రులను పరామర్శించిన మంత్రి వాసంశెట్టి సుభాష్

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో

కృష్ణాజిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్లో జరిగిన పేలుడు ఘటనపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వర్యులు వాసంశెట్టి సుభాష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, మంగళగిరిలోని ఎన్.ఆర్.ఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నలుగురు పోలీసు సిబ్బందిని మంత్రి మంగళవారం స్వయంగా పరామర్శించారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పోలీసుల ఆరోగ్య పరిస్థితిని మంత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తో కలిసి బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.బాధితులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, అడిషనల్ ఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస రావు,డీన్ డాక్టర్ లక్ష్మీ మంత్రితో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి మరియు అవనిగడ్డ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు,కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లూరి బసవేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.





# నేటి నుంచి తొలిదశ జనగణన ప్రారంభం

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

బుధవారం నుండి దేశవ్యాప్తంగా జనగణన కార్యక్రమం నిర్వహిస్తారు. గృహంలో నివసించే సభ్యుల సంఖ్య వారి పేర్లు, లింగం, కుటుంబ యజమాని వివరాలు, కుటుంబ యజమానిది షెడ్యూల్డ్ కులమా, షెడ్యూల్డ్ తెగా, లేదా ఇతర తరగతులకు చెందిన వ్యక్తా అన్న సమాచారాన్ని సేకరిస్తారు. ఇంటిలో గదుల సంఖ్య, వివాహిత జంటల సంఖ్య, ఇంటిలో ఉన్న సదుపాయాలు, ఆస్తుల, ఆదాయ వనరుల వివరాలు, రేడియో, టెలివిజన్, ఇంటర్నెట్ సౌకర్యం, ల్యాప్టాప్/కంప్యూటర్/స్మార్ట్ఫోన్, సైకిల్/స్కూటర్/మోటార్ సైకిల్/మోపెడ్/కారు/జీపు/వ్యాను తదితర వస్తువులు ఉన్నాయా లేదా అని ఆరా తీస్తారు.జనగణన ప్రక్రియకు సంబంధించి సంప్రదించడానికి ఇంటి యజమాని ఫోన్ నంబరు కూడా తీసుకుంటారు.

# పేద విద్యార్థినికి "మైత్రి" అండ దండలు

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో



స్థానిక జలాల్పేటకు చెందిన అముదాలపల్లి రేణుకకు మైత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యా సా యం అం దిం చారు. బాలసాయి డిగ్రీ కళాశా లలో ఫైనల్ ఇయర్ చదువుతున్న రేణుక తండ్రి పక్షవా తంతో మంచాన పడటంతో ఫీజు చెల్లించలేని స్థితిలో ఉంది. ఆమె ప్రతిభను ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా తెలుసుకున్న దాత బెల్ డీజీఎం సత్యనారాయణ ముందుకు వచ్చి, ఫౌండేషన్ ద్వారా 9,500/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు కేసాని వేణుకు మార్ మాట్లాడుతూ ఇప్పటివరకు నలుగురు పేద విద్యార్థులు తమ చదువును మధ్యలో ఆపకుండా ఫౌండేషన్ ద్వారా వారికి అండగా నిలిచామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్ర మాలు చేస్తామ న్నారు. దాత సత్యనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు.గౌరవ అధ్యక్షులు వరప్రసాద్, కార్యదర్శి రాధాకృష్ణ, సహ కార్యదర్శి దీప్తి, సభ్యులు రమాదేవి, మాణిక్యాలరావు, లక్ష్మణరావులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలని ఆకస్మిక తనిఖీ చేసిన డిఇఓ



మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

బుధవారం నిర్వహించిన కాంపోజిట్ కోర్స్ మరియు ఓపెన్ స్కూల్ సెకండరీ సర్టిఫికేట్ (ఓ ఎస్ ఎస్ సి) మెయిన్ లాంగ్వేజ్ పేపర్ పరీక్షల సందర్భంగా కృష్ణా జిల్లా విద్యా శాఖ అధికారి యు.వి. సుబ్బారావు జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా మచిలీపట్నం మండలంలోని కేకేఆ ర్ గౌతమ్ హై స్కూల్, నిర్మల హై స్కూల్, సి ఎం ఎస్ షార్కీ హై స్కూల్, ప్రభుత్వ రాంజీ హై స్కూల్, మాస్టర్ ఈకే బాల భాను హై స్కూల్, ఎస్.ఆర్ ప్రైమ్ హై స్కూల్ వంటి 6 రెగ్యులర్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.మొత్తం ఎస్ ఎస్ సి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అనంతరం పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు భద్రతా ఏర్పాట్లను సమీక్షించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించబడ్డాయని తెలియజేశారు.

# విజయవాడ (ఎన్ ఆర్ ఐ) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చల్లపల్లి పోలీస్ లను పరామర్శించిన విక్కుర్తి



అవనిగడ్డ/ చల్లపల్లి ప్రజాభూమి ప్రతినిధి

విజయవాడ (ఎన్ ఆర్ ఐ) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చల్లపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందిని ప్రముఖ పారిశ్రామికవేత్త, కూటమి నాయకులు విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పరామర్శించారు.దీపావళికి సీజ్ చేసిన మందు గుండు సామాగ్రి కోర్టులో ప్రవేశపెట్టడానికి తీసుకువెళుతున్న నేపథ్యంలో చల్లపల్లి పోలీస్ స్టేషన్ లో ప్రమాదవశాత్తు పెద్ద ఎత్తున శబ్దం చేస్తూ పేలాయి. దీంతో చల్లపల్లి ఎస్సై దుర్గా వీరాంజనేయులుతో పాటు మరో ఐదుగురికి గాయాలయ్యాయి. ఎస్సై దుర్గా వీరాంజనేయులు, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజు లకు తీవ్ర గాయాలు కావడంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం వారిని చల్లపల్లి ఆసుపత్రి నుంచి విజయవాడ NRI ఆసుపత్రికి తరలించారు.విషయం తెలుసుకున్న విక్కుర్తి శ్రీనివాస్ మంగళవారం మధ్యాహ్నం హుటాహుటిన NRI హాస్పిటల్ కు చేరుకుని, ముగ్గురు పోలీసు సిబ్బందిని పరామర్శించారు. విధి నిర్వహణలో తీవ్ర గాయాల పాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి డైరెక్టర్ లు అలాగే వైద్యులను ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాస్ కోరారు. తీవ్ర గాయాలైన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఆదేశించిన విషయాన్ని విక్కుర్తి శ్రీనివాస్ గుర్తు చేశారు. సంబంధిత సంఘటనపై ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరా తీశారని తెలిపారు.





# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

బుధవారం 1, ఏప్రిల్2026


## ఏలూరులో నీటి సరఫరాకు అంతరాయం

-మెయిన్ పైప్ లీకేజీ మరమ్మతులు వేగవంతం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు మున్సిపల్ హెడ్ వాటర్ వర్క్స్‌లో రిజర్వాయర్లకు నీటిని పంపించే ప్రధాన పైపులైన్‌కు సంబంధించిన మరమ్మతు పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ పనులు మధ్యాహ్నానికి పూర్తి కాకపోవడంతో, ఈరోజు సాయంత్రం నగర ప్రజలకు కుళాయిల ద్వారా త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు మున్సిపల్ అధికారులు తెలిపారు. ఇప్పటికే లీకేజీ సమస్యను త్వరగా పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. కో-ఆప్షన్ సభ్యులు ఎస్.ఎం.ఆర్. పెదబాబు తెల్లవారుజాము నుంచే పంపుల చెరువు వద్ద మకాం వేసి పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా పెదబాబు మాట్లాడుతూ, ఎలాంటి అవాంతరాలు ఉన్నా ఈరోజు సాయంత్రానికే నగర ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ ఎం.ఈ సురేంద్రబాబు, ఎలక్ట్రికల్ డి.ఈ నారాయణరావు, ఏ.ఈ పవన్, రఫీ, ట్యాప్ ఇన్స్పెక్టర్లు తదితరులు హెడ్ వాటర్ వర్క్స్ వద్దే ఉండి మెయిన్ పైప్ లీకేజీ మరమ్మతులను పర్యవేక్షిస్తున్నారు. నగర ప్రజలు సహనంతో సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## దెందులూరులో ఎస్పీ నక్క సూర్యచంద్రరావుకు సత్కారం

-ఎమ్మెల్యే ప్రభాకర్ అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు

ఏలూరు జిల్లా అదనపు ఎస్పీగా సేవలందిస్తూ ఇటీవల సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ (నాన్ క్యాడర్)గా పదోన్నతి పొందిన నక్క సూర్యచంద్రరావును దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మంగళవారం అభినందించారు. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ మాట్లాడుతూ, పోలీస్ విధుల్లో అంకితభావంతో పనిచేసి సబ్ ఇన్‌స్పెక్టర్ స్థాయి నుంచి ఎస్పీ స్థాయికి ఎదగడం అభినందనీయమని కొనియాడారు. తన సేవల ప్రారంభ దశలో పెదవేగి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో కూడా ప్రజల సమస్యలను మానవత్వంతో పరిష్కరించడంలో సూర్యచంద్రరావు ప్రత్యేక గుర్తింపు సాధించారని తెలిపారు. విజయవాడ నగర ట్రాఫిక్ విభాగానికి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా నియమితులవుతున్న ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్టీసీ సేవలు మెరుగుపర్చాలి

-మంత్రి సారథి



ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు

నూజివీడులో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ఆర్టీసీ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్టాండ్‌లలో శానిటేషన్, లైటింగ్, టాయిలెట్స్ సదుపాయాలు సరిగా లేవని, ప్రయాణికులకు సరైన సమాచారం ఇవ్వడంలో లోపాలున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యలను ఒక నెలలోపు పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల అవసరాల మేరకు గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులు పెంచాలని, ముఖ్యంగా హైదరాబాద్ మార్గంలో కొత్త రూట్లు పరిశీలించాలని సూచించారు. అలాగే సమయపాలన పాటిస్తూ రైతులు, విద్యార్థులకు అనుకూలంగా సర్వీసులు నడపాలని తెలిపారు. బస్టాండ్ పరిసరాల్లో సీసీ కెమెరాలు, గ్రీనరీ, ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్టీసీ అధికారులు, నక్కన బోయిన వేణు, రఘు వాసు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుతో సమానం

-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో మంగళవారం గ్రామ పంచాయతీ నిధులు రు.10 లక్షల రూపాయలతోను మండల పరిషత్ కి సంబందించిన మరో రు.3 లక్షలతో నిర్మిం చిన గ్రామ పంచాయతీ కాంపౌండ్ వాల్‌ను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా కొబ్బరి కాయ కొట్టి మంగళవారం ప్రారంభించారు. రాష్ట్రము లో గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందుకోసం వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తూ గ్రామీణ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని ఆమె చెప్పారు. ఈ సందర్భంగా తనకు ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలకు, అలాగే కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు సత్య ప్రభ తెలిపారు.

### పెద్దనాపల్లి లో గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ ఆధ్వర్యంలో

# ఉభయ రాష్ట్రాల నుంచి నాటిక పోటీలలో...ప్రధమ బహుమతి అమ్మ చెప్పిన బొమ్మ

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో శ్రీరామనవమి సందర్భంగా గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ ఉభయ రాష్ట్రాల ఆహ్వానం మేరకు నాటికల పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. సీతారాముల 103 వ కళ్యాణ మహోత్సవాలు సందర్భముగా ఏలేశ్వరం మండల పరిషత్, గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్తు అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో చేపట్టిన ఉభయ రాష్ట్రాల ఆహ్వాన నాటికల పోటీలు నాలుగు రోజులపాటు కొనసాగాయి. మొత్తం నాలుగు రోజుల లో తొమ్మిది నాటికల ప్రదర్శన చేపట్టారు. ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానంలో విజేతలను ఎంపిక చేశారు. ఇంద్రప్రస్థం, అ సత్యం, ఆచమనం, అమ్మచెక్కిన బొమ్మ, తరమెల్లిపోతునదో, అందరూ మంచివారేగానీ, మాతృత్వం, ఉరి, కన్నీటికి విలువెంత,నాటికలు ప్రదర్శన



చేపట్టారు. ప్రథమ స్థానంలో. గోవాడ క్రియేషన్స్ హైదారాబాద్ వారి అమ్మ చెక్కిన బొమ్మ, ద్వితీయ స్థానంలో అభినయ ఆర్ట్స్ గుంటూరు వారి ఇంద్రప్రస్థ, తృతీయ స్థానంలో. కరణం సురేష్ మెమోరియల్ గుంటూరు వారి తరమెల్లి పోతుంనదో, లు నిలిచాయి. విజేతలకు మెమోటోలు తో పాటు నగదు బహుమతులుగా అందజేసారు. న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన బుర్రా పద్మభనాభం,రామ సత్యనారాయణ, శ్రీనివాస్ లను అద్యక్షులు గొల్లపల్లి బుజ్జి శాలువాతో సత్కరించి మెమోం



టోలు అందజేసారు. నాటక పోటీలలో పాల్గొన్న ప్రతి కళాకారుడిని శాలువాతో సత్కరించారు. మహిళలకు చీరలు బహుమతులుగా అందజేశారు. నాటికలు పోటీలను నాలుగు రోజుల పాటు వీక్షించిన వీక్షకులుకు లక్కీ డ్రా నిర్వహించారు,మహిళలలో ఇద్దరికీ పురుషుల్లో ఇద్దరికీ లక్కీ డ్రా ద్వారా బహుమతులు అందజేశారు. ఈ సందర్భముగా గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) మాట్లాడుతూ గొల్లపల్లి చెల్లయ్య మెమోరియల్ నాటక కళాపరిషత్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు,కళ పరిషత్ సభ్యులను ఈ సందర్భంగా అయన అభినందించారు. బుల్లి తెర, వెండి తెరకు పరిమితమవుతున్న ఈ రోజుల్లో ఇలాంటి కళాపరిషత్తు నాటికలను విజయవంతం చేసిన ప్రజాని కాన్ని ఆయన అభినందనలు తెలిపారు. పల్లెటూరు లాల్లో ఇంకా ఆ సంస్కృతి సంప్రదాయాలు, కళలను కళాకారులను ప్రోత్సహించాలానే ఉద్దేశ్యంతో ఈ కళా పరిషత్ ని ఏర్పాటు చేశామని గొల్లపల్లి చెప్పారు. కళాకారులను ప్రోత్సహించే దశగా ఈ కళాపరిషత్తుని ప్రారంభించామని ఆయన తెలిపారు. దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రౌతులపూడి ఎంపీపీ గంటిమల్ల రాజలక్ష్మి, టిడిపి సీనియర్ నాయకులు పర్వత సురేష్, గొంతున సురేష్, ఈగల దేవుడు, ఇదన ఏసుబాబు, బాబ్జి, రాపేటి రాజుబాబు,శెట్టి చిన్న కోరుకొండ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

### మండలం లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన...

# ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రత్తిపాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త మేడిశెట్టి బాబీతో కలిసి ప్రారంభించారు. ఏలేశ్వరం మండల పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో మండల పరిషత్ నిధులతో పెద్దనాపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ ప్రహరీ గోడను,అలాగే రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన స్మశాన వాటిక వద్ద భవనాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. యర్రవరం గ్రామం లోని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద రూ.15 లక్షల వ్యయంతో నిర్మించిన టైల్స్ రోడ్డును ఆమె ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఏలేశ్వరం మండలానికి వచ్చిన స్వచ్ఛ రథం, నాలుగు



గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్ల ట్రక్కులను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా చేతుల మీదుగా పంపిణీ చేసారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడివో రామరాజు వర్మ, పెద్దనాపల్లి సర్పం చ్ బుద్ధ సూర్య ప్రకాశ్, సుంకర సత్యనారాయణ, మండల టీ డి పి పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, జనసేన నాయకుడు లిం గపర్తి సొసైటీ అధ్యక్షుడు పెంటకోట మోహన్, టీ డి పి సీనియర్ నాయకుడు అలమండ



చలమయ్య, టీ డి పి యువ నాయకులు బొదిరెడ్డి గోపి,మూది నారాయణ స్వామి, మాజీ ఏలేశ్వరం కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పసల సూరిబాబు టీ డి పి నాయకులు ,బ్యాంక్ రాజు,బస్వా ప్రసాద్,మైరాల కనకారావు,అరక రాజు,అవసరాల సూర్య ప్రకాశ్, గంగిరెడ్ల మణికంఠ,జిగటాపు సూరిబాబు, పలివెల శ్రీనివాస్, సిరిపురం శివ,నూకతాటి ఈశ్వరుడు,పెంటకోట శ్రీధర్ కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి - గ్రామాభివృద్ధికి ఆదాయమే బలం

-డీపీఓ అనురాధ



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

గ్రామాల అభివృద్ధికి పన్నుల వసూళ్లు కీలకమని, పన్నులు సక్రమంగా వసూలు చేస్తే గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వేగవంతం అవుతుందని జిల్లా పంచాయతీ అధికారి (డీపీఓ) అనురాధ పేర్కొన్నారు. పన్నుల ద్వారా వచ్చే ఆదాయం గ్రామాల్లో శుభ్రత, రహదారులు, తాగునీటి వంటి సేవల మెరుగుదలకు ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. మంగళవారం ఆగిరిపల్లి మండలం లోని అడవినెక్కలం మరియు ఆగిరిపల్లి గ్రామ పంచాయతీలను సందర్శించిన డీపీఓ అనురాధ, పన్నులు మరియు పన్నేతర వసూళ్లపై పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా వసూళ్ల పురోగతిని సమీక్షించి, లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ ఆనంద్ బాబు , పంచాయతీ కార్యదర్శులు వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి, పెండింగ్ బకాయిలను త్వరగా వసూలు చేయాలని, గ్రామాల అభివృద్ధికి సహకరించాలని డీపీఓ సూచించారు.

# నిర్వాసితులను నిలువునా ముంచేసే కుట్ర జరుగుతుంది

ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్‌పురం.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోతున్న నిర్వాసితుల పట్ల ప్రభుత్వం, అధికారులు అనుసరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని, రామవరం గ్రామంలో అధికారులు ప్రదర్శిస్తున్న వైఖరి చూస్తుంటే నిర్వాసితులను నిలువునా ముంచేసే కుట్ర జరుగుతోందని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు అన్నారు. రంపచోడవరం జిల్లా కేంద్రంలో మంగళవారం లోతా రామారావు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ వి.ఆర్.పురం మండలంలోని రామవరం గ్రామం మొత్తం ముంపు ప్రాంతంలోనే ఉన్నప్పటికీ, కేవలం



కొన్ని కుటుంబాల పేర్లను మాత్రమే జాబితాలో చేర్చి, మిగిలిన 104 కుటుంబాలను పక్కన పెట్టడం ఏ రకమైన న్యాయం? ఒకే గ్రామంలో ఒక భాగం మునిగిపోతుందని, మరో భాగం మునగదని అధికారులు చెప్పడం హాస్యాస్పదం, అశాస్త్రీయం. ప్రాజెక్టు నీరు వచ్చినప్పుడు ఆ 104 ఇళ్లను వదిలేసి మిగతా ఊరిని మాత్రమే ముంచుతుందా? అని అధికారులను ప్రశ్నించారు. ముంపు జాబితాలో పేర్లు లేకపోవడం వల్ల ఈ 104 కుటుంబాలు నేడు నష్టపరిహారం, పునరావాసం ఆర్ అండ్ ఆర్ అందక తీవ్ర ఆందోళనలో ఉన్నారనీ, కలెక్టర్, పోలవరం ప్రాజెక్టు అధికారులు, ఐటీడీఏ పీవో క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవాలను పరిశీలించి నిర్వాసిత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ 104 కుటుంబాలకు న్యాయం చేయకపోతే, అన్ని రాజకీయ పార్టీలు మరియు ప్రజా సంఘాలను కలుపుకొని ఐటీడీఏ ముట్టడికి వెనుకాడబోమని అయన హెచ్చరించారు.

## సీఎంఆర్‌ఎఫ్ సహాయం - పేదలకు ప్రాణాధారం



ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

ఆర్థికంగా బలహీన వర్గాలకు అత్యవసర వైద్య చికిత్సలు అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది. ఖరీదైన వైద్య చికిత్సలకు డబ్బులేక ఇబ్బందులు పడుతున్న బాధితులకు ఈ నిధి ద్వారా ఆర్థిక సాయం అందడం వల్ల వారు సకాలంలో చికిత్స పొందే అవకాశం కలుగుతోంది. దీంతో అనేక కుటుంబాలు అప్పుల బారిన పడకుండా ఉపశమనం పొందుతున్నాయి. నూజివీడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చేతుల మీదుగా సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన ఆగిరిపల్లి మండలంలోని కొత్త ఈదర, నెక్కలం గొల్లగూడెం, ఎస్.ఏ.పేట గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఈ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ప్రభుత్వానికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## దాసాంజనేయునికి ప్రత్యేక పూజలు

ప్రజా భూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

ఏలూరు జిల్లా ఆగిరిపల్లి విజయవాడ రోడ్డు లోని శ్రీ అభయ కోదండరామస్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ దాసాంజనేయ స్వామివారికి మంగళవారం త్రయోదశి సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి ఉదయం పంచామృతం, ఫలరసాలతో అభిషేకం, స్నపన అలంకరణ, తోమాలార్చన నిర్వహించి, అనంతరం ఆలయ అర్చకులు చక్రవర్తి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

### వార్షిక రుణ ప్రణాళికలో

# నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకర్లు సాధించాలి

- కౌలు రైతులకు నిర్దేశించిన మేర రుణాలు అందించాలి
- పిఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకంలో 10 వేల యూనిట్లకు రుణాలు అందించాలి
- బ్యాంకర్ల సమావేశంలో వార్షిక రుణా ప్రణాళిక లక్ష్యాల సాధనపై అధికారులు, బ్యాంకర్లతో కలెక్టర్ కె. వెట్రిసెల్వి సమీక్ష



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

జిల్లాలో వార్షిక రుణ ప్రణాళికను ననుసరించి ప్రాధాన్యత రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి బ్యాంకర్లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం బ్యాంకర్ల సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో 2025-26 వార్షిక రుణ ప్రణాళిక అమలులో నిర్దేశించిన లక్ష్యాల సాధనపై అధికారులు, బ్యాంకర్లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ప్రాధాన్యతా రంగాలలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు పంట రుణాలుగా 13 వేల 965 కోట్ల రూపాయలు రుణ లక్ష్యాలను సాధించారని, అదేసమయంలో ప్రాధాన్యతా రంగాలలో 48. 17 శాతం మాత్రమే లక్ష్యసాధనపై కలెక్టర్ స్పందిస్తూ ప్రాధాన్యతా రంగాలలో నూరుశాతం లక్ష్యసాధన జరిగేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. కౌలు రైతులకు 2025 2025 ఖరీఫ్, రబీ కాలానికి 375 కోట్ల రూపాయలు రుణాలు అందించాల్సి ఉండగా 124 కోట్ల రూపాయలు మాత్రమే అందించారన్నారు. ఎంఎస్ఎంఈ లక్ష్యాలలో 65. 84 శాతం మాత్రమే లక్ష్య సాధన చేశారన్నారు. కౌలు రైతులకు, ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటుకు కూడా నిర్దేశించిన లక్ష్యాల మేర రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వ పథకాలకు నిర్దేశించిన లక్ష్యాలను బ్యాంకర్లు సాధించేలా బ్యాంకర్లతో సమన్వయము చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 13 వేల 659 స్వయం సహాయక సంఘాలకు 1364. 34 కోట్ల రూపాయలు రుణాలుగా అందించారన్నారు. పట్టణ ప్రాంతాలలోని 2050 స్వయం సహాయక సంఘాలకు 242. 34 కోట్ల రూపాయలు రుణాలుగా అందించారన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్తి బిజిలి యోజన పథకంలో 5620 దరఖాస్తులు మాత్రమే మంజూరు చేయడంపై కలెక్టర్ స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 10 వేల యూనిట్లు ఏర్పాటుచేయాలని లక్ష్యాలను నిర్దేశించిందని, లక్ష్యాలు సాధించే దిశగా బ్యాంకర్ల వద్ద పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే రుణాలు మంజూరు చేయాలన్నారు. జిలాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు 219 దరఖాస్తులు అందగా, 31 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 22 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందన్నారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన దరఖాస్తులకు సంబంధించి కారణాలు తెలుసుకుని, పరిష్కరించదగిన అంశాలు ఉంటె పరిశీలించాలని బ్యాంకర్లకు కలెక్టర్ సూచించారు. చిన్న వ్యాపారుల ఆర్థికాభివృద్ధికి ఉద్దేశించిన పిఎం స్వనిది పథకంలో 1325 దరఖాస్తులు బ్యాంకర్ల వద్ద పెండింగ్ ఉండడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ వాటిని వెంటనే పరిశీలించి నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులకు రుణాలు అందించాలన్నారు. పిఎంఈజిపి పెండింగ్ లో ఉన్న 44 దరఖాస్తులు, పిఎం విశ్వకర్మ పథకంలో పెండింగ్ లో ఉన్న 166 దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు ఎంతో అనువైన పరిస్థితులు ఉన్నాయని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. పాడి పశువులకు రుణాలు అందించే సమయంలో పశువుల భీమా పథకాలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. సమావేశంలో యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజినల్ హెడ్ సత్యనారాయణ రెడ్డి, ,ఆర్బిఐ జుూణఖ డి. ఎలమంద, నాబార్డ్ ఏజీఎం అనిల్ కాంత్, ఎల్డిఎం నీలాద్రి, జిల్లా వ్యవసాయాధికారి హబీబ్ భాష, ఉద్యానవనాలు శాఖాధికారి సా జా నాయక్, బిసి కార్పొరేషన్ ఈడి పుష్పలత, డిఆర్డిఏ ఏపిఎం భూషణం, మెప్మా పీడీ ఎం. రాజబాబు, వివిధ శాఖల అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా 2026-27 పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ బుక్లెట్ ను కలెక్టర్ విడుదల చేశారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
బుధవారం 1, ఏప్రిల్ 2026

# అమరావతి పేరిట ప్రజలను మోసం చేస్తున్న సిఎం చంద్రబాబు

- అమరావతి రాజధానికి వైసీపీ వ్యతిరేకం కాదు.
- రాజధాని పేరిట చేస్తున్న అవినీతికే వ్యతిరేకం.
- మీరే అధికారంలో ఉన్నారు కదా తీర్మానం ఎందుకు?
- తీర్మానం పేరుతో తెరమీదకు డైవర్షన్ పాలిటిక్స్.
- వైఎస్ఆర్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు సూర్యప్రకాశ్.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

అమరావతి రాజధాని అని చెప్పి అసెంబ్లీలో తీర్మాణం పేరిట రాష్ట్ర ప్రజలను మరోసారి మోసానికి గురిచేస్తున్నారని వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్రపురం నియోజకవర్గ పార్టీ కో ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాశ్ విమర్శించారు. రామచంద్రపురం పట్టణంలో గల వైసీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అమరావతి రాజధానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు వ్యతిరేకం కాదనే విషయాన్ని కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. గతంలో అమరావతి రాజధానికి వ్యతిరేకంగా వైఎస్ఆర్ సీపీ ఎప్పుడూ మాట్లాడలేదని, అదే విధంగా పరిపాలన వికేంద్రీకరణతో అన్ని ప్రాంతల అభివృద్ధి కోసం మాట్లాడటం జరిగిందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రిగా కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నారని, వారిని ఎవరు అడ్డుకుంటారని ప్రశ్నించారు. 2028 నాటికి అమరావతిని నిర్మిస్తామని చెబుతున్న చంద్రబాబునాయుడు అప్పుడు కూడా కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుండగా ప్రస్తుతం ఈ తీర్మాణం అవసరం ఏమిటో చెప్పాలని సూర్యప్రకాష్ ప్రశ్నించారు. సూపర్ సిక్స్ పేరుతో హామీలను గుప్పించిన చంద్రబాబు వాటిని అమలు చేయకుండా అమరావతి రాజధాని తీర్మాణం పేరుతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరతీస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు అధికారంలో ఉంటూ 2028లోపు రాజధాని పూర్తి చేస్తామని చెబుతూనే అదే సమయంలో ఎవరైనా మార్చేస్తారు అంటూ ప్రచారం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. అమరావతి పేరిట ప్రజలను మభ్యపెట్టడం జరగుతోందని, భూములు ఇచ్చిన రైతులు పరిస్థితి దారుణంగా ఉందన్నారు. అమరావతి రాజధాని కోసం అంత అత్యవరసంగా తీర్మాణం చేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో చెప్పాలన్నారు. ఎవరు అడ్డుపడ్డారు, ఎవరు వ్యతిరేకించారు ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని సూర్యప్రకాశ్ ప్రశ్నించారు. అమరావతి రాజదాని తీర్మాణం పేరుతో ప్రభుత్వం దోబూచులాట ఆడుతోందని ఆయన విమర్శించారు. మొదటి దశలో 50వేల ఎకరాలు తీసుకున్నారని, ఒక్కొ ఎకరా అభివృద్ధికి రూ. 2 కోట్లు, అంటే మొత్తంగా లక్ష కోట్లు అవసరం రోడో దశలో మరో 20500 ఎకరాలకు గాను రూ. 50వేల కోట్లు మొత్తం ఖర్చు భారీగా పెరుగుతుందని, ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిస్థితిల్లో ఎలా ఖర్చు చేస్తుందో వివరించకుండా 2028 నాటికి అమరావతిని నిర్మాణం పూర్తి చేస్తామని చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేస్తున్నార న్నారు. అమరావతి నిర్మాణానికి దాదాపుగా రూ. 2లక్షల కోట్లు అవసరం కాగా దానిని భరించే శక్తి రాష్ట్రానికి ఉందా, రాష్ట్ర అర్థిక పరిస్థితి చూస్తే ఇది సాధ్యమా అనే ప్రశ్నలు సహజంగా వస్తు న్నాయన్నారు. వైఎస్ఆర్ సీసీ అభివృద్ధి వికేంద్రీకరణలో అమరావతిని వ్యతిరేకించలేదని, కానీ అభ్యంతరం అంతా అమరావతి నిర్మాణంలో జరుగుతుందన్న అవినీతిని మాత్రమే వ్యతిరేకిస్తుందని సూర్యప్రకాష్ స్పష్టం చేశారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమరావతిలోనే ఇంటి నిర్మాణం చేసుకున్నారని, అమరావతి ప్రాంతంపై వ్యతిరేకత లేదని ఆయన స్పష్టం చేశారు.

**క్రాప్ ఇన్సూరెన్సు ఏమైంది బాబూ...?**

గతంలో వైఎస్ఆర్ సీపీ అదికారంలో ఉండగా రైతుల వద్ద నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయకుండా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రాప్ ఇన్సూరెన్సును ప్రభుత్వమే భరించే విధంగా చేశారని, ఎప్పటికప్పుడు ఇన్సూరెన్సును రైతుల ఖాతల్లో జమ చేసేవారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇన్సూరెన్సు డబ్బులు రైతులతోనే కట్టించారని గతంలో జరిగిన తుఫానుల మూలంగా నష్టం వాటిల్లినా ఇప్పటివరకు రైతులకు క్రాప్ ఇన్సూరెన్సు డబ్బులు జమ చేయకుండా ఈ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందన్నారు. గతంలో తుఫానుల మూలంగా నష్టపోయిన రైతులకు వెంటనే క్రాస్ ఇన్సూరెన్సు రైతుల ఖాతాల్లోకి జమ చేయాలని సూర్యప్రకాశ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రామచంద్రపురం టౌన్ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, రామచంద్రపురం మండల కన్వీనర్ పోలినాటి వరప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు కొయ్య బంగారు బాబు, జిల్లా సెక్రటరీ వెన్నెటి బాబు, రాష్ట్ర రైతు విభాగ అధ్యక్షులు గుణ్ణం సూరిబాబు, బండి బుజ్జి, రావూరి రాజా, సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్మికులు నిరసన




ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు

ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు ఐసిడిఎస్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పోడియం లక్ష్మణ్ మాట్లాడుతూ మే నెలలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రీస్కూల్ పిల్లలు సెంటర్ కు పంపించడానికి తల్లిదండ్రులు ఇష్టపడటం లేదు. ప్రీ స్కూల్ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గర్భని బాలింతలు కూడా సెంటర్ కు రాలేకపోతున్నారు. ఆ సమయంలో అంగన్వాడి వర్కర్లు. హెల్పర్లు. మినీ వర్కర్లు మధ్యాహ్నం సమయంలో ఇంటికి వెళ్లడానికి వడదెబ్బకు గురై అనారోగ్యం పాలవుతున్నారు. అందువలన మే నెల అంతా ప్రీస్కూల్ పిల్లలకు. గర్భిణీ బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇచ్చి అంగన్వాడీలకు మే నెల అంతా వేసవి సెలవులు అమలు చేయాలని కూటమి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడినటువంటి వినతి పత్రానికి ఐసిడిఎస్ కార్యాలయంలో సూపర్వైజర్ సత్యవతికి అందజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి నూక రత్నం. అధ్యక్షులు చిట్టమ్మ. కోశాధికారి భద్రమ్మ. కార్మికులు దుర్గ. సావిత్రి. స్వరూప. సుమలత. పొద్దమ్మ. కిట్టమ్మ. లలిత. వీరమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## 15 రోజుల్లో అభివృద్ధి పనుల పూర్తి

కేంద్ర విద్యాలయానికి భూమి కేటాయింపు



ప్రజా భూమి ప్రతినిధి - నూజివీడు

రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి నూజివీడు పరిధిలోని ఆగిరిపల్లి ముసునూరు చాట్రాయి,నూజివీడు మండలాల అభివృద్ధి అధికారులు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించి అన్ని అభివృద్ధి పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. సీసీ, బీటీ రోడ్లు, డ్రైనేజీలు, జల జీవన్ మిషన్ పనులు వేగంగా పూర్తి చేసి, వేసవిలో త్రాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం కేంద్ర విద్యాలయం కోసం రూ.14 కోట్ల విలువైన 7 ఎకరాల భూమిని కేటాయించి, అన్ని అనుమతులు పూర్తయ్యాయని తెలిపారు. త్వరలో నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, విద్యార్థులు గడువులోపు ప్రవేశాలు పొందాలని మంత్రి సూచించారు.

## డిమాండ్ల సాధనకు పిడికిలి బిగించిన అంగన్వాడీలు.




ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ డిమాండ్లను అంగీకరించాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం బుట్టాయగూడెం అంగన్వాడి ప్రాజెక్టు కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు మొడియం నాగమణి మాటాడుతూ ఇటీవల నిత్యవసర వస్తువులు ధరలు విపరీతంగా పెరిగాయని, అంగన్వాడీల వేతనాలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని విమర్శించారు. వైసిపి ప్రభుత్వం అంగన్వాడీలకు వేతనాలు పెంచకుండా మొండిగా వ్యవహరించి, అంగన్వాడీలను వేదనకు గురి చేసిందన్నారు. వేతనాలు పెంపు కోసం దశలవారీగా అనేక పోరాటాలు చేసారని, అయినా వైసిపి ప్రభుత్వం మొండిగా వ్యవహరించి అంగన్వాడీల ఆక్రోశానికి గురైందని అన్నారు.2023 డిసెంబర్ 12 నుండి 42 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు నిరవధిక నిరాహార దీక్షలు కొనసాగించారని గుర్తు చేశారు. ఆ సందర్భంగా టిడిపి నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి మేము అధికారంలోకి వస్తే, న్యాయం చేస్తాం.. అని కల్లబొల్లి కబుర్లు చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం మాదిరిగానే అంగన్వాడీల పట్ల మొండిగా వ్యవహరిస్తుందని ధ్వజమెత్తారు. అంగన్వాడీల వేతనాలు పెంపుపై కూటమి ప్రభుత్వ వైఖరి వెల్లడించాలని డిమాండ్ చేశారు. గ్రాట్యుటీ జీవో పై నేటికీ విధి విధానాలు రూపొందించలేదని అన్నారు. మట్టి ఖర్చులు జీవో అమలుకు నోచుకోలేదని, ఇంకా సగం మంది మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా పరిగణించడం పూర్తి కాలేదని, అనేకసార్లు మంత్రివర్యులకు, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా,సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. 2026 బడ్జెట్ సమావేశాల సందర్భంగా అంగన్వాడీల వేతనాలు పెంచాలని, మే నెలలో ఎండలు తీవ్రత చాలా ఎక్కువగా ఉంటుంది మే నెల మొత్తం వేసవి సెలవులు ప్రకటించాలని, గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కనీసం వేతనం రూ.26,000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు వినతి పత్రాన్ని ఐసిడిఎస్ కార్యాలయంలో అందించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి కె.పుష్ప, టి రామలక్ష్మి, ఎస్తేరు, భూదేవి, సుధ, మంగతాయారు, తులసి తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ల్యాబ్ ప్రారంభించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా...

ప్రజా భూమి ప్రతినిధి-ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామం లో ఉన్నా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( జడ్పీహెచ్ఎస్) లో సమగ్ర శిక్షా అభియాన్ నిధులైన 4 లక్షల 50 వేల రూపాయల వ్యయం తో నిర్మించిన సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథమాటిక్స్ (ఎస్ టీ ఈ ఎం) ల్యాబ్ ను ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ ల్యాబ్ అంతా తిరిగి వారు ప్రదర్శించిన వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూట మి ప్రభుత్వం విద్యా వ్యవస్థను, విద్యార్థులలోని నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తుం దని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్బంగా ఆమె కోరారు.ఈ కార్యక్ర మం లో స్థానిక ఎన్ డి ఏ కూటమి శ్రేణులు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల ధర్నా




ప్రజాభూమి ప్రతినిధి - నూజివీడు

తక్కువ జీతాలతో జీవనం సాగించడం కష్టంగా మారిందని, కనీస వేతనాన్ని రూ.26 వేలుగా పెంచాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు డిమాండ్ చేశారు. పని భారం తగ్గించి, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ మేరకు నూజివీడు సీడీపీఓ (ప్రాజెక్టు) కార్యాలయం వద్ద మంగళవారం అంగన్వాడీలు ధర్నా నిర్వహించారు.తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఈ ఆందోళనలో నూజివీడు పరిధిలోని మూడు మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న అనంతరం సీడీపీఓ విజయ కుమారి కి తమ డిమాండ్లతో కూడిన మెమొరాండం సమర్పించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ నాయకురాలు చింతలవల్లి రాజకుమారి, ఆదిలక్ష్మి మాట్లాడుతూ ఖాళీగా ఉన్న ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, గ్రాట్యుటీ సదుపాయం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను త్వరగా పరిష్కరించకపోతే మరింత తీవ్ర ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## కాకినాడకు రాష్ట్ర గవర్నర్ రాక!



ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ



రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ ఏప్రియల్ 2వ తేదీన కాకినాడలో జరిపే పర్యటనకు అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో ఆయన వివిధ శాఖల జిల్లా అధికారులతో సమన్వ సమావేశం నిర్వహించి రాష్ట్ర గవర్నర్ కాకినాడ జిల్లా పర్యటన సందర్భంగా చేపట్ట వలసిన ఏర్పాట్లపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ జెఎన్టీయూ కాకినాడ 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏప్రియల్ 2వ తేదీన కాకినాడ రానున్నారని తెలియజేశారు. గవర్నర్ 2వ తేదీ ఉదయం 10-45 గంటలకు హెలికాప్టరులో విజయవాడ నుండి కాకినాడ పోలీస్ పెరేడ్ గ్రౌండ్సు కు చేరుకుని, అచటి నుండి 11 గంటలకు జెఎన్టీయూ అలుమినీ హాలు చేరుకుంటారని, తదుపరి 11 గంటల నుండి మద్యాహ్నం 12-20 గంటల వరకూ జెఎన్టీయూ-కాకినాడ 12వ స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం 12-30 గంటలకు హెలికాప్టరులో బయలు దేరి పోలవరం ప్రోజెక్ట్ సందర్శనకు వెళతారన్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటన నిమిత్తం పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో హెలిపాడ్ ను సిద్దం చేసి, రూట్ బారికేడింగ్ చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులకు జేసి సూచించారు. అలాగే కాన్వాయ్, రూట్ క్లియరెన్స్, గార్డ్ ఆఫ్ ఆనర్ అంశాలను పోలీస్ శాఖ చేపట్టాలని తెలిపారు. స్నాతకోత్స వేడకల సందర్భంగ్ అంతరాయం లేని విద్యుత్ సరఫరాను విద్యుత్ శాఖ, అత్యవసర వైద్య సేవలను డిఎంహెచ్ఓ, వాహనాలను రవాణా శాఖ, ఆహర ఏర్పాట్లను ఫుడ్ ఇన్స్పెక్టర్, మీడియా, పబ్లిక్ అడ్రస్ ఏర్పాట్లను డిఐపిఆర్ఓలు, పారిశుద్యం, త్రాగునీటి ఏర్పాట్లను కాకినాడ మున్సిపల్ కమీషనర్ చేపట్టాలని ఆదేశించారు. ఆయా శాఖలు సమన్వయంతో గౌరవ రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను ప్రొటోకాల్ ప్రకారంపటిష్టంగా చేపట్టాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ డి.తిప్పేనాయక్, ఎఎస్పి మనీష్ పాటిల్ దేవరాజ్, ఎస్బి డిఎస్పి కె.సత్యన్నారాయణ, కాకినాడ మున్సిపల్ కమీషనర్ ఎన్.వివి సత్యన్నారాయణ, డిఎంహెచ్ఓ డా.జె.నరశింహనాయక్, ఆర్ అండ్ బి ఎస్ఈ జి.కాంతు, ట్రాన్స్ కో ఎస్ఈ జి. ప్రసాద్, సమాచార శాఖ డిడి పి.తిమ్మప్ప, జెఎన్టీయుకే లైజాన్ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన రైతులకు పెంపుడు కోళ్ల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి -బుట్టాయగూడెం



గిరిజన రైతులకు రాష్ట్ర ట్రై కార్ ఆధ్వర్యంలో పెంపుడు కోళ్లను అందించారు. మండలంలోని కోట రామచంద్రపురం పంచాయతీ యర్రాయిగూడెంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ట్రైకార్ ఆర్థిక సహాయంతో ఐటిడిఎ ఆధ్వర్యంలో గిరిజనుల జీవనోపాధికి పెరటి కోళ్లను పంపిణీ చేశారు. బౌ-అండ్ యారో సంస్థ ద్వారా మొదటి విడతగా 100 మంది గిరిజన రైతులకు ఒక్కొక్క రైతుకు 50 కోళ్లు, మేత, మేత బాక్స్, వాటర్ కేన్, వంటి సామానులు రైతులకు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు గిరిజన రైతులు పెంపుడు కోళ్ల పెంపకం పశువుల పెంపకం ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించాలని అన్నారు. గిరిజన రైతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, జీవనోపాధిని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాములు నాయక్, బౌ-అండ్ యారో సంస్థ చైర్మన్ సాధ శివరావు,బౌ-అండ్ యారో సంస్థ మణికంఠ,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సున్నం నాగేశ్వరరావు, జిసిసి డైరెక్టర్ మడకం కనపరాజు,మడకం వీరస్వామి, మడకం వెంకటేశ్వరరావు, పసుమర్తి భీమేశ్వరరావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ మనెల్లి బాలు, పశువర్ధక శాఖ ఎ డి రమణయ్య,సత్యనారాయణ(అబ్బులు) గార్లు తదితరులు పాల్గొన్నారు.

## తుని బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పెండ్యాల శ్రీనివాస్ ఘన విజయం



ప్రజా భూమి ప్రతినిధి-తుని

స్థానిక కోర్టు ఆవరణలో మంగళవారం తుని బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు అత్యంత ఉత్సాహ భరితమైన వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షుడిగా పెండ్యాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్ష పదవికి జరిగిన పోటీలో అంకారెడ్డి వీర వెంకట సత్యనారాయణ, కార్యదర్శిగా గంగారపు బాలాజీ విజయం సాధించగా, కోశాధికారిగా మామిడి విజయలక్ష్మి బాధ్యతలు చేపట్టారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో గెలిపించిన న్యాయవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని, బార్ అసోసియేషన్ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. విజేతలకు తోటి న్యాయవాదులు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేయడంతో కోర్టు ఆవరణలో కోలాహలం నెలకొంది.

## క్యూఆర్ కోడ్‌తో బిజెపి పార్టీ స్తూపాలు

- పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి బిజేపి శ్రేణులు కసరత్తు.
- క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజల్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు.
- పార్టీ మరింత బలోపేతం మండల అధ్యక్షులు శివాజీ.



ప్రజా భూమి ప్రతినిధికాజులూరు.

ఏప్రిల్ 6వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి క్యూఆర్ కోడ్ తో పార్టీ స్తూపాలు గ్రామ గ్రామాన ఏర్పాటు చేయనున్నట్లు కాజులూరు మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకమైన పార్టీ ఆవిర్భావ దినోత్సవానికి మండల బిజెపి శ్రేణులు కసరత్తు మొదలు పెట్టింది. కాజులూలు మండలం మంజేరు గ్రామంలో ఈకార్యక్రమంపై మండల బిజెపి అధ్యక్షులు పుణ్యమంతుల శివాజీ బిజెపి శ్రేణులతో సమావేశం నిర్వహించారు.మండల అధ్యక్షులు శివాజీ అధ్యక్షతన మంజేరు గ్రామంలో ఏర్పాటైన సమావేశంలో మాట్లాడుతూ, జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ,"మన ఊరు మన జెండా" కోనసీమ జిల్లా కన్వీనర్ సలాది వీరబాబు ల పిలుపు మేరకు, మండలంలో 26 పంచాయతీల్లో ప్రతి పంచాయతీకి ఒక జెండాతో స్తూప వేసి క్యూఆర్ కోడ్ ద్వారా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు , గ్రామాల్లో వచ్చే నిధులు, తెలియజేసే ఒక నూతన పద్ధతి రాష్ట్ర పార్టీ ప్రవేశపెట్టిందని శివాజీ పేర్కొన్నారు .దీని ద్వారా ప్రజల్లోకి బిజెపి మరింత బలోపేతం అవుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నిమ్మన రాజేష్ వాసంశెట్టి రామకృష్ణ మండల యువమోర్చా నాయకులు పుణ్యమంతుల నరేంద్ర లోవరాజు తదితరులు పాల్గొన్నారు

## వైసీపీ సర్పంచులకు ఘన సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు, ఎలమంచిలి, పోడూరు మండలాలలోని, వైసీపీ సర్పంచులకు ఎంపీపీ వినుకొండ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఘనసత్కారం జరిగింది. సన్మానం పొందిన వారిలో పాలకొల్లు మండలానికి చెందిన మండల సర్పంచుల ఛాంబర్ అధ్య క్షులు మరియు చింతపర్రు గ్రామ సర్పంచ్ గుమ్మాపు పెద్దిరాజు, పెదమామిడిపల్లి సర్పంచ్ యాం ద్ర గోపి, అలాగే ఎలమంచిలి, పోడూరు మండలాలకు చెందిన వైసిపి కి చెందిన సర్పంచులకూ కూడా ఘన సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గుడాల గోపి, ఉచ్చుల స్టాలిన్, పెన్మత్స యేసు రాజు, కర్రపాటి వీరస్వామి, కోరాడ శ్రీనివాస్, వినుకొండ రవి, సబిత సుమంగళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

బుధవారం 01 ఏప్రిల్ 2025

## చరిత్రలో ఏ రాజధాని అయినా అవసరానికి తగినట్టుగా అంచలంచెలుగా అభివృద్ధి జరిగినవే

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అమరావతి రాజధాని నిర్మాణం పేరుతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాష్ట్ర భవిష్యత్తుపై, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై, తీవ్ర ప్రతికూల ప్రభావం చూపేలా ఉన్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా విమర్శించారు. మంగళవారం వైయస్సార్ సిపి కార్యాలయంలో బాకే మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏ రాష్ట్ర రాజధానికీ లేని విధంగా, అమరావతికి వేల ఎకరాల సారవంతమైన భూములను సేకరించాల్సిన అవసరం ఏముందని ఆయన ప్రశ్నించారు. భారత దేశంలో చండీగఢ్, గాంధీనగర్ వంటి రాజధానులు తక్కువ విస్తీర్ణంలోనే అద్భుతంగా అభివృద్ధి చెందాయని ఆయన గుర్తు చేశారు. ప్రజాభిష్టానికి వ్యాతిరేకంగా రాష్ట్ర విభజన తర్వాత కేంద్రం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం వల్ల రాష్ట్రం ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని, ఇలాంటి తరుణంలో రాజధాని పేరిట వేల కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని వెచ్చించడం వివేకవంతం కాదని హబీబుల్లా పేర్కొన్నారు. తక్కువ సమయం లోనే వేగవంతంగా ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మిస్తామంటూ ప్రజలకు ఆశలు చూపిస్తున్నారని, ఇది అంతిమంగా సామాన్యుడిపై పన్నుల భారాన్ని మోపుతుందని ఆయన హెచ్చరించారు. చరిత్రలో ఏ రాజధాని అయినా అవసరాలకు తగ్గట్టుగా అంచలంచెలుగానే అభివృద్ధి చెందాయని ఆయన స్పష్టం చేశారు. ?కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని బాకే హబీబుల్లా డిమాండ్ చేశారు.

## తెల్లవారుజామున 5 గంటలకే ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు

**– 2 గంటలపాటు ఆసుపత్రి మొత్తం కలియతిరిగిన ఎమ్మెల్యే దగ్గుపాటి**
**–రోగుల నుంచి కంప్లైంట్లు నిల్..ఆసుపత్రిలో అందుతున్న సేవలపైఎమ్మెల్యే సంతృప్తి**

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి ఆకస్మిక తనిఖీలు చేశారు. బుధవారం తెల్లవారుజామున 5 గంటలకే ఆయన అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రెండు గంటల పాటు ఆసుపత్రి మొత్తం కలియతిరిగారు. ఎమ్మెల్యే దగ్గుపాటి రాకతో వైద్యులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముందుగా ఆయన ఎమర్జెన్సీ వార్డుకు వెళ్లి అక్కడ అందుతున్న సేవలను





పరిశీలించారు. రోగులు వారి అటెండర్లతో మాట్లాడారు. వైద్యులు బాగా స్పందించారా మీరు వచ్చిన ఎంత సేపటికి అడ్మిట్ చేసుకున్నారు. వంటి అంశాల గురించి కూలంకశంగా తెలుసుకున్నారు. అనంతరం ఆర్థో, గైనిక్, ఎంఎస్, ఎఫ్.ఎస్ వార్డులను పరిశీలించారు. రోగులు వారి అటెండర్లతో మాట్లాడారు. వైద్యులు స్పందిస్తున్నారా, మందులు సకాలంలో ఇస్తున్నారా, నర్సులు ఇతర సిబ్బంది పనితీరు ఎలా ఉంది వంటి అంశాల గురించి ఆరా తీశారు. రోగులు వారి అటెండర్ల నుంచి ఆసుపత్రిలో అందుతున్న సేవలపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తమైంది. దీనిపై ఎమ్మెల్యే దగ్గుపాటి కూడా సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రి కేవలం 560 పడకలకు మాత్రమే ఉందని, కానీ ఇక్కడ 1200 మందికి పైగా ఇన్ పేషంట్లకు సేవలందిస్తున్నారన్నారు. అలాగే 2000 నుంచి 2500 మంది ఓపి ఉందన్నారు. ఇంత ఒత్తిడి ఉన్నప్పటికీ వైద్యులు ఎక్కడా రాజీ పడకుండా సేవలందిస్తున్నారన్నారు. రోగుల నుంచి ఎక్కడా ఫిర్యాదులు లేవన్నారు. ఏసీలు పనిచేయడం లేదు,కొన్ని మందులు లేవన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వెంటనే మందులు కొనుగోలు ఇండెంట్ పెట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. ఏసీల మరమ్మతులు కూడా చేయడంతో పాటు కొత్త ఏసీలు కొనుగోలుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని చెప్పారు. ప్రస్తుతం కొన్ని పనులు నిర్మాణ దశలో ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేసే విధంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ని కోరుతామని దగ్గుపాటి చెప్పారు. మరోవైపు సూపరింటెండెంట్ మల్లీశ్వరి మాట్లాడుతూ ఆసుపత్రిలో తమ పనితీరు ఎలా ఉందని తెలుసుకోవాలంటే ఆకస్మిక తనిఖీ ద్వారానే అది సాధ్యమవుతుందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ఇలా తనిఖీలు చేయడం ద్వారా వాస్తవాలు బయటికి వస్తాయన్నారు. ఇక్కడ అందుతున్న వైద్య సేవలపై రోగులు వారి అటెండర్లు పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారని ఆమె తెలిపారు.

## ఎన్నికల హామీలను అమలు చేయాలి

### -లేనిపక్షంలో సమ్మెలోకి... -ధర్నాలో సిఐటియూ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఎన్నికల సమయంలో అంతకుముం దు పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చిన హామీలను సిఐటియూ నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తం ఆందోళనలో భాగంగా ఏపీ మున్సిప ల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి విఆర్ రాము మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తక్షణం కార్మికులకు జీతాలు పెంచాలని, ఆప్కాస్ కార్మికులకు నేరుగా ప్రభుత్వమే జీతాలు ఇవ్వాలని కోరారు. అలాగే సమ్మె కాలపు ఒప్పందాల జీవోలను జారీ చేయాలని, 12వ పిఆర్సీ ప్రకటించాలని, పదవీ విరమణ ప్రయోజనాలు, మట్టి ఖర్చులు, ఎక్స్ గ్రేషియా పెంపు జీవోలు తక్షణమే ఇవ్వాలని కోరారు. పదవీ విరమణ పొందిన కార్మిక కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని, నెల నెలా సక్రమంగా పనిముట్లు అందజేయాలని, అదనపు కార్మికులకు జీతం పెంచాలన్నారు. పట్టణ విస్తీర్ణం తగ్గట్టుగా కార్మికుల సంఖ్యను పెంచాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 14 రోజుల తర్వాత కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మెలోకి వెళ్లడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సమస్యలను ప్రభుత్వం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ప్రజారోగ్య విభాగం పర్యవేక్షకులు శంకర్ తెలిపారు. ఈ మేరకు కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూపురం మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు నరసింహమూర్తి, కార్యదర్శి మురళి, కోశాధికారి మల్లయ్య, ఉపాధ్యక్షులు రంగనాథ్, రామాంజినప్ప, శ్రీరాములు, సహాయ కార్యదర్శులు నరసింహమూర్తి, చంద్ర, నాయకులు రామచంద్ర, నాగరాజు, మహిళా నాయకురాళ్లు ఆర్. ఈశ్వరమ్మ, గంగరత్నమ్మ, కవితమ్మ తదితరులు పాల్గొన్నారు.



## అక్రిడిటేషన్ పొందిన మీడియా ప్రతినిధులకు మెగా ఉచిత వైద్య శిబిరం సమన్వయంతో విజయవంతం..

-మెగా ఉచిత వైద్య శిబిరంలో 236 మందికిపైగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందజేత : మీడియా మిత్రులు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మెగా ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి.. బీపీ చెకప్ చేయించుకున్న జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

-మెగా ఉచిత వైద్య శిబిరంను విజయవంతం చేసిన మీడియా మిత్రులు, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు : ఐ.అండ్.పీఆర్ డిపిఆర్ఓ ఏ.బాలకొండయ్య

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం





అక్రిడిటేషన్ పొందిన మీడియా ప్రతినిధులకు నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యింది. అనంతపురం కలెక్టరేట్ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 07:30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ వారి సహకారంతో జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. మెగా ఉచిత వైద్య శిబిరాన్ని పరిశీలించి జిల్లా కలెక్టర్ బీపీ చెకప్ చేయించుకున్నారు. ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా మీడియాతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యంపై అవగాహన పెంచడం చాలా అవసరమని, ఈ క్రమంలోనే ప్రెస్, మీడియా మిత్రుల కోసం ప్రత్యేకంగా ఈ ఆరోగ్య తనిఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో రెవెన్యూ శాఖ సిబ్బంది కోసం కూడా ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ప్రభుత్వ సిబ్బందితో పాటు సమాజంలోని వివిధ వృత్తుల వారికి, జర్నలిస్టులకు వారి ఆరోగ్యంపై, ముఖ్యంగా ప్రివెంటివ్ హెల్త్ కేర్ (ముందస్తు ఆరోగ్య జాగ్రత్తలు)పై అవగాహన కల్పించడం చేయాలన్నారు. మీడియా మిత్రులకు ఆరోగ్యంపై సరైన అవగాహన ఉంటే, అది సమాజంలో పెద్ద ఎత్తున



అవగాహన పెంచడానికి దోహదపడుతుందన్నారు. గత రెండు మూడేళ్లుగా అందుబాటులోకి వచ్చిన డిజిటల్ హెల్త్, అభా, ఐడి వంటి నూతన సాంకేతికతలను ప్రజల్లోకి తీసుకెళ్లడం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి డీఎంహెచ్ఓ, జీజీహెచ్, మరియు ప్రభుత్వ వైద్య కళాశాల బృందం, ఎన్టీఆర్ వైద్య సేవ అధికారులు పూర్తి సహకారం అందించారన్నారు. మీడియా మిత్రులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని, ఆయుష్మాన్ భారత్ ఆభా ఐడి లింక్ చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఐ.అండ్.పీఆర్ డిపిఆర్ఓ ఏ.బాలకొండయ్య మాట్లాడుతూ మెగా ఉచిత వైద్య శిబిరంను విజయవంతం చేసిన మీడియా మిత్రులు, వారి కుటుంబ సభ్యులకు, జర్నలిస్టు సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణకు ప్రత్యేక తోడ్పాటు అందించిన డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డా.గంగాధర్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. రక్త పరీక్షల అనంతరం స్పెషాలిటీ వైద్యులచే కన్సల్టెన్సీ నిర్వహించి మందులు అందచేయబడ్డాయి. మెగా ఉచిత వైద్య శిబిరంలో 236 మందికిపైగా జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య సేవలు అందజేశారు. మెగా ఉచిత వైద్య శిబిరంలో అందించిన వైద్య పరీక్షల వివరాలు రక్తపోటు (బిపి)ఈసీజీ, 2 డీ ఎకో, సి బి పి, ఎల్ ఎఫ్ టి, ఆర్ ఎఫ్ టి, లిపిడ్ ప్రొఫైల్ రక్త చక్కెర (ఖాళీ కడుపున & భోజనం తర్వాత) థైరాయిడ్ విటమిన్స్ టెస్ట్ అందించిన స్పెషలిస్ట్ సేవలు జనరల్ ఫిజీషియన్ జనరల్ సర్జన్ కార్డియాలజిస్ట్ (గుండె నిపుణుడు)గైనకాలజిస్ట్ (స్త్రీ రోగ నిపుణుడు)ఆర్థోపెడిక్ (ఎముకల నిపుణుడు) న్యూరో ఫిజీషియన్ (నరాల నిపుణుడు) దంత వైద్యుడు (చెవి, ముక్కు, గొంతు) యూరాలజిస్ట్ (మూత్రపిండాల నిపుణుడు) నేత్ర వైద్యుడువైద్య పరీక్షల రిజల్ట్స్ ఏప్రిల్ 1వ తేదీ మధ్యాహ్నం నుంచి ఐ.అండ్.పీఆర్ డిపిఆర్ఓ కార్యాలయంలో అందజేయడం జరుగుతుంది. మెగా ఉచిత వైద్య శిబిరంలో భాగస్వామ్యం అయిన ప్రైవేట్ ఆస్పత్రుల వివరాలు కిమ్స్ సవేరా, పావని, మార్క్ హాస్పిటల్, శ్రీనివాస, చంద్ర, కుమార్ హాస్పిటల్, స్నేహలత హాస్పిటల్, మ్యాగ్నస్ హాస్పిటల్, మమత హాస్పిటల్ వారు భాగస్వామ్యం అయ్యారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ కోఆర్డినేటర్ డా.గంగాధర్ రెడ్డి, జీజీహెచ్ సూపరింటెండెంట్ మల్లీశ్వరి, జీజీహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జునరెడ్డి, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, ఐ.అండ్.పీఆర్ ఏపిఆర్ఓ ఫక్రుద్దీన్, ఐ.అండ్.పీఆర్ పీఆర్ఓ వి.సూర్యనారాయణరెడ్డి, కలెక్టరేట్ కార్యాలయం అధికారులు మూర్తి, పురుషోత్తం, జూనియర్ అసిస్టెంట్ రామప్ప, ఐ.అండ్.పీఆర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్ చాంద్ భాష, టైపిస్టులు దామోదర్ రెడ్డి, దుర్గా సువాసిని, టెక్నీషియన్ కమల్ భాష, డ్రైవర్లు భాస్కర్, ఖాసీం, కార్యాలయం సిబ్బంది రాజారావు, అమ్మని, తాజుద్దీన్, నజీర్, శైలజ, గంగ, దివాకర్, ఆయా ఆస్పత్రుల స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్లు, సిబ్బంది, కలెక్టరేట్, జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైమరీ సెక్టార్ పై సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం



అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం వ్యవసాయ, ఉద్యాన, అనుబంధ రంగాల అధికారులతో (ప్రైమరీ సెక్టార్) పై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ముందుగా గత ప్రైమరీ సెక్టార్ సమావేశంలో చర్చించిన అంశాలపై వివిధ శాఖ అధికారులు తీసుకున్న చర్యలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఇందులో వ్యవసాయ శాఖలో ప్రస్తుతం అమలు అవుతున్న పథకాల ప్రగతి గురించి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీ ఎఫ్ ఆర్ (రైతు రిజిస్ట్రేషన్) లో ఇంకా ఎవరైనా రైతులు మిగిలి ఉంటే వారిని కూడా నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏపిఎంఐపి ద్వారా ఇప్పటి వరకు మంజూరైన డ్రిప్ పరికరాలను పంపిణీ చేసి వాటిని ఇన్స్టాలేషన్ చేసి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. డ్రిప్ ద్వారా ఎరువుల నీటిపారుదల (ఫర్టిగేషన్) చేయడం వల్ల రైతులకు ఖర్చు తగ్గించి అధిక దిగుబడులు పొందడానికి అవకాశం వుండి కాబట్టి కెవికె శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని, తద్వారా పంటల వారిగా రైతులను గుర్తించి వారికి ఈ నీటిపారుదల మీద శిక్షణ కార్యక్రమం నిర్వహించి క్షేత్రస్థాయిలో అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఏపిఎంఐపి పిడిని ఆదేశించారు. ఆత్మ ద్వారా నూతన సాంకేతిక పద్ధతులను గురించి రైతులకు చేరే విధంగా శిక్షణ కార్యక్రమాలను చైత్ర ప్రదర్శనను నిర్వహించాలని చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన అగ్రిస్టార్టప్ కంపెనీలు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి వారి విధానాలు రైతులకు తెలియజేయాలన్నారు. కొత్త వాటిని గుర్తించి వాటిని కూడా క్షేత్ర స్థాయిలో రైతులకు తెలపాలన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డ్ ద్వారా నిర్మించిన గోడౌన్లను మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా నిర్మించిన (ఎంపీఎఫ్ సి) గోడౌన్లను వాడుకలో తీసుకురావాలని మార్కెటింగ్ ఏడి, డిసిఓలను ఆదేశించారు. సెరికల్చర్ పరిధిలో సాగు చేస్తున్నటువంటి పంటల విస్తీర్ణంలో 6,000 ఎకరాలలో పిఎసిఎస్ఎఫ్ పద్ధతుల ద్వారా సాగు చేసే విధంగా రైతులలో అవగాహన కల్పించి మంచి దిగుబడి సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సెరికల్చర్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో జల సంరక్షణలో భాగంగా డ్వామా పిడి, సూక్ష్మ నీటిపారుదల శాఖ, హెచ్.ఎల్.సి, హెచ్ఎన్ఎస్ఎస్, వ్యవసాయ శాఖ జెడి, జిల్లా ఉద్యాన అధికారి, మరియు ఏపిఎంఐపి పిడి వారు కలిసి జల సంరక్షణ విధివిధానాలపై ప్రణాళికను తయారు చేసుకుని వాటిని క్షేత్రస్థాయి అధికారులకు తెలియజేసి గ్రామస్థాయిలో చర్యలు జరుపవలసిందిగా ఆదేశించారు. అలాగే వాటిని వివిధ శాఖల ద్వారా అమలవుతున్నటువంటి పథకాల ద్వారా అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ చేస్తున్న ఆత్మ పిడిని శాలువా కప్పి జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఉమాదేవి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, నాబార్డ్ ఏజిఎంఅనురాధ, మార్కెట్ డిఎం పెన్నేశ్వరి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్ చంద్, డిసిఓ అరుణ కుమారి, ఆత్మా పీడీ పద్మలత, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నారాయణ కళాశాల -చర్యలు తీసుకోవాలని నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థుల హక్కులను హరించే విధంగా వ్యవహరిస్తున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. నారాయణ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ, 2026-27 విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం తరగతులను నారాయణ కళాశాల నిర్వహిస్తోందని పేర్కొన్నారు. హిందూపురం పట్టణంలో కొనసాగుతున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ, విద్యార్థుల హక్కులను హరించే విధంగా ఈ కళాశాలలు వ్యవహరిస్తున్న తీరు తగదన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన వేసవి సెలవులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, విశ్రాంతి తీసుకునే అవకాశం లేకుండా తరగతులు నిర్వహించడం విద్యార్థుల మానసిక, శారీరక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇంటర్ మొదటి సంవత్సరం పూర్తిచేసిన విద్యార్థులు తమ పరీక్షల ఫలితాలు కూడా సరిగా చూసుకునే అవకాశం ఇవ్వకుండా, వారిని బలవంతంగా ద్వితీయ సంవత్సరం తరగతులకు హాజరు కావాలని ఒత్తిడి చేయడం విద్యా వ్యవస్థపై ఒక పెద్ద ప్రశ్నార్థకంగా మారిందని వాపోయారు. అంతే కాకుండా విద్యా సంవత్సరం అధికారికంగా ప్రారంభం కాకముందే మొదటి సంవత్సరం విద్యార్థులకు ద్వితీయ సంవత్సరం సిలబస్ బోధించడం పూర్తిగా నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఇది విద్యార్థులపై అనవసర ఒత్తిడి పెంచి, వారి విద్యా ప్రయాణాన్ని అసమతుల్యంగా మార్చుతోందని తెలిపారు. ముఖ్యంగా నారాయణ వంటి కార్పొరేట్ విద్యాసంస్థల లాభాల కోసమే విద్యార్థులను యంత్రాల్లా పయోగిస్తున్నాయని నరసింహమూర్తి తీవ్రంగా ఆరోపించారు. విద్య అనేది వ్యాపారం కాదని, అది ఒక సేవ అని గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. అయితే ప్రస్తుతం కొన్ని ప్రైవేట్ కళాశాలలు విద్యార్థుల భవిష్యత్తును ఫణంగా పెట్టి, మార్కుల కోసం పరుగు పెట్టిస్తూ, వారి వ్యక్తిత్వ వికాసాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. ఇది సమాజానికి హానికరమైన పరిణామంగా పేర్కొన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఈ అంశంపై సంబంధిత విద్యాశాఖ అధికారులను వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తున్న కళాశాలలపై కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థులకు న్యాయం చేయాలని, విద్యార్థుల హక్కులను పరిరక్షించడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. ఇకపై ఇలాంటి అక్రమాలను సహించబోమని, అవసరమైతే విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టడానికి ఏఐఎస్ఎఫ్ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు గౌరీ శంకర్, వంశీ, అజయ్, అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.పి.ఆర్ విద్యార్థినిని అభినందించిన ప్రిన్సిపాల్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని ఎన్.ఎస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరం బిఎస్సీ చదువుతున్న యన్. గౌతమిని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రతి, తదితర అధ్యాపకులు అభినందించారు. గౌతమి జాతీయ సమైక్యత శిబిరంలో చురుగ్గా పాల్గొని, నిర్వాహకుల నుండి అనేక మన్ననలు పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జరిగే జాతీయ సమైక్యత శిబిరంలో అనేక రాష్ట్రాల ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్ టీమ్ లోని పదిమంది సభ్యులలో ఒకరిగా, వివిధ రాష్ట్రాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలకు యాంకరింగ్ పాత్రను పోషించి ఎన్ఎస్ఎస్ అధికారుల మన్ననలు పొందిందన్నారు. కర్ణాటకలోని మైసూర్ విశ్వవిద్యాలయంలో గత నెల 23వ తేదీ నుండి 29వ తేదీ వరకు జరిగిన, జాతీయ సమైక్యత శిబిరంలో చురుగ్గా పాల్గొన్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆ విద్యార్థినిని ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేసులు, గ్రంథాలయ అధ్యాపకులు డా.ప్రకాష్ రావు, ఎన్ఎస్ఎస్ అధికారి రంగనాయకులు, సీనియర్ అసిస్టెంట్ వి.నరసింహులు తదితరులు అభినందించారు.

## బ్లాక్ లో గ్యాస్ విక్రయిస్తున్న ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలి- -సిపిఐ నాయకుల డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



గ్యాస్ సంక్షోభం కారణంగా నెలకొన్న పరిస్థితులను ఆసరాగా చేసుకుని బ్లాక్ లో అధిక ధరలకు గ్యాస్ విక్రయించే ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా మంగళవారం రెవెన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసీల్దార్ మైనుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఇరాన్, ఇజ్రాయిల్ యుద్ధం కారణంగా గ్యాస్ కృత్రిమ కొరతను పలు గ్యాస్ ఏజెన్సీలు సృష్టించి గృహావసర సిలిండర్ ధర రూ.937 ఉండగా దీన్ని రూ.1500 నుండి రూ.2 వేల వరకు బ్లాక్ లో విక్రయిస్తున్నట్లు ఆరోపించారు. అలాగే 19 .1/2 కేజీల వాణిజ్య అవసరాల సిలిండర్ రూ.2037 ఉండగా రూ.3 వేల నుండి రూ.4 వేల వరకు బహిరంగ మార్కెట్ లో ధరవరకుతోందన్నారు. 47 1/2 కేజీలు సిలిండర్ రూ.4067 ఉండగా రూ.6 వేల వరకు బ్లాక్ లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్న ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శులు మారుతి రెడ్డి, ఇస్మాయిల్, కార్యవర్గ సభ్యులు చౌళూరు రవికుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణ నుండి విద్యుత్ సంస్థలను కాపాడుకుందాం

### యునైటెడ్ ఎలక్ట్రిసిటి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

### కరపత్రం విడుదల చేసిన విద్యుత్ సంఘం నాయకులు

ప్రజాభూమి,పులివెందుల



విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరణ నుండి కాపాడుకో వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని సిఐటియు అనుబంధం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్క ర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.శ్రీనివాసు లు,సిఐటియు పులివెందుల డివిజనల్ కార్యదర్శి గఫూర్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోనే గఫూర్ డ్రైవింగ్ స్కూల్ వారు విద్యుత్ ఉ ద్యోగు లతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనం తరం వారు మాట్లాడుతూ విద్యుత్ రంగ ప్రైవేటీక రణ దుష్ప్రభావాలు- సంస్థలో కాంట్రాక్ట్ కార్మికుల విలీనం లాభాలు అనే అంశంపై రేపు నెల 8వ తేదీ కడపలో జరిగే సమావేశానికి హాజరై జయప్రదం చెయ్యాలని కోరారు..ట్రాన్స్కో,జెన్కో, డిస్కంలలో పనిచేస్తున్న అన్నిరకాల విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికు లు దశాబ్దాల తరబడి విద్యుత్ సంస్థను నమ్ముకొని ఎప్పటికైనా పర్మినెంట్ చేస్తారన్న ఆశతో బానిసలు గా పనిచేస్తున్నారని,కాని విద్యుత్ యాజమాన్యం, ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఎన్నికల్లో హామీలు ఇవ్వడం, తరువాత మర్చిపోవడంతో మన బ్రతుకు ల్లో ఎటువంటి మార్పు లేకుండా ఉందన్నారు. ఈ నేపథ్యంలో సిఐటియు, ఇఫీ ఫెడరేషన్గా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల్ని తెలంగాణా తరహాలో సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని నికరంగా పోరాడుతుందనన్నారు సిఐటియు యూనియన్ .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఇప్పటికి కాంట్రాక్ట్ కార్మికులకు సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు .హూపిఆర్సి ఇచ్చే సందర్భంలో కాంట్రాక్ట్ కార్మికులకు అన్యాయం జరుగు తుందన్నారు. ఎరియర్స్, పెయిడ్లిడేస్, ఇన్సెంటీవ్లు సకాలంలో ఇవ్వడం లేదన్నారు. ఆన్ డ్యూటీ ప్రమాదాలు జరిగి మంచాన ఉన్నవారికి పూర్తి వైద్య సదుపాయం లేక జీవచ్ఛావాలు లాగా బ్రతుకుతున్నారని, యాజమాన్యం, ప్రభుత్వం గాని పట్టించుకోవడంలేదన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే విధానాలను నిలిపివేసి ప్రజల ఆస్తులను కాపాడటం, అదానీ, అంబానీ, షిర్డీ సాయి కంపెనీ లతో చేసుకున్న కాంట్రాక్టు అగ్రిమెంట్లన్నీ రద్దు చేయాలన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేసి విద్యుత్ యాజమాన్యమే ప్రత్యక్ష బాధ్యత చేప ట్టాలి.ఏప్రిల్ 8వ తేదీ కడపలో జరిగే మహాసభలకు విద్యుత్ అన్ని విభాగాల కాంటాక్ట్ కార్మికులు, తది తర అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని వారు విద్యుత్ ఉద్యోగులను కోరారు.ఈ కార్యక్ర మంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ పులివెందుల సబ్ డివిజన్ కార్యదర్శి చంద్రమౌళి,విద్యుత్ సబ్ డివిజన్ నాయకులు పంపారాయుడు,డి.అనిల్ కుమార్,ఉపేంద్ర పాల్గొన్నారు.

# స్పష్టమైన ప్రణాళిక.. సమిష్టి కృషితో జలధార ప్రాజెక్టు విజయవంతం - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

### అన్నమయ్య లాంటి కరువు ప్రాంతంలో జలధార జల సంరక్షణ చర్యలు ప్రశంసనీయం - కడ స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి

ప్రజాభూమి బ్యూరో మదనపల్లి




కరువు ప్రభావిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో స్పష్టమైన ప్రణాళిక, శాఖల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో జలధార ప్రాజెక్టు విజయవంతంగా అమలవుతోందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం మదనపల్లి కలెక్టర్ కార్యాలయంలో కమాండ్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి ఆధ్వర్యంలో జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలును అధ్యయనం చేయడానికి వచ్చిన కడ అధికారులు, జేఎన్‌టీయూ ప్రొఫెసర్ల బృందం కలెక్టర్‌తో సమావేశమైంది. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ, జిల్లాలో జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, చెరువుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, కాలువల శుద్ధి, నీటి మళ్లింపు వంటి చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు. ఈ చర్యల వల్ల వ్యవసాయానికి నీటి లభ్యత పెరగడంతో పాటు భూగర్భ జలాల స్థాయి మెరుగుపడిందని, జలధార కార్యక్రమం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలను అమలు చేసి మంచి ఫలితాలు సాధించామని చెప్పారు. ఉపాధి హామీ పథకం ద్వారా లేబర్ బడ్జెట్‌ను నీటి సంరక్షణ పనులకు వినియోగించడం వల్ల భూగర్భ జలాలు పెరిగి పచ్చదనం, పశుగ్రాసం లభించిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను మరింత విస్తరించనున్నట్లు తెలిపారు. జలధార ప్రాజెక్టు విజయాన్ని జిల్లా కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గారికి వివరించగా, ముఖ్యమంత్రి మరియు సీఎస్ గారి ప్రశంసలు అందుకోవడం జిల్లాకు గర్వకారణమని కలెక్టర్ పేర్కొన్నారు. కడ స్పెషల్ కమిషనర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, అన్నమయ్య జిల్లాలో జలధార ప్రాజెక్టు అమలు తీరుపై ప్రశంసలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. విజయనగరం, బాపట్ల జేఎన్‌టీయూ ప్రొఫెసర్లు మరియు కడ అధికారులతో కలిసి రైల్వేకోడూరు, చిట్వేలు, పుల్లంపేట, రాజంపేట, మదనపల్లి ప్రాంతాల్లో పర్యటించి అధ్యయనం చేసిన విషయాలను ప్రభుత్వానికి నివేదికగా సమర్పిస్తామని తెలిపారు. ఈ నమూనాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు డ్వామా పీడీ వెంకటరత్నం ఆధ్వర్యంలో జలధార ప్రాజెక్టు కింద చేపట్టిన నీటి సంరక్షణ చర్యలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను కలెక్టర్, కడ స్పెషల్ కమిషనర్ మరియు వారి బృందం పరిశీలించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్‌ఈ విఠల్ ప్రసాద్, డ్వామా పీడీ వెంకటరత్నం, పశుసంవర్ధక శాఖ జేడీ గుణశేఖర్ పిళ్ళైతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే శారీరక, మానసిక దృఢత్వంలి పట్టణ సీఐ శ్రీరామ్

### క్రమశిక్షణ తో ఇష్టపడి చేసిన పని దిగ్విజయం అవుతుంది - డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



క్రీడలతోనే శారీరక, మానసిక దృఢత్వం కలిగి తద్వారా చదువు లో చురుకుగా ఉంటారని పట్టణ సీఐ శ్రీరామ్ పేర్కొన్నారు.కెనడా దేశానికి చెందిన ఓటీఎఫ్/ఎఫ్ఈఓ సంస్థ వారి సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు అధ్యక్షతన పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన క్రీడా సామాగ్రి ని మంగళవారం సీఐ శ్రీరామ్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్రనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ యువ నేత వైయస్ అభినవ్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు, సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీరామ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కి చదువు తో పాటు క్రీడలు ఎంతో అవసరం అని, శారీరకంగా,మానసికంగాను ధ్రుడంగా ఉన్నప్పుడే ఏకాగ్రత సాధించి చదువులో రాణించడంతో పాటు తమ ఆశయ సాధన కూడా సులువుగా సాధించగలుగుతారన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణ విద్యార్థి దశ నుండే అలవరచుకోవాలని, క్రమశిక్షణ లేకుండా ఎంతటి ఉన్నత దశలో ఉన్నా అంతా వృధా నే కావున ప్రతిఒక్కరు క్రమశిక్షణ కలిగి, ఉన్నత చదువులతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని, తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తెస్తారన్నారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ప్రధాన కార్యదర్శి మస్తాన్ బాషా,సభ్యులు చాంద్ బాషా, రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో చింతలపల్లె పంచాయతీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ నాయకుడు రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



వైయస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం చింతలపల్లి గ్రామంలో ఏపీ రోడ్ల డెవలప్మెంట్ డైరెక్టర్ సాధనకారి రంతు ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ నియోజకవర్గ ఇన్చార్జి రితిష్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి దివంగత నాయకులు వీరారెడ్డికి విజయమ్మకు అత్యంత సన్నిహితంగా ఉండే మండలమని చింతలపల్లెకు రితీష్ రెడ్డి కార్యక్రమంలో మండలంలో సమస్యలు కళ్లారా చూసానని అందుకోసమే ఈ మండల నాయకులు ఏపీ రోడ్ల డైరెక్టర్ సాధనకారి రంతు అభ్యర్థన మేరకు ఈ అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసామని మరిన్ని సమస్యలు తెలుసుకుని అవి కూడా పూర్తి చేస్తామని రితీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి అభ్యర్థి బొజ్జా రోషన్న, మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ రవీంద్రారెడ్డి, పోరుమామిళ్ళ మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు సీతా వెంకట సుబ్బయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఝాన్సీ, పోరుమామిళ్ల సింగిల్ విండో ప్రెసిడెంట్ కల్లూరి కృష్ణారెడ్డి, ఎంపిటిసి కల్వకురి రమణ , మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివ శంకర్, బిజెపి నాయకుడు నాగేంద్ర, స్థానిక టిడిపి నాయకులు అధికారులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జయచంద్రా రెడ్డిని పరామర్శించిన తులసి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్, టిడిపి నాయకుడు సింగారెడ్డి జయచంద్రా రెడ్డిని మాజీ రాజ్యసభ సభ్యుడు, ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి మంగళవారం పరామర్శించారు. గత కొంత కాలంగా కాలు నొప్పితో బాధపడుతున్న జయచంద్రా రెడ్డి కడపలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వేంపల్లెలోని తన స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తులసి రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి, వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే త్వరగా కోలుకుని టిడిపికి సేవలు కొనసాగించాలని కోరారు. జయచంద్రా రెడ్డిని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రమణ్యం, నాయకులు అమర్‌నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## 2025 - 26 ఆర్థిక సంవత్సరంలో చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ పంపిణీ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

చిత్తా శౌరి రెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ సంస్థ సహకారంతో డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి గాను ఆంధ్ర , తెలంగాణ ప్రాంతంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు 90,000 వేల నోటు పుస్తకాలు, 3580 స్కూల్ బ్యాగులు, ఒక్కొక్క పాఠశాలకు 13,500/- విలువైన స్పోర్ట్స్ మెటీరియల్ ను 15 ఉన్నత పాఠశాలలకు మరియు 15 ఉన్నత పాఠశాలలకు 5000/- విలువైన లైబ్రరీ పుస్తకాలు అందజేయడం జరిగింది. క్రిస్మస్,నూతన, సంవత్సర మరియు సంక్రాంతి పండుగలను పురస్కరించుకొని వృద్ధులు మరియు పాఠశాలల్లో చదివేటువంటి విద్యార్థులు 13,750 మందికి నూతన దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. వృద్ధులు మరియు ప్రభుత్వ హాస్టల్స్ లో చదివేటటువంటి విద్యార్థిని విద్యార్థులు 5000 వేల మందికి దుప్పట్లు పంపిణీ చేయడం, వితంతు మరియు కొంతమంది నిరుపేద మహిళలకు ఉపాధి కల్పించడం కోసం ఆంధ్ర తెలంగాణలోని కొన్ని ప్రాజెక్టుల ద్వారా టైలరింగ్ లో 100 మందికి శిక్షణ ఇప్పించి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేశారు. హైదరాబాద్ పట్టణం చుట్టుపక్కల ప్రాంతాల నుండి వచ్చిన 105 మంది కండర క్షీణత బాధితులకు 20వేల రూపాయల నగదును వారి బ్యాంకు ఖాతాలో జమ చేసాము. గ్రహణ మొర్రి బాధిత చిన్నారులు 94 మందికి ఈ ఆర్థిక సంవత్సరంలో శస్త్ర చికిత్సలు చేయించి వారి మోములో చిరునవ్వులు పూయించాము. గత 20 సంవత్సరాలుగా ట్రస్టు ద్వారా ఇలాంటి సేవలు అందిస్తూ ఎంతోమందికి జీవనోపాధిని కల్పించగలిగినందుకు చాలా తృప్తినిస్తుందని, మా ఊపిరి ఉన్నంతవరకు సేవకే అంకితమై సేవ చేయాలన్నదే మా తపన అని డాక్టర్. గీత, తోమాస్ రెడ్డి చిత్తా దంపతులు అన్నారు. వీరు చేసేటువంటి సేవలు ఎంతోమందికి ఆదర్శం కావాలని మనందరం కోరుకుందాం.




## అంగన్వాడి డిమాండ్లు నెరవేర్చాలి

### లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద నిరసన

ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య



అంగన్వాడి రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు లక్కిరెడ్డిపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద లక్కిరెడ్డిపల్లి గాలివీడు రామపురం మండలాల అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు సుకుమారి మాట్లాడుతూ వేసవి అంగన్వాడి విద్యార్థులకు సెలవులు కేటాయించాలని అంగన్వాడీలకు వేతనాలు 26 వేల రూపాయలు పెంచాలని అంగన్వాడి ఆయాలను షరతులు లేకుండా టీచర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సకాలంలో అంగన్వాడి సెంటర్లకు స్టాక్ సరఫరా చేయాలని నెలకు సరిపడా స్టాక్ నిల్వలు ఇవ్వాలని ఎల్పిజి గ్యాస్ అప్డేట్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు సుకుమారి కార్యదర్శి ఓబులమ్మ సెక్టార్ లీడర్లు రుక్మిణి శివాని శోభారాణి శిరీష అనీషా రమణమ్మ శ్రీలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## దాతల సహకారం ఎప్పటికీ మరువలేనిది

### - మానవత స్వచ్ఛంద సేవా సంస్థ శాఖ అధ్యక్షుడు డా.యోగీశ్వర బాబు


ప్రజాభూమి, వేంపల్లె




మానవత్వంతో ముందుకు వచ్చి సహాయం అందించే దాతల సహకారం ఎప్పటికీ మరువలేనిదని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. స్థానిక రాజీవ్ నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవన పనులను ఆ సంస్థ మండల శాఖ చైర్మన్ చక్రపాణి రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 8 బాడీ ఫ్రీజర్లను నిల్వ ఉంచేందుకు నిర్మిస్తున్న భవనానికి దాతలు సహకారం అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఈ నిర్మాణానికి ఉషాకిరణ్ హై స్కూల్ కరస్పాండెంట్ బిఎస్. రమణారెడ్డి రూ.15,000 నగదు విరాళంగా అందించగా, శ్రీ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణి రెడ్డి రేకులు సమకూర్చారు. అలాగే సింగారెడ్డి సూరి, బ్రహ్మయ్య, నరసింహగౌడ్, టైల్స్ వీరా, గాజులపేట రమణ కలిసి ఇటుకలు అందించారు. కొండూరు చైతన్య కుమార్, బత్తల చలపతి, నామా రమేష్ ఇసుకను అందించగా, బాబు, శివశంకర్ రెడ్డి, డా.రాజారాం తలా 10 సిమెంట్ బస్తాలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. దాతల సహకారంతో భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని,

## బద్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత పశువైద్య శిబిరము మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :



నియోజకవర్గ పరిధిలోని గురప్పగారిపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ శాఖ గ్రాంట్ నిధులతో పశుసంవర్ధశాఖ వారి సహకారంతో ఉచిత పశువైద్య శిబిరన్ని ఏర్పాటు చేసి పశు



వులకు చికిత్సలను చేయించి ఉచితంగా మందులను పంపిణి చేయించడము జరిగింది. కార్యక్రమంలో వెటెనరీ డిడి శ్రీనివాసులు రెడ్డి, ఎడి. చంద్రశేఖర్ స్థానిక పశు వైద్య అధికారి బండి శ్రీనివాసులు రెడ్డి ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టీడీపీ సీనియర్ నాయకుడు శెటమ్ ప్రతాప్ మార్కెట్ యార్డ్ సెక్రటరీ మురళి గురప్ప స్వామి చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి ,మండల టీడీపీ సీనియర్ నాయకుడు పోరుమామిళ్ల చెరువు ఆయకట్టు మెంబెర్ తిరుమలశెట్టి సుబ్బారాయుడు , ఇతర నాయకులు కార్యకర్తలు సంబంధిత అధికారులు వైద్యులు పాల్గొన్నారు.

## జై శ్రీరాం జయహో పద్మశాలి నినాదాలతో మార్మోగిన కోదండ రామాలయం

### సీతారాములకు ఘనంగా పట్టువస్త్రాల సమర్పణ




ప్రజాభూమి, ఒంటిమిట్ట: శ్రీ కోదండరామస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం గరుడ వాహన సేవ సందర్భంగా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి సేవా సమితి ఆధ్వర్యంలో స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ కార్యక్రమం భక్తజన సందోహం మధ్య కోలాహలంగా సాగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నలుమూలల నుండి వందలాది మంది పద్మశాలీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 'జై శ్రీరాం', 'జయహో పద్మశాలి' అనే నినాదాలతో ఏకశిలా నగరం మార్మోగింది టీటీడీ అధికారుల సమక్షంలో, ఆలయ బ్రాహ్మణోత్తములు మంగళ వాయిద్యాల నడుమ పద్మశాలీలు తెచ్చిన పట్టువస్త్రాలను గౌరవపూర్వకగా స్వీకరించారు. ఈ సందర్భంగా సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ.. "సీతమ్మను మా ఇంటి ఆడబిడ్డగా భావిస్తాం. వస్త్రాలు నేసే పద్మశాలీలుగా మా చేతులతో తయారుచేసిన పట్టువస్త్రాలను అమ్మవారికి, శ్రీరామ లక్ష్మణులకు సమర్పించడం మా పూర్వజన్మ సుకృతం" అని భావోద్వేగంతో తెలిపారు. ప్రతి ఏటా ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని, ఈ ఏడాది కూడా రాష్ట్రవ్యాప్త కుల బాంధవులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు సమితి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం జరగబోయే సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కూడా పద్మశాలీయులు భక్తిశ్రద్ధలతో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఒంటిమిట్ట, సిద్దవటం మండలాల పద్మశాలీయులతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన చేనేత సంఘాల నాయకులు, ఆడపడుచులు, పద్మశాలి కుల సంఘాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

## ఒంటిమిట్టలో అలరించిన మాధవరం చిన్నారుల భగవద్గీత పారాయణం



ప్రజాభూమి, సిద్దవటం: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఒంటిమిట్టలోని కళా వేదికపై ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. సిద్ధవటం మండలం, మాధవరం-1 గ్రామానికి చెందిన దాదాపు 35మంది చిన్నారులు ప్రదర్శించిన భగవద్గీత పారాయణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వందలాది మంది భక్తజనం మధ్య, చిన్నారులు ఎంతో స్పష్టమైన ఉచ్చారణతో శ్లోకాలను ఆలపిస్తుంటే కళా ప్రాంగణమంతా భక్తిభావంతో పులకించిపోయింది. చిన్న వయసులోనే భగవద్గీతపై పట్టు సాధించి, ఇంతటి గొప్ప వేదికపై ప్రదర్శన ఇచ్చిన చిన్నారులను టీటీడీ అధికారులు మరియు భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ ప్రదర్శన ఆధ్యాత్మిక సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఒక మంచి ప్రయత్నమని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాధవరం-1 గ్రామానికి చెందిన పలువురు గీతా పారాయణ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు వెళ్లే భక్తులు జాగ్రత్త వహించాలి



ప్రజాభూమి, సిద్దవటం: ఒంటిమిట్ట కోదండరాముని బ్రహ్మోత్సవాల సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులు పెరుగుతున్న ఉష్ణోగ్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిద్ధవటం మండలం మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, ఎండల తీవ్రత దృష్ట్యా వడదెబ్బ తగలకుండా భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రయాణాల్లో వెంట త్రాగునీరు ఉంచుకోవాలని, మజ్జిగ వంటి చల్లని ద్రవ పదార్థాలను అధికంగా తీసుకోవాలని ఆయన భక్తులకు విజ్ఞప్తి చేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 01 ఏప్రిల్ 2025

# మీ వైసిపిప్రభుత్వంలోతిరుపతిలో డీకేటీ భూములు కబ్జా చేసింది ఎవరు మీరు కాదా!

## - తిరుపతి ప్రెస్ క్లబ్ లో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రెస్ మీట్.

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి




సోమవారం రోజు మాజీ టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి పెట్టిన ప్రెస్ మీట్ పై కౌంటర్ గా మంగళవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ పెట్టిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుచానూరు ఆలయానికి సమీపంలో ప్రభుత్వ భూములను ప్రైవేటు కంపెనీలకు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు కరుణాకర్ రెడ్డి దుష్ప్రచారం చేయడం చాలా దారుణం. మా అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు ని, నారా లోకేష్ ని విమర్శించే స్థాయి కరుణాకర్ రెడ్డికి లేదు. మీ వైసీపీ పాలనలో తిరుపతిలో డీకేటి ప్రభుత్వ భూములను కబ్జా చేసింది మీరు కాదా. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు, ఆర్థికంగా ఎదుగుదలకు అవకాశం కల్పిస్తుంది మా కూటమి ప్రభుత్వం. అందులో భాగంగానే ప్రైవేట్ హోటల్ కి ప్రభుత్వ ధర ప్రకారమే స్థలాన్ని నియమ నిబంధనలకు లోబడి వారికి ఇచ్చారు. స్థలాన్ని కేటాయించిన వ్యక్తులకు గాని సంస్థలకు గాని లోకేష్ బాబు కి ఎలాంటి సంబంధం లేదు. బినామీ వ్యక్తులతో స్థలాలు సేకరించాల్సినంత అవసరం లోకేష్ కి లేదు.... వారి కుటుంబం ప్రజాసేవ చేయడానికి పరితపిస్తుంది. మంత్రి నారా లోకేష్ ని గోటికి కూడా సరిపోరు మీరు మీ నాయకులు .కరుణాకర్ రెడ్డికి శాపం ఉంది ... ఆయన మాట్లాడే ప్రతి మాట అపద్ధమే.కూటమి ప్రభుత్వం లో అన్యాయానికి , భూకబ్జాలకు ,రౌడీ రాజకీయాలకు తావులేదు.గత వైసిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా సర్వనాశనాశనం చేశారు. అభివృద్ధి అంటే మీ వైసిపి భాషలో గంజాయి సెంటర్లు , మీ నాయకులు బయట రాష్ట్రాలలో స్థిరపడడం కాదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర అభివృద్ధి పరుగులు తీస్తుంది.తిరుమల తిరుపతి ని అడ్డంపెట్టుకొని రాజకీయం చేయడం తగదు కరుణాకర్ రెడ్డి.తిరుపతి అభివృద్ధి కి అడ్డుపడకండి.మీ పాలనలో ప్రభుత్వ ఉన్నతాధికారులు ఐఏఎస్, ఐపీఎస్ లు ఇతర ఉన్నతాధికారులను జైళ్లకు పంపిన ఘనత వైసిపి నాయకులది . మా అధి నాయకుడు , కార్యకర్తలు అందరూ నియమ నిబంధనలు లోబడి ఉంటాం. ప్రజా పాలన చేస్తుంది కూటమి ప్రభుత్వం మాత్రమే .... కరుణాకర్ రెడ్డి మరియు వైసిపి నాయకులు కూటమి ప్రభుత్వం చేస్తున్న తిరుపతి అభివృద్ధిని ఓర్వలేక అడ్డుపడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి , నాయకులు పాల్గొన్నారు.

# మంచినీటి చేతి నూతనబోరు ప్రారంభోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.






రేణిగుంట మండలం, గుత్తివారిపల్లి పంచాయతీలోని మోడీ వారి ఇల్లులు వద్ద ఇటీవల కడప జిల్లా ఖాజీపేట లోని పద్మ మహిళా మండలి వారు వేసిన నూతనబోరు ప్రారంభించారు. పద్మ మహిళా మండలి ప్రాజెక్టు ఆఫీసర్ జూలియన్ రాజు మాట్లాడుతూ గ్రామంలోని నాయకులందరూ పార్టీలకతీతంగా సహకారం అందించారని అన్నారు. గ్రామప్రజల తాగునీటి వేసవి దాహార్తిని తీర్చడానికి సహకరించిన అందరికీ జులియన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మంజుల, పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, టీడీపీ నాయకులు మునస్వామి నాయుడు, చిన్నా రెడ్డి, ఆశ వర్కర్ భారతి. ద్వారకా నాయుడు, ముద్దు కృష్ణ, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో జంతు పరిశోధనలో నైతికత పై అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం





రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం నాడు కళాశాల ఫార్మాకాలజీ విభాగం ఆధ్వర్యంలో, జంతు ప్రయోగాల నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిటీ ( సి సి ఎస్ ఈ ఏ)సహకారంతో "ఫార్మకాలజీలో జంతు పరిశోధన, నైతికత మరియు శాస్త్రానికి మధ్య "సమతుల్యం" అనే అంశంపై ఒక రోజు సదస్సును ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సులో వక్తలుగా పద్మావతి మహిళా విశ్వవిద్యాలయ ఫార్మా స్యూటికల్ టెక్నాలజీకి చెందిన డి. సుజాత, చెన్నై కేకే కాలేజ్ ఆఫ్ ఫార్మసీకి చెందిన ప్రేమ్ కుమార్, గుంటూరు చెబ్రోలు హనుమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ కళాశాలకు చెందిన సందీప్, శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్శిటికి చెందిన ఆర్.వి. సురేష్ కుమార్ హాజరయ్యారు.



ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జంతు ప్రయోగాల్లో రిఫైన్ మెంట్ యొక్క ప్రాముఖ్యతను, బయో మెడికల్ లో పరిశోధనలో నైతికత మరియు జంతు సంక్షేమం పై అవగాహన "కల్పించారు. ఈ సదస్సులో వివిధ కళాశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ పరిశోధనలను ఈ– పోస్టర్ రూపంలో ప్రదర్శించి, శాస్త్రీయి చర్చలో చురుకుగా పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజ, ఫార్మకాలజీ విభాగాధిపతి జ్యోతి బసిని, బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఏపీ రాష్ట్ర గవర్నర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.







తిరుమల శ్రీవారిని మంగళవారం ఏపీ రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్. కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న గవర్నర్‌ను టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ సాదరంగా అహ్వానించగా, అర్చక బృందం ఇస్తికఫాల్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం రంగనాయకుల మం డపంలో ఎస్.అబ్దుల్ నజీర్. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా ఈవో, అదనపు ఈవోలు తీర్థప్రసాదాలు, శ్రీవారి చిత్రపటం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, విజివో రామ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఏపీ సచివాలయం కాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా కలెక్టర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలపైన 22 ఏ, రిసర్వే, రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్, పీపీబి మ్యుటేషన్,పీపీబి డిస్ట్రిబ్యూషన్, ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై సమీక్షా సమావేశం సి ఎల్ ఏ) చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి . వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.మంగళవారం ఉదయం ఏపీ సచివాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి 22 ఏ, రిసర్వే, రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్, పీపీబి మ్యుటేషన్,పీపీబి డిస్ట్రిబ్యూషన్, ఐవిఆర్ఎస్ తదితర అంశాలపై చీఫ్ కమిషనర్ ఆఫ్ లాండ్ అడ్మినిస్ట్రేషన్ (సి సి ఎల్ ఏ) చీఫ్ సెక్రటరీ శ్రీమతి జి.జయలక్ష్మి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి వర్చువల్ గా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, ఆర్డీఓలు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, అనురాధ, గీతాంజలి , ల్యాండ్ అండ్ సర్వే అధికారి అరుణ్ కూమర్, సంబంధిత సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# తిరుపతి అభివృద్ధిపై విషం చిమ్మడం ఆపాలి : తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి, తిరుపతి




తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని తో కలిసి ప్రెస్ మీట్ లో పాల్గొన్నారు .ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ: తిరుపతి అభివృద్ధి మరియు భూముల కేటాయింపుపై మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి చేసిన విమర్శలను తీవ్రంగా ఖండించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం, ముఖ్యంగా తిరుపతి ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆయన పేర్కొన్నారులి ముఖ్యమంత్రి ఉదయం నుండి రాత్రి వరకు విశ్రాంతి లేకుండా రాష్ట్రాభివృద్ధి కోసం, పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ మరియు ఇతర కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు.లి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి మరియు నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా విదేశీ పర్యటనలు చేస్తూ కంపెనీలను రాష్ట్రానికి రప్పించే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కరుణాకర్ రెడ్డి హోటల్స్ నిర్మాణానికి కేటాయించిన భూముల ధరలపై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని 21 ఎకరాల భూమిని 1400 కోట్లకు అమ్మారనడం హాస్యాస్పదం.లి తిరుపతిలో ప్రస్తుతం ప్రైవేట్ భూముల ధరలే ఎకరాకు సుమారు 250 కోట్లు పలుకుతున్నాయి. అటువంటప్పుడు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరుగుతున్న అభివృద్ధిని విమర్శించడం సరికాదు.లి తిరుపతికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, ప్రస్తుతం ఉన్న 800–850 స్టార్ హోటల్ గదులు ఏమాత్రం సరిపోవు కనుక భక్తుల సౌకర్యార్థం మరిన్ని అంతర్జాతీయ స్థాయి హోటల్స్ హయత్, మారియట్, నోవాటెల్ తిరుపతికి ఎంతో అవసరమని తెలిపారు, తద్వారా స్థానికంగా ఉపాధి పెరుగుతుందని వివరించారు.తిరుపతికి ప్రతిరోజూ సుమారు 1.5 లక్షల మంది భక్తులు వస్తుంటారని, వారందరికీ వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసిన రోడ్ల విస్తరణ (80 అడుగుల రోడ్లు), కోర్టు కాంప్లెక్స్ నిర్మాణం మరియు మాస్టర్ ప్లాన్ రోడ్లను తమ ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తోందని,తిరుచానూరు పరిసరాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా రోడ్లు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. శ్రీలి నారా లోకేష్ పై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవద్దని కరుణాకర్ రెడ్డిని హెచ్చరించారు. తిరుపతిని ఒక 'రౌడీయిజం సిటీ'గా కాకుండా ప్రశాంతమైన ఆధ్యాత్మిక నగరంగా ఉంచడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారులి చివరగా, వ్యక్తిగత విమర్శలు మాని, తిరుపతి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని దివాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# జాతీయ రహదారులు భూసేకరణ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

ప్రజా ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




జాతీయ రహదారులు పనులు,శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-1,2, స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, జాతీయ రహదారులు, వైజాగ్ చెన్నై కారిడార్పైపు లైన్ పనులు,ఏ డీబి రోడ్డులు, దుగ్గరాజపట్నం పనులు, ఏపీఐఐసీ సంబంధించి శ్రీ సిటీలోని ఎల్జి కంపెనీకి సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులపై సమీక్షా పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు తో కలసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జాతీయ రహదారులు, ఏపీఐఐసీ సంబంధించి దుగ్గరాజపట్నం పనులు, శ్రీ సిటీ ఫేస్ -2, ఎల్ జి ఫేస్-2,స్పేస్ సిటీ ఫేస్ 1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి, అంశాలు సంబంధించిన పలు భూ సంబంధిత పెండింగ్ అంశాలు, ఏ డీబి రోడ్డులపై నిర్మాణ పురోగతి పనులపై జిల్లా కలెక్టర్ వర్చువల్ విధానంలో తిరుపతి, నెల్లూరు, రైల్వే ప్రాజెక్టు అధికారి జె ఈ ప్రభాకర్, సదరన్ రైల్వే ఈ ఈ శేఖర్, ఈ ఈ ఇరిగేషన్ సంబంధిత మండలాల తహసీల్దార్లు, కాంట్రాక్టర్లు,తదితర సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... శ్రీ సిటీ ఫేజ్ -2, ఏ పి ఐ ఐ సి లోని ఎల్ జి ఫేజ్ -1,2, కొల్లాడం, ఇరుగుళం,పెద్దేటిపాకం,రాళ్లకుప్పం, శ్రీ సిటీ ఫేజ్ -1, 2,3,4, నాయుడుపేట ఫేస్ 2, వానెల్లూరు, పాగలి ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ భూసేకరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టు లకు సంబందించిన పెండింగ్ కోర్టు కేసులను కూడా త్వరగా పరిస్కారం అయ్యేలా చూడాలన్నారు. వెబ్ ల్యాండ్ పై వున్న సమస్యలను సత్వరమే పరిస్కారం చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుపతి జిల్లాలో జాతీయ రహదారుల అభివృద్ధి కొరకు చేపడుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులు, వైజాగ్ చెన్నై కారిడార్ పైపు లైను పనులు, ఆరు లైన్లు రహదారులు నిర్మాణం, నాయుడుపేట– రేణిగుంట, , రేణిగుంట– కడప రేణిగుంట నుండి చెన్నై రహదారుల పనులు పూర్తి చేయాలని భూ సేకరణకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ప్యాకేజీ 2,3,4 జాతీయ రహదారి పనులు సాగరమాల కింద చేపట్టిన వాటిని పెండింగ్ లేకుండా రెవెన్యూ డివిజనల్ అధికారులు నేషనల్ హైవే అధికారులతో సమన్వయంతో చేసుకొని నాణ్యత తో పనులు పూర్తి కావాలని అన్నారు. ఎయిర్పోర్ట్, ఇస్రో, కరకంబాడి, ఎమ్ ఐ జి లే అవుట్ తిమ్మాజి కండ్రిగ, పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలను ఆదేశించారు. అలాగే ఆర్ అండ్ బి , పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఇరిగేషన్ ఫారెస్ట్, జల వనరుల శాఖ అధికారులు అందరూ కలసి సమన్వయంతో పెండింగ్ పనులను నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలన్నారు. ఏపీఐఐసీ ప్యాకేజీ 5, ఎడిబి రోడ్లు పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట ఆర్డీఓలు రామ్మోహన్, భానుప్రకాష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి ,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్, గీతాంజలి ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, చెన్నై నేషనల్ హైవే పి డి రవీంద్రనాథ్, శ్రీ సిటీ మేనేజర్ భగవాన్,సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు , సెక్షన్ అధికారులు భాస్కర్, శివప్రసాద్, శిరీష భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రసాయనాల ఉత్పత్తుల పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

- ప్రతి పరిశ్రమలో సంబంధిత అధికారులు సమక్షంలో మాక్ డ్రిల్ నిర్వహించాలి
- ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలి- జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు: జిల్లాలో రసాయనాల ఉత్పత్తుల పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జిల్లాలో పరిశ్రమల యాజమాన్యాలుతో మరియు జిల్లా అధికారులతో పరిశ్రమల ప్రమాదాల నివారణపై ముందస్తు చర్యల అమలులో భాగంగా సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమలలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని, ప్రమాదాల సమయంలో అపాయం నుండి తప్పించుకునే మార్గం, ప్రమాదాల నివారణ పై ప్రతి సిబ్బందికి శిక్షణ ఇవ్వాలన్నారు. ప్రతి పరిశ్రమలో సంబంధిత అధికారులు సమక్షంలో మాక్ డ్రిల్ నిర్వహించాలని, సంబంధిత అధికారులు మాక్ డ్రిల్ కు హాజరు కావాలన్నారు. పరిశ్రమలో ప్రమాదాల సమయంలో తీసుకునే చర్యల పై అవగాహన కల్పించేలా ఫైర్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులను ఆదేశించారు. ప్రమాదాల సమయంలో పక్కనున్న పరిశ్రమలకు లేదా ఇతర నిర్మాణాలకు నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. సహజంగా రసాయనాల పరిశ్రమలలో అగ్ని ప్రమాదాలు, భారీ పేలుడు, విష వాయువుల విడుదల వంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందన్నారు. ప్రతి మూడు మాసాలకు ఒకసారి పరిశ్రమలలో మెరుగైన భద్రతా ప్రమాణాల పై తీసుకున్న చర్యల పై రిపోర్ట్స్ ను జిల్లా ఫ్యాక్టరీ అధికారులు పరిశీలించాలన్నారు. డివిజన్ స్థాయిలో ఆర్డీవో, డి.ఎస్.పి, జియో ఇండస్ట్రీ, పర్యావరణ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశ్రమలు భద్రతా ప్రమాణాలను ఖచ్చితంగా పాటించుతున్నారా లేదా పరిశీలించాలని ఆదేశించారు. చిత్తూరు జిల్లా కోసం ఆఫ్–సైట్ అత్యవసర ప్రణాళిక రూపొందించేందుకు నిపుణ సంస్థను నియమించే ప్రక్రియ కొనసాగుతోందని, దీనికి సంబంధించి రెండు సంస్థల నుంచి ప్రతిపాదనలు అందినట్లు తెలిపారు. వాటిని పరిశీలించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో పైప్‌లైన్ల ద్వారా ప్రమాదకర రసాయనాల రవాణా జరుగుతున్న నేపథ్యంలో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.జిల్లాలోని ఇతర ప్రమాదకరమైన కర్మాగా కర్మాగారాలు ఉన్నాయని తెలిపారు. త్రీ ఎం ఎ హెచ్ -ఎ ఫ్యాక్టరీలతో పాటు జిల్లాలో మేజర్ ఆక్సిడెంట్ హజా ఫ్యాక్టరీల ఎంఏహెచ్ మార్గంలోకి రాణి 41 ప్రమాదకర ఫ్యాక్టరీలు ఉన్నాయి. జిల్లాలో 10 మండలాల పరిధిలో 111 కి. మీల నిడివి గల చెన్నై -- బెంగళూరు ఐ ఓ సి ఎల్ పైప్ లైన్, 107.22 కి. మీల నిడివి గల విజయవాడ -- ధర్మపురి హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ పైప్ ఉందని, జిల్లా పరిధిలో ప్రమాదకర రసాయనాలు రవాణా చేయడం జరుగుతున్నదని, పరిశ్రమలలో క్రమం తప్పకుండా మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతున్నదని జి ఎం డి ఐ సి కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఫ్యాక్టరీ చీఫ్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణా రెడ్డి, జిఎం ఇండస్ట్రీస్ సురేష్ బాబు, ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీస్ శంకర్ రెడ్డి, డీఎస్పీ మహబూబ్ బాషా, క్రిష్ ,జిల్లా ఫైర్ ఆఫీసర్ , కుప్పం ఆర్డిఓ విజయ్ లక్ష్మి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ మరియు ఇతర పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25న పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్ష - పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేదు.



పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్షలు ఏప్రిల్ 25వ తేదీ జరుగుతుందని తిరుపతి జిల్లా సత్యవేదు పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఉషాదేవి పేర్కొన్నారు.జిల్లాలో గూడూరు,నాయుడుపేట, సత్యవేదు,పుత్తూరు,రేణిగుంట,శ్రీకాళహస్తి,తిరుపతి, వెంకటగిరి తదితర కేంద్రాల్లో పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్షలు ఉంటుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒక గంట వరకు పరీక్షలు రాయాల్సి ఉంటుంది అన్నారు.ఇదివరకే పదవ తరగతి ఉత్తీర్ణులు అయినవారు ప్రస్తుతం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు వ్రాస్తున్న వారు కూడా పాలిటెక్నికల్ ప్రవేశ పరీక్షలు కోసం రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. ఇందుకు సంబంధించి ఎస్సీ,ఎస్టీలు 100 రూపాయలు, బీసీ,ఓసీలు 400 రూపాయలు ఫీజు చెల్లించాల్సి ఉందన్నారు.అయితే డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యూ.పిఓఎల్ సి ఈటిఏపి.ఏపీ.జిఓవి.ఐఎన్.వెబ్సైట్లోకి వెళ్లి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇందుకోసం కళాశాలలో హెల్ప్ లైన్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి ప్రాసెసింగ్ ఫీజు లేకుండా రిజిస్టర్ చేసుకోవచ్చు అన్నారు.పైగా కళాశాలలో ఏప్రిల్ రెండవ తేదీ నుంచి 23 వరకు ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఉచితంగా శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసామన్నారు.ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు కొనసాగుతుందన్నారు. ప్రవేశ పరీక్షలకు సన్నద్ధమయ్యే వారందరికీ ఉచిత శిక్షణ ఒక వరం అన్నారు.దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.పాలిటెక్నిక్ కోర్సు పూర్తయిన వారికి 100 శాతం ఉద్యోగ అవకాశాలు ఉంటుందన్నారు.పైగా ఈసెట్ ద్వారా ఇంజనీరింగ్ కోర్సులో రెండవ సంవత్సరము అడ్మిషన్ పొందే అవకాశం ఉందన్నారు. నైపుణ్యం సమర్థత కలిగిన అధ్యాపకులతో కళాశాలలో బోధన ఉందన్నారు. మరిన్ని వివరాల కోసం ఆనందరావు 8985775216, ప్రభాకర్ 9492402543 మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ప్రజాభూమి




# తిరుపతి జైన్ సంఘం ఆధ్వర్యంలో

## ఘనంగా జరుపుకున్న మహావీర్ జయంతి వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

ఆధ్యాత్మిక ప్రకాశంతో వెలిగిపోయే జైన సమాజానికి మహావీర్ జయంతి ఒక విశిష్టమైన వేడుక. ఇది కేవలం ఒక పండుగ మాత్రమే కాదు, మానవాళికి శాంతి, అహింసల గొప్ప సందేశాన్ని అందించిన వర్ధమాన మహావీరుని జన్మదినాన్ని స్మరించుకునే పవిత్రమైన సందర్భం. మార్చి 31 తేదీన దేశవ్యాప్తంగా లక్షలాది మంది జైనులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ పర్వదినాన్ని జరుపుకున్నారు, వర్ధమాన మహావీరుడు, జైన మతంలోని 24వ చివరి తీర్థంకరుడు. మహావీర్ జయంతి సందర్భంగా జైన సమాజం అనేక రకాల ధార్మిక కార్యక్రమాలను నిర్వహిస్తారు, పేదలకు అన్నదానం చేయడం, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం, విద్యా సంబంధిత కార్యక్రమాలు నిర్వహించడం వంటి సేవా కార్యక్రమాలు ఈ రోజున ప్రత్యేకంగా చేపడతారు.



జైనులు ఉపవాసాలు పాటిస్తారు, హింసను నివారించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. కనీసం చీమలు వంటి చిన్న జీవులకు కూడా హాని కలిగించకుండా జాగ్రత్త వహిస్తారు. అధ్యాత్మిక నగరమైన తిరుపతి లో కూడ జైన మతస్తులు మహావీర్ జయంతి ని ఉల్లాసంగా. ఉత్సాహంగా జరుపుకున్నారు , తల్లవారి జామున ఉదయం 8:05 కు భాగ్వాన్ మహావీర్ చిత్రాపటాని కొత్తవీధిలోని జైన మందిరం నుండి నగర ప్రముఖ విధులలో ఊరేగించారు. ఈ సందర్భంగా జైన సంఘం అధ్యక్షుడు కుషాల్ జైన్ మాట్లాడుతూ మహావీరుని యొక్క ప్రధాన బోధనలలో అహింస అత్యంత ముఖ్యమైనది. ఆయన ప్రతి జీవిలోనూ ఆత్మ ఉందని నమ్మారు మరియు ఏ జీవిని హింసించకూడదని బోధించారు. ఆయన కేవలం శారీరక హింసను మాత్రమే కాకుండా, మాటల ద్వారా ఆలోచనల ద్వారా కూడా హింసను నివారించాలని అభిప్రాయ పడ్డారు. సత్యం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతూ, ఎల్లప్పుడూ నిజం మాట్లాడాలని మహావీరుడు బోధించారు. అస్తేయం అంటే ఇతరుల వస్తువులను వారి అనుమతి లేకుండా తీసుకోకపోవడం. బ్రహ్మచర్యం అనేది ఇంద్రియాలను నియంత్రించుకోవడం, అపరిగ్రహ అంటే భౌతిక వస్తువులపై వ్యామోహాన్ని తగ్గించుకోవడం. నేటి ప్రపంచంలో హింస, అసత్యం, స్వార్థం పెరిగిపోతున్న తరుణంలో మహావీరుని యొక్క బోధనలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. మహావీరుడు చూపిన శాంతి అహింస మార్గం ప్రపంచానికి వెలుగునిచ్చే దివ్వెలాంటిది. మహావీర్ జయంతి సందర్భంగా మనం ఆయన బోధనలను గుర్తుచేసుకోవడమే కాకుండా, వాటిని మన జీవితంలో ఆచరించడానికి ప్రయత్నించాలి. ప్రతి ఒక్కరూ శాంతియుతమైన కరుణతో కూడిన జీవితాన్ని గడపడానికి ప్రయత్నిస్తే, సమాజంలో నెలకొన్న అనేక సమస్యలను పరిష్కరించవచ్చు. ఈ మహావీర్ జయంతి సందర్భంగా, మనం మనలో ఉన్న అంతర్లీనమైన శాంతిని వెలిగించుకుందాం. అహింస, సత్యం, కరుణ అనే ఆయన బోధనలను మన జీవితంలో పాటిస్తూ, ఒక మంచి సమాజాన్ని నిర్మించడానికి కృషి చేద్దాం. అని ఆయన తెలిపారు. ఊరేగిపు అనంతరం జైన్ మత గురువు పండిత్ రత్న ప్రకాష్ ముని శిష్యులు నవరతన్ ముని ద్వారా జైన్ ప్రధాన మందిరం లో ప్రవచన కార్యక్రమలో అనేక జైన్ మతస్తులు పాల్గొని భగవాన్ మహావీర్ యొక్క ఉపదేశాని స్రవించారు. ప్రవచన కార్యక్రమం అనంతరం తిరుపతి సకళ జైన సంఘం తరపున మధ్యానం తిరుపతి ఎస్.వి.ఆర్.ఆర్. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం మరియు గోశాల లో గోవుల కు పచ్చగడ్డి వితరణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో జైన్ మూర్తి పూజక్ సంఘం అధ్యక్షులు కుశాల్ జైన్ , స్థానక్ వాసి జైన్ సంఘ్ అధ్యక్షులు జిత్తు జైన్ , జైన్ సంఘం సభ్యులు రాహుల్ జునివాల్ జైన్, మనోజ్ సురానా జైన్ , అనిల్ జైన్ ,మనోజ్ సోన్వాడియా జైన్ తదితరులు పాల్గొన్నారు .

# పి3 విధానాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలి

### యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను (యు ఎఫ్ ఎస్ )ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించాలి

### పి జి ఆర్ ఎస్ లో అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలి - జిల్లా కలెక్టర్ డా, ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.



యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను (యు ఎఫ్ ఎస్), పి 3, పి జి ఆర్ ఎస్ తదితర అంశాలపై పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, మునిసిపల్ కమీషనర్లు, రెవెన్యూ డివిజన్, మండల, తదితర అధికారులతో వర్చువల్ గా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను (యు ఎఫ్ ఎస్ ), పి 3, తదితర అంశాలపై ట్రైని కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యు ఎఫ్ ఎస్) ను జిల్లాలో పూర్తి ఖచ్చితత్వంతో, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు కావడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరుతాయని తెలిపారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే సందర్భంగా కుటుంబ సభ్యుల వివరాలు, ఆదాయ సమాచారం, సామాజిక--ఆర్థిక స్థితిగతులు పూర్తిగా పరిశీలించి నమోదు చేయాలి,డూప్లికేట్ ఎంట్రీలు, తప్పు సమాచారం నమోదు కాకుండా క్రాస్ వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయాలి,ప్రజలకు సర్వే ఉద్దేశ్యం, ప్రయోజనాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి అని సూచించారు. సర్వే ప్రక్రియలో నిర్లక్ష్యం, తప్పుడు నమోదు జరిగితే సంబంధిత సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రభుత్వ విధానాలకు పునాది లాంటిదని, దీన్ని అత్యంత బాధ్యతగా చేపట్టాలని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి3 (పబ్లిక్--ప్రైవేట్--పీపుల్ పార్ట్నర్షిప్) విధానాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో మరింత బలంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు, ప్రజలు కలిసి అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పి3 అమలులో గ్రామ, మండల స్థాయిలో ప్రజల చురుకైన భాగస్వామ్యం ఉండాలి,స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి, పారదర్శకత, బాధ్యతతో పనులు నిర్వహించాలి అని తెలిపారు. పి3 ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా ముందుకు సాగుతాయని, ప్రజల నమ్మకం పెరుగుతుందని పేర్కొంటూ, అందరూ ఆర్డీఓలు, తహసీల్దార్లు ఈ విధానాన్ని ప్రాధాన్యతగా తీసుకొని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పి జి ఆర్ ఎస్) లో వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారశీ చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని, తప్పుడు ఎండార్స్మెంట్ ఇవ్వరాదని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు ప్రతి ఫిర్యాదును గడువులో తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ భరత్ నాయక్, డి పి ఓ, సుశీలా దేవి, డి డి ఓ నారాయణ రెడ్డి, డి ఎం అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్,, డి సి హెచ్ ఎస్ ఆనందమూర్తి, డి ఆర్ డి ఏ పి డి శోభన్ బాబు, ఇరిగేషన్ డి ఈ రాధాకృష్ణ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ జె డి ప్రసాద రావు, ల్యాండ్ అండ్ సర్వే రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అరుణ్ కుమార్, పశుసంవర్ధక శాఖ అధికారి రవికుమార్, ఉద్యానవన శాఖ అధికారి దశరథరామిరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలి

### సిడిపిఓ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరసన.

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.

ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో మే నెల అంతా వేసవి సెలవులు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు పిలుపులో భాగంగా సత్తి వేడు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు సిడిపిఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సత్యవేడు అంగన్వాడీ ప్రాజెక్ట్ యూనియన్ శాంతి మాట్లాడుతూ మే నెలలో ఎండలు తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో ప్రీ స్కూల్ పిల్లలు వడదెబ్బకు గురై అనారోగ్యం పాలవుతుండడంతో తల్లిదండ్రులు పంపడానికి సుముఖత చూపడం లేదన్నారు. బాలింతలు కూడా సెంటర్ కు రాలేక ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు మధ్యాహ్నం సమయంలో సమయంలో ఇంటికి వెళ్లేటప్పుడు ఎండ తీవ్రతను తట్టుకోలేక అనారోగ్య పాలవుతున్నారని తెలిపారు. ఈ ఎండలలో చిన్నారులు రాకపోయినప్పటికీ హాజరు శాతం పెంచాలని ఉన్నత అధికారులు ఒత్తిళ్లు తేవడం పట్ల ఆవేదన వ్యక్తపరిచారు. కావున పిల్లలకు గర్భిణీ బాలింతలకు టేక్ హోమ్ రేషన్ ఇచ్చి అంగన్వాడీలకు మే నెల అంతా సెలవులు ఇచ్చేలా ప్రభుత్వం అధికారిక జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ మాట్లాడుతూ అంగన్వాడీల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తామని చెబుతూ హామీలకే పరిమితమై అమలు చేయడానికి పూనుకోవడం లేదని విమర్శించారు. మే నెలలో




అంగన్వాడీలకు నెల రోజులపాటు తెలంగాణ ప్రభుత్వం సెలవులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం ఎండల తీవ్రతను గుర్తుంచుకొని అంగన్వాడీలకు పని వారాన్ని తగ్గించేలా మే నెల సెలవులను అధికారికంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు జీవనానికి ఉరితాడుగా మారనున్న నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏప్రిల్ ఒకటో తేదీ నుండి దేశవ్యాప్తంగా అమలు చేయడాన్ని సిఐటియు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే కార్మిక సంఘాలు మరియు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అరుణాచలం, సత్యవేడు అంగన్వాడి యూనియన్ కార్యదర్శి నిర్మల, కార్యకర్తలు ఇంద్ర,దివ్య,గౌరి,నందిని,భారతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజా భూమి ప్రతినిధి చంద్రగిరి.

చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని చంద్రగిరి, పాకాల, యర్రావారిపాలెం, చిన్నగొట్టిగళ్ళు, రామచంద్రాపురం మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 16లక్షల 44 వేల రూపాయలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. ఈ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. మా బాధలను అర్థం చేసుకుని సహాయం చేసిన , కూటమి ప్రభుత్వానికి , ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తేలిపిన బాధితులు. తిరుపతి రూరల్ మండలం .పరిధిలోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి, పాకాల, రామచంద్రాపురం, చిన్నగొట్టిగళ్ళ,యర్రావారిపాలెం. మండలాలకు సంబందించిన పలువురికి కూటమి ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 16 లక్షల 44 వేల రూపాయలు మంజూరు చేసింది. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని . సీఎం నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లితే.... తక్షణమే సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు మంజూరు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. వచ్చిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని . బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి, ఎమ్మెల్యే పులివర్తి నాని .కి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## లంకా దినకర్ కి స్వాగతం పలికిన ఎంజీఎం గ్రూప్ ఎండి డాక్టర్ గుడ్లూరు మయూర్

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీ చైర్మన్ క్యాబినెట్ మంత్రి లంకా దినకర్ శ్రీకాళహస్తి దేవాలయ దర్శనానికి విచ్చేసిన సందర్భంలో హోటల్ ఎంజీఎం గ్రాండ్ నందు శ్రీకాళహస్తి ఎంజీఎం గ్రూప్ ఎండీ . డాక్టర్ గుడ్లూరు మయూర్ మరియు వారి తండ్రి గుడ్లూరు మల్లికార్జున్ నాయుడుతో కలిసి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకాళహస్తి దేవాలయంలో పూజలు నిర్వహించి హోటల్ ఎంజీఎం గ్రాండ్ నందు బస చేసి ఆతిథ్యం స్వీకరించారు. ఈ సందర్భంగా 20 సూత్రాల చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ ఎంజీఎం కుటుంబంతో తనకు చిరకాల స్నేహం ఉందని వారు చేసే అనేక సేవా కార్యక్రమాల్లో తను కూడా సలహాలు ఇస్తుంటానని వారితో కలిసి మాట్లాడడానికి శ్రీకాళహస్తికి విచ్చేశానని ఈ సందర్భంలో శ్రీకాళహస్తి దేవాలయంలో పూజలు అనంతరం వారితో రెండు గంటల పైన చర్చించానని, డాక్టర్ గుడ్లూరు మయూర్ అనేక విషయాలు తనకు సూచించారని శ్రీకాళహస్తి ప్రాంత అభివృద్ధికి పారిశ్రామికంగా, ఆధ్యాత్మికంగా, వ్యవసాయపరంగా,విద్యాభివృద్ధికి కేంద్రం బిందువు అవుతుందని స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తో కలిసి మాట్లాడి శ్రీకాళహస్తి అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 20 సూత్రాల కార్యక్రమాల చైర్మన్ లంకా దినకర్ తో పాటు శ్రీకాళహస్తి ఎంజిఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున్ నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పాల్గొన్నారు.



# ఓటర్లు జాబిత "ప్రత్యేక సమగ్ర సర్వే" కోసం జిల్లా స్థాయి కార్యశాల

### కోలా ఆనంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు

**ఓటర్లు జాబితా తప్పుల నవరణలో బీజేపీ కార్యకర్తలు**

**రేపటి నుంచే ప్రతి పోలింగ్ బూత్ వరిధిలో ఓటర్ల జాబితా వరిశీలన**



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

నాయుడుపేటలో శ్రీకాళహస్తి రోడ్డులోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ నందు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తిరుపతి జిల్లా కార్యశాలను అత్యంత వైభవంగా జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఓటరు జాబితా సవరణలో పారదర్శకతను పెంపొందించే దిశగా క్షేత్రస్థాయిలో బీజేపీ కార్యకర్తలను "బీ ఎల్ ఓ.లుగా మరియు బీ ఎల్ ఏ''.లుగా నియమించుకుని అధికారులను సమన్వయం చేసుకుంటూ తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించడంపై నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అలాగే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను కూడా బీజేపీ కార్యకర్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేతలు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మట్టా ప్రసాద్ సన్నారెడ్డి దయాకర్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ , మాజీ పార్లమెంట్ సభ్యులు వరప్రసాద్ , రాష్ట్ర అధికార ప్రతినిధి జల్లి మధుసూదన్ , తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప , జిల్లా ప్రధాన కార్యదర్శిలు బీడి బాలాజీ, కె. నరేష్, మునికృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా మోర్చా అధ్యక్షులు కునాటి నాగరాజు, ప్రజ్ఞాశ్రీ, జీపాలెం తేజోవతి, మండల అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, పూజారి ప్రేమ్ కుమార్ రెడ్డి, వేదం కృష్ణయ్య, బాగీత్ వెంకటేష్, తిరుమలశెట్టి నరేష్, మండల ఇంచార్జీలు కొండేటి గోపాల్, కుప్ప ప్రసాద్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.



## అమరావతి పై కేంద్రం భారీ శుభవార్త, కొత్త చరిత్ర..!!

ప్రజా భూమి ప్రతినిధి అమరావతి.



రాజధాని అమరావతి కేంద్రంగా కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. అమరావతి ఏపీ రాజధాని గా పార్లమెంట్ ఖరారు చేస్తూ రాజముద్ర వేసేందుకు తుది కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు ఏపీ పునర్విభజన చట్టంలో సవరణల దిశగా బిల్లు సిద్దం అయింది. రేపు (బుధవారం) పార్లమెంట్ లో ఈ బిల్లు ప్రవేశ పెట్టనున్నారు. ఆమోదం లాంఛనంగానే కనిపిస్తోంది. దీని ద్వారా అమరావతి శాశ్వత రాజధానిగా అమరావతి నిలిచిపోనుంది. రాజధాని నిర్మాణం వేళ ఈ నిర్ణయం రైతులకు బిగ్ రిలీఫ్ గా మారనుంది. అమరావతి పై కేంద్రం బిగ్ అప్డేట్ ఇచ్చింది. అమరావతి శాశ్వత రాజధానిగా గుర్తించాలని కోరుతూ ఏపీ కేబినెట్.. ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం తీర్మానం చేసాయి. ఆ ప్రతిని కేంద్రానికి పంపారు. దీని పైన చర్చల తరువాత ఈ బిల్లు రేపు జరిగే కేంద్ర కేబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. ఆ వెంటనే లోక్ సభలో కేంద్ర హోం మంత్రి ఏపీ పునర్విభజన చట్టం సవరణ కోసం బిల్లును ప్రతిపాదించనున్నారు. 2014 లో చేసిన ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం పదేళ్లు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా కొనసాగనుంది. ఈ గడువు పూర్తి కావటంతో.. 2024 జూన్ 2వ తేదీ నుంచి ఏపీ రాజధానిగా అమరావతి గుర్తిస్తూ ఈ బిల్లును సభలో ప్రవేశ పెడుతున్నారు. లోక్ సభలో ఆమోదం తరువాత రాజ్యసభలోనూ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించనున్నారు. దీని ద్వారా ఇక అమరావతి ఏపీ శాశ్వత రాజధానిగా రాజముద్ర పడనుంది.ఇక శాశ్వత రాజధానిగా అమరావతి. ఇప్పటికే అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించాలని కోరుతూ ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మూడు రాజధానుల ప్రతిపాదనలతో అమరావతి రైతుల్లో ఆందోళన మొదలైంది. దీంతో.. ప్రభుత్వం రెండో విడత భూ సమీకరణ చేస్తున్న వేళ అమరావతికి చట్టబద్దత కల్పించాలనే డిమాండ్ తెర మీదకు వచ్చింది. దీంతో.. ప్రభుత్వం ఈ దిశగా కేంద్రంతో సంప్రదింపులు చేసింది. కేంద్రం సూచనల మేరకు రాష్ట్రంలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదించారు. కాగా.. అసెంబ్లీ తీర్మాన సమయంలో వైసీపీ గైర్హాజరు అయింది. ఇక.. ఇప్పుడు పార్లమెంట్ లో బిల్లుకు చట్టబద్దత వేళ వైసీపీ హాజరై తమ అభ్యంతరాల ను చెబుతూనే.. బిల్లుకు మద్దతు ఇస్తారని పార్టీ నేతల సమాచారం. అయితే, అమరావతి పై పార్లమెంట్ లో ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ఈ పునర్విభజన చట్టం సవరణ బిల్లుకు ఆమోదం లభించటం లాంఛనమే.

## శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ బ్యాంక్ బడ్జెట్ సమర్పణ మహాజన సభ

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్




శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంకు బడ్జెట్ సమర్పణ నిమిత్తం మహాజన సభ జరిగినది.. సదరు సమావేశం లో చైర్మన్ ఖాదర్ బాషా మాట్లాడుతూ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆశీస్సులతో బ్యాంకు అభివృద్ధి పదంలో పయనిస్తూ, లాభాల బాటలో పరుగులు తీస్తోందని దీనికి సభ్యులు, ఖాతాదారుల సహాయ సహకారములతో సఫలీకృతం అయినదని ఇలాగే మీరు సహాయ సహకారములు కోరుతున్నామని తెలిపారు. ఈ సమావేశం లో వైస్ చైర్మన్ ఎన్ గోవర్ధన్ మరియు పాలకమండలి సభ్యులు మురళి, దొరబాబు, బాబు రెడ్డి, ఆర్ముగం, రాంబాబు, అనిల్ కుమార్, కవిత అలాగే సీఈఓ ధనంజయులు, అకౌంటెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా వీడ్కోలు సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి వరదయ్యపాలెం.





చెన్నావారిపాలెం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ చేసినటువంటి సి. ఉషారాణి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం మండల విద్యాశాఖ అధికారులు సరస్వతి, గున్నయ్య . ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంఇఓ సరస్వతి మాట్లాడుతూ ఉషారాణి పాఠశాలకు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునీశ్వరి ఉపాధ్యాయులు ఋషేంద్ర బాబు, ఎం శశి కుమార్, సుజాత మరియు ఎస్ఎంసి చైర్మన్ జయసుధ ఇతర సభ్యులు గ్రామస్తులు తల్లిదండ్రులు క్లస్టర్ పరిధిలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తిరుపతి, చిత్తూరు





బుధవారం 01 ఏప్రిల్ 2025


# ప్రగతి పథంలో తుడా!! డాలర్స్ దివాకర్ రెడ్డి మార్క్ అభివృద్ధి!!

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



ఆధ్యాత్మిక నగరి తిరుపతి ముఖచిత్రాన్ని మార్చడంలో తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తనదైన ముద్ర వేస్తున్నారు. సుమారు మూడు దశాబ్దాలుగా పరిష్కారం కాని శెట్టిపల్లి భూ సమస్యను అత్యంత చాకచక్యంగా పరిష్కరించి, రైతు కుటుంబాల కళ్లలో ఆనందాన్ని నింపారు. చట్టపరమైన చిక్కులను తొలగించి, రైతులకు తమ భూములపై పూర్తి హక్కులు కల్పించడంలో ఆయన చూపిన చొరవ, ఒక నాయకుడికి ఉండాల్సిన చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక సమస్య పరిష్కారం కాదు, దశాబ్దాల తరబడి నలుగుతున్న ఒక సామాజిక చిక్కుముడిని విప్పిన సాహసోపేత నిర్ణయం.

**పర్యావరణ హితం.. అవిలాల చెరువు పునరుజ్జీవం**

నగర విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు దివాకర్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారు. ఒకప్పుడు నిర్లక్ష్యానికి గురైన అవిలాల చెరువును అద్భుతమైన ఎకో-టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. కేవలం పూడికతీత పనులకే పరిమితం కాకుండా, ఆధునిక వాకింగ్ ట్రాక్స్, సుందరమైన పార్కులు, పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతులను కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా అటు భూగర్భ జల మట్టం పెరగడమే కాకుండా, తిరుపతి ప్రజలకు ఒక అద్భుతమైన "గ్రీన్ లంగ్ స్పేస్" అందుబాటులోకి రానుంది.

**మౌలిక సదుపాయాల విప్లవంబిమాస్టర్ ప్లాన్ రోడ్లు**

నగర ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. జీవో ఆర్ టి నెంబర్. 145, 168 ద్వారా నిధుల సమీకరణ చేస్తూ, రికార్డు స్థాయిలో 80 అడుగుల వెడల్పుతో ప్రధాన రహదారులను పూర్తి చేస్తున్నారు. గతంలో పెండింగ్‌లో ఉన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను జీవో ఎంఎస్ నెంబర్. 210 ప్రకారం నిధులు విడుదల చేయించి, స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యతను పెంచుతున్నారు. దీనివల్ల తిరుపతి నగరం ఒక క్రమబద్ధమైన రీతిలో విస్తరిస్తూ విశ్వనగరంగా ఎదుగుతోంది.

**విలీన గ్రామాల అభివృద్ధి రూ.150 కోట్ల సంక్షేమం**

అభివృద్ధిని కేవలం నగరానికే పరిమితం చేయకుండా, తుడా పరిధిలోని విలీన గ్రామాలకు సైతం విస్తరింపజేశారు. ప్రభుత్వ ఉత్తర్వు జీవో. 42 ప్రకారం సుమారు రూ.150 కోట్లతో పల్లెల్లో డ్రైనేజీ, తాగునీరు, కనీస మౌలిక వసతుల ప్రాజెక్టులను చేపట్టారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు సైతం పట్టణ స్థాయి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఆయన పాలన సాగుతోంది. సామాన్యుడి అవసరాలను గుర్తించి, వాటిని జీవోలుగా మలిచి, అమలు చేయడంలో దివాకర్ రెడ్డి తనదైన వేగాన్ని ప్రదర్శిస్తున్నారు.

**పారదర్శక పాలన - సామాన్యుడికి సొంతింటి కల**

రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శకతను పెంచుతూ అక్రమ లేఅవుట్లకు అడ్డుకట్ట వేశారు. జీవో ఎంఎస్ నెంబర్. 116 నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ, మధ్యతరగతి ప్రజలకు తక్కువ ధరకే ప్లాట్లు అందేలా చర్యలు తీసుకుంటున్నారు. గడిచిన ఏడాది కాలంలోనే రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు జీవోల సాక్షిగా ఆమోదం ముద్ర వేయించి, ప్రతి రూపాయికి జవాబుదారీతనంగా నిలిచారు. జీవో. ఆర్ టి నంబర్. 88 ద్వారా పార్కుల సుందరీకరణ చేపడుతూ తిరుపతిని ఒక స్వచ్ఛమైన గ్రీన్ సిటీగా మార్చడంలో దివాకర్ రెడ్డి చూపుతున్న విజన్ భవిష్యత్తు తరాలకు బలమైన పునాది కానుంది.

# శ్రీసిటీని సందర్శించిన తైవాన్ వ్యాపార ప్రతినిధుల బృందం

### - పెట్టుబడి అవకాశాల పరిశీలన




ప్రజా భూమి ప్రతినిధి తడ.

రాష్ట్రంలో పెట్టుబడి అవకాశాల పరిశీలనలో భాగంగా తైవాన్ దేశానికి చెందిన ఐదుగురు వ్యాపార ప్రతినిధుల బృందం మంగళవారం శ్రీసిటీని సందర్శించింది. తైవాన్ నాన్-వోవెన్ ఫాబ్రిక్స్ ఇండస్ట్రీ అసోసియేషన్ (టిఎన్ఎఫ్ఏ) సంస్థ చైర్మన్ షెల్లీ చియన్ నేతృత్వంలో విచ్చేసిన వారికి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. పారిశ్రామిక పెట్టుబడులకు ప్రధాన గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రత్యేకతలను వివరిస్తూ శ్రీసిటీ అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (బిజినెస్ డెవలప్మెంట్) బోడ్గన్ జార్జ్ సమగ్ర ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీసిటీ వ్యూహాత్మక స్థానం, వివిధ రంగాల పరిశ్రమలు, అత్యుత్తమ సామాజిక మౌలిక సదుపాయాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల పారిశ్రామిక అనుకూల విధానాలను హైలైట్ చేశారు. అంతర్జాతీయ తయారీరంగ పరిశ్రమలకు గమ్యస్థానంగా శ్రీసిటీ ప్రాధాన్యతను విశదీకరించారు. తైవాన్ కు చెందిన రెచి ప్రెసిషన్ సంస్థ శ్రీసిటీలో డైకిన్ తో కలిసి ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని వారి దృష్టికి తెచ్చారు. వీరి పర్యటన చాలా ప్రత్యేకమైనదిగా భావిస్తున్నామని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది శ్రీసిటీ, తైవాన్ మధ్య ఆర్థిక, వ్యాపార భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. శ్రీసిటీ ప్రణాళికాబద్ధ అభివృద్ధి మరియు రాష్ట్ర ప్రభుత్వ ప్రో-యాక్టివ్ దృక్పథాన్ని ప్రశంసించిన షెల్లీ చియన్, శ్రీసిటీ సందర్శన పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఇక్కడ పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థ అద్భుతమని కొనియాడారు. తమ పెట్టుబడులకు శ్రీసిటీ అనువైన కేంద్రంగా భావిస్తున్నామని, పరిశ్రమల ఏర్పాటు కోసం తప్పక పరిశీలిస్తామని తెలిపారు. పర్యటనలో భాగంగా, తైవాన్ ప్రతినిధులు శ్రీసిటీ అధికారులతో పరస్పర చర్చలు జరిపారు. పెట్టుబడి అవకాశాలు, మౌలిక వసతుల విస్తరణ, ఇతర వ్యాపార అంశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. అనంతరం శ్రీసిటీ పరిసరాలను, పారిశ్రామిక కార్యకలాపాలను నేరుగా వీక్షించారు. తైవాన్ బృందంతో పాటు ఇన్వెస్ట్ ఇండియా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి మండలి ప్రతినిధులు పర్యటనలో పాల్గొన్నారు.

# అంగన్వాడీల వేతనాలు పెంచాలి !

**కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచాలి. సిఐటియు!**

ప్రజాభూమి ప్రతినిధి: పిచ్చాటూరు





అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రాజేశ్వరి ,పిచ్చాటూరు ప్రాజెక్టు కార్యదర్శి ఇంద్రాణి ,సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయాల వద్ద రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాలో భాగంగా పిచ్చాటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ధర్నా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాణిశ్రీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు రాజేశ్వరి ఇంద్రాణి నాగరాజు మాట్లాడుతూ 2023 వ సంవత్సరంలో



వైసీపీ హయాంలో 42 రోజులు పాటు సమ్మె చేసిన అంగన్వాడీలకు అప్పట్లో ప్రతిపక్షమైన తెలుగుదేశం మద్దతు పలికి మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల జీతాలు పెంచుతామని హామీలు ఇచ్చి అంగన్వాడీ పోరాటానికి తోడ్పాటును ఇచ్చారని వారు తెలిపారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు కూడా అంగన్వాడీల జీతాలు పెంచుతామని అనేక ఎన్నికల సభల్లో హామీలు ఇచ్చినప్పటికీ అధికారంలోకి వచ్చిన 22 నెలలు అవుతున్నప్పటికీ ఇచ్చిన హామీ ప్రకారంగా వేతనాలు పెంచలేదని విమర్శించారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా జీవో ఇచ్చినప్పటికీ ఇంకా సగం మందికి పదోన్నతి కల్పించాల్సి ఉందని వారు తెలిపారు. గ్రా ద్యూటీ కొరకు జీవో ఇచ్చినప్పటికీ ప్రభుత్వం గైడ్లైన్స్ ను రూపొందించలేదని ,అలాగే మట్టి ఖర్చులు కూడా బడ్జెట్లో నిధులు కేటాయించలేదని తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం కొరకు మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు హామీ ఇస్తున్నారు తప్ప ఆచరణలో అమలుపరచలేదని ఆవేదన చెందారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో మరో రాష్ట్రస్థాయి ఉద్యమాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు కృష్ణవేణి కళ్యాణి ప్రమీల శ్రీదేవి భారతి పూర్ణమ్మ శివ శంకరి విజయ సావిత్రి నాగభూషణమ్మ ,జయసుధా, తదితరులు పాల్గొన్నారు

# తిరుమలలో గవర్నర్ అబ్దుల్ నజీర్ కి స్వాగతం పలికిన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనార్థం భాగ్యనిలయం వద్దకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కి టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి , తుడా ఛైర్మన్,తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ ఆఫీషియో మెంబర్, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి . ఇతర టీటీడీ అధికారులతో కలిసి స్వాగతం పలికారు. గవర్నర్ దర్శనానికి సంబంధించిన ఏర్పాట్లు మరియు భద్రతా ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకుని సమన్వయం చేశారు.

# మండల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వంగా కలిసిన జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ను ఉమ్మడి జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు, నారాయణవనం జడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్ కలెక్టరేట్లో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువ సత్కరించారు. అనంతరం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి నిధులు మంజూరు కోసం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ నారాయణవనం మండల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

# తుడా బోర్డు సమావేశంలో 2026--27 బడ్జెట్‌కు ఆమోదం

### - పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) బోర్డు సమావేశం మంగళవారం సాయంత్రం స్థానిక తుడా కార్యాలయం నందు వర్చువల్ విధానంలో జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ పాల్గొన్నారు. వర్చువల్ గా కంటెంట్ టౌన్ ప్లానింగ్ అడిషనల్ డైరెక్టర్ వరప్రసాద్, ఎమ్ ఏ యూ డి శాఖ సెక్రటరీ గారి ఓ ఎస్ డి వెంకట సుబ్బయ్య, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ సెక్రటరీ శివయ్య పాల్గొన్నారు. సమావేశంలో తుడా 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కేటాయింపులను సమగ్రంగా పరిశీలించి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపారు. పట్టణ మౌలిక వసతుల బలోపేతానికి ప్రాధాన్యతనిస్తూ బడ్జెట్‌ను వినియోగించాలనే దిశగా నిర్ణయాలు తీసుకున్నారు.

శెట్టిపల్లి టౌన్‌షిప్ అభివృద్ధి:

శెట్టిపల్లి ప్రాంతాన్ని ఆధునిక నివాస సముదాయంగా అభివృద్ధి చేయడానికి అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు, రహదారులు, డ్రైనేజ్, తాగునీటి సరఫరా వంటి అంశాలకు ఆమోదం తెలిపారు.

అవుట్‌సోర్సింగ్ సిబ్బంది పొడిగింపు:

తుడా పరిధిలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి మరో ఏడాది పాటు ఒప్పందాన్ని పొడిగించాలని నిర్ణయించారు.

అవిలాల చెరువు ట్యాంక్ బండ్ అభివృద్ధి:

అవిలాల చెరువు కట్టను ఆధునిక ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేసి, పర్యాటక ఆకర్షణగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలను ఆమోదించారు.

పట్టణ అభివృద్ధి కార్యక్రమాలు:



తిరుపతి నగరంలో రహదారుల విస్తరణ, పారిశుధ్యం, పార్కులు, పచ్చదనం, డ్రైనేజ్ వ్యవస్థ మెరుగుదల వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ, తుడా ద్వారా చేపట్టబడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే విధంగా ఉండాలని సూచించారు. ఆమోదం పొందిన పనులను సమయపాలనతో, నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధిలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవహారం అత్యంత కీలకమని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. వైస్ చైర్మన్ మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావు మాట్లాడుతూ, అన్ని అభివృద్ధి పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తూ, నిర్దిష్ట గడువులోగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, జిల్లా రిజిస్ట్రార్ శ్రీరామ్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, తుడా ఎస్ ఈ కె. రవీంద్రయ్య, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూ సేకరణ అధికారి సుజన, హార్టికల్చర్ అధికారి మాలతీ, ఏ ఏ ఓ సుగుణ, ప్లానింగ్ అధికారులు, మరియు తుడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొట్టంబేడు మండలం పూడి ఎస్టీ కాలనీ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలి!

**గిరిజనుల డీకేట్ పట్టా భూమి 2.79 ఎకరాలు అగ్రవర్ణాలు కబ్జా నుండి ప్రతిఘటించిన ఏపీ గిరిజన సంఘంబి కెవిపిఎస్**

**కబ్జాకు గురైన గిరిజన భూములో టెంకాయ చెట్లు నాటించి ఎస్టీలకు అండగా నిలబడిన దళితబి గిరిజన సంఘాలు**

**రేపు శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలకు పిలుపు**

**ఏపీ గిరిజన సంఘం, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం, కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం.**

ప్రజా భూమి ప్రతినిధి: తొట్టంబేడు




శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం పూడి రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెం. 150/3 లో 60 సెంట్లు 2023లో రెవెన్యూబి పోలీసులు సమక్షంలో సర్వే చేసి గిరిజనులకు స్వాధీనపరిచినప్పటికీ ఆ భూములోకి రానీయకుండా దౌర్జన్యంగా పంట సాగు చేసుకుంటున్నా అగ్రవర్ణాల పెత్తందారులను ప్రతిఘటిస్తూ.. మంగళవారం నాడు ఏపీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్, ఏకలవ్య ఎరుకల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టేటి ప్రసాద్, కెవిపిఎస్ నాయకులు గంధం మణి, అంగేరి పుల్లయ్య, రమణయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గిరిజనులకు అండగా నిలబడి.. వారి భూముల్లోకి ప్రవేశించి టెంకాయ చెట్లు నాటి "ప్రతిఘటన కార్యక్రమం" చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి హరినాథ్ కెవిపిఎస్ మండల నాయకులు గంధం మణి మాట్లాడుతూ.. తొట్టంబేడు మండలం పూడి ఎస్టీ కాలనీ భూములను కబ్జా చేసిన పెత్తందారులపై చర్యలు తీసుకొని గిరిజన భూములను వారికే స్వాధీన పరచాలని జిల్లా సంబంధిత ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. గిరిజనులకు 1987 సంవత్సరంలో గిరిజన తెగకు చెందిన ఎరుకలబి యానాది కులాలకు 30 మందికి డీకేటి పట్టాలు ఆనాటి పాలక ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇచ్చిందని తెలిపారు. అదే పూడి గ్రామంలో నివాసి అయినా కంపా రాజమ్మ తండ్రి గంగయ్య పేరుతో 2.ఎకరాలు 78సెంట్లు ఇవ్వడం జరిగింది. ఆ తర్వాత 1996సం. లో చనిపోయినది. అనంతరం ఆమె రెండవ కుమారుడు అయిన కంపా గోపాల్ ఆ భూమి లోనే 70సం. రాలుగా స్వాధీనం లో పెట్టుకొని.. వరి బిమినుములు వంటి పంటలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అయితే అదే గ్రామానికి చెందిన పముజుల నరసింహులు నాయుడు, పముజుల మాధవుల నాయుడు, జి. రత్నయ్య నాయుడు కలసి గిరిజన భూములు అయిన పూడి గ్రామం రెవెన్యూ లెక్క దాఖలా ప్రకారం సర్వే నంబర్..150/6లో 0.10 సెంట్లు,150/3లో 0.45 సెంట్లు,150/8లో 0.01 సెంట్లు, 149/4 లో 0.16 సెంట్లు, 149/8 లో 0.20 సెంట్లు, 150/12 లో 0.17 సెంట్లు, 150/11 లో 0.08 సెంట్లు, 150/5గా లో 0.04 సెంట్లు, 143/11దీ లో 0.72 సెంట్లు, 149/2జ లో 0.58 సెంట్లు, 148/1ఇ లో 0.28 సెంట్లు మొత్తం విస్తీర్ణం 2 ఎకరాల 70 సెంట్లు భూమి పైన స్థానిక గ్రామస్తులు అయిన అగ్రవర్ణాలు పెత్తందారులు పై భూమి పైన కన్ను పడి.. వారికి ప్రభుత్వం ద్వారా ఎటువంటి భూమి పట్టా పాస్ బుక్కులు లేనప్పటికీ, రెవెన్యూ ఆన్లైన్ రికార్డు 1బి లో గిరిజన కులాలకు చెందిన పూర్వీకులు పేరుతో ఉన్నప్పటికీ ప్రస్తుతం వారి కుటుంబ వారసులు పేరుతో రెవిన్యూ రికార్డులో మార్చకుండా.. గిరిజన భూములు కబ్జా చేసిన గ్రామ పెత్తందారులు తమరే పై భూముల్లో వంద సంవత్సరాలుగా వ్యవసాయ సాగులో ఉన్నామని.. గిరిజనులు స్థానికులు కాదని, చనిపోయిన వారికి వారసులు ఎవరు లేరని కాబట్టి పై పట్టా పాస్ బుక్కులు రద్దుపరిచి.. రెవెన్యూ రికార్డులో సాగుదారులుగా మమ్మలను చేర్చాలని కబ్జాదారులే దరఖాస్తు పిటిషన్ వేసి గిరిజనులను కోర్టుల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురి చేయడం దారుణమని అన్నారు. కాబట్టి పూడి ఎస్టి కాలనీ గిరిజనులకి అండగా ఏపీ గిరిజన సంఘం కెవిపిఎస్ ఏకలవ్య ఎరుకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిఘటన కార్యక్రమం ద్వారా కబ్జాకు గురైన భూముల్లో దిగి టెంకాయ చెట్లను నాటి గిరిజనులకు తమ భూములను స్వాధీనం చేయడం జరిగిందని, జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపించి పూడి ఎస్టీ కాలనీ గిరిజనుల భూములను సర్వే చేసి వారి భూములను వారికే స్వాధీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూడా తీసుకువెళ్తామని న్యాయం జరగని పక్షంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ కార్యాలయం వద్ద దళిత, గిరిజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో దశల వారి పోరాటానికి దిగుతామని హెచ్చరించారు.

# ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల, తిరుపతి నందు ఈ శనివారం జాబ్ మేళా

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 04-04-2026 తేదీన అనగా శనివారం నాడు ఉదయం 8 గంటల నుంచి తిరుపతిలి లోని ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించబడును. ఈ జాబ్ మేళాలో స్కేలెన్ వర్క్స్ పీపుల్ సొల్యూషన్స్ కంపెనీ వారు చెన్నై లేదా బెంగళూరు లేదా అనంతపురం నందు దాదాపు 300 పైగా ఉద్యోగ అవకాశాలు ఈ జాబ్ మేళాలో కల్పించబడును కావున ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి తెలియజేశారు. ఇందులో భాగంగా పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ లేదా ఐటిఐ లేదా డిప్లమా లేదా ఏదైనా డిగ్రీలో ఉత్తీర్ణత అయిన యువతి యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆర్ లోకనాథం జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి తెలియజేశారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు క్రింద తెలుపబడిన రిజిస్ట్రేషన్ లింక్ లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవలెను మరిన్ని వివరాలకు క్రింద తెలుపబడిన మొబైల్ నెంబర్లను సంప్రదించగలరు. రిజిస్ట్రేషన్ కోసం చివరి తేదీ 08-04-2026. మరియు స్పాట్ రిజిస్ట్రేషన్ కూడా కలదు. ఇతర వివరములు కొరకు సంప్రదించండి:o917993024898 , 9988853335.(కాల్ సెంటర్) గమనిక: జాబ్ మేళాకు( ఇంటర్వ్యూలకు) హాజరయ్యా యువతి యువకులు పైన ఇచ్చిన రిజిస్ట్రేషన్ లింకులో బిల్డ్ యువర్ రెస్యూమ్ పైన క్లిక్ చేసి ఆధార్ ఓటిపి తో రిజిస్ట్రేషన్ చేసుకొని మరియు సిటిజెన్ లాగిన్ ద్వారా మీ ప్రొఫైల్ లాగిన్ అయ్యి ప్రస్తుతం జరిగే జాబ్ మేళా పైన క్లిక్ చేసి అన్ని కంపెనీలకు అప్లై చేసుకుని అడ్మిట్ కార్డుతో ఇంటర్వ్యూలకు హాజరవ్వ వలెను.

# కళత్తూరు యంపీపీ పాఠశాలకు వంట సామాగ్రి వితరణ

### జనసేన పార్టీ సత్యవేడు నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షుడు పీ సురేష్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం కెవీబీపురం మండల పరిధిలోని కళత్తూరు గతంలో రాయలచెరువు ముప్పుకు గురైవడం వల్ల స్కూల్ మిడ్ డే మిల్స్ సామాగ్రిని నష్టం పోవడం జరిగింది.మిడ్ డే సిబ్బంది కేవీబీపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు వి థామస్ దృష్టికి తీసుకురావడం జరిగింది, థామస్ సత్యవేడు నియోజకవర్గ ఐటి వింగ్ అధ్యక్షులు పన్నూరు సురేష్ కి చెప్పగా సామాగ్రికి కావలసిన ఆర్థిక సహాయం,మండల అధ్యక్షులు థామస్ ద్వారా స్కూల్ స్టాఫ్ కి సిబ్బంది కి అందించడం జరిగింది మరియు జనసైనికులు బాల సానిటేజర్, డిస్ వాస్ స్కూల్ విద్యార్థులు మరియు టీచర్స్ అందించారు. ఈ కార్యక్రమం లో జనసైనికులు సందీప్, కొమ్మ సతీష్ వి రాజేష్ వి విజయ్ విజయ్ కుమార్ పాపయ్య సిద్దు స్వామివేలు,రాజబాబు,వరయ్య,స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



# రేణిగుంట గంగమ్మ గుడి చైర్మన్, సోలా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.

యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలి: సీనియర్ నాయకులు. అన్నారు, రేణిగుంట పట్టణంలోని గంగమ్మ గుడి ప్రాంగణం మంగళవారం ఉత్సాహభరిత వాతావరణంతో కళకళలాడింది. గంగమ్మ గుడి చైర్మన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు సోలా మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టి భక్తులకు విస్తృతంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. జన్మదిన వేడుకలకు విశేషంగా తరలివచ్చిన అభిమానులు మల్లికార్జున్ రెడ్డిని పూలమాలలతో సత్కరించి, దృశ్యాలతో సన్మానించారు. పలువురు ఆయనతో కలసి ఫోటోలు దిగుతూ తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ, గంగమ్మ గుడి జాతర నిర్వహణలో ఆయన కీలక పాత్ర పోషిస్తున్నారని, రాజకీయ అనుభవంతో ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ప్రజల సమస్యలను, తనదైన శైలిలో పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని , పలువురు నాయకులు అభినందించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, "సేవా భావం, నిబద్ధత, ప్రజల పట్ల కట్టుబాటు కలిగిన సోలా మల్లికార్జున్ రెడ్డి వంటి నాయకులను యువత ఆదర్శంగా తీసుకోవాలి" అని పిలుపునిచ్చారు. సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలతో ప్రజల మన్ననలు పొందుతున్న ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, మాజీ సర్పంచ్ జ్యోతి నారాయణ, చిన్నారెడ్డి, వి ఆర్ రావణాన్, ఎంజీ రెడ్డి,మునీర్, మిత్రబృందం సదాశివరెడ్డి, పుష్ప నాదం, అంబికాపతి యాదవ్ ,కన్నా రెడ్డి,రవి, పూల భాస్కర్, , మైనార్టీ నాయకులు నవాబ్, అఫ్రోజ్, కిరణ్,యువకులు, మహిళలు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# అయ్యా కలెక్టర్ గారు ఒక్కసారి ప్రభుత్వ ఆస్తుల పై దృష్టి సారించండి

- శిథిలావస్థకు చేరుతున్న ప్రభుత్వ ఆస్తులు -సచివాలయాలకు వేలకు వేలు ఇంటి అద్దెలు
- అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి- కోట్ల రూపాయలు ప్రభుత్వానికి గండి
- అధికారులకు తెలిసినా కూడా తెలియనట్టు వ్యవహరిస్తున్నారు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట లో ఉన్న ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర వసతి గృహం (నెంబర్1) గత కొన్ని సంవత్సరాలు గా ఖాళీగా ఉండడంతో అక్కడ అసాంఘిక కార్యకలాపాలు ఎక్కువ జరుగుతున్నాయని చుట్టుపక్క ప్రజలు వాపోతున్నారు. కోట్లు విలువ చేసే ప్రభుత్వ ఆస్తులు పట్టణంలో ఉన్నప్పటికీ సచివాలయాల కార్యకలాపాలు అద్దె భవనాలలో వేలకు వేలు అద్దెలు చెల్లిస్తూ కార్యకలాపాలు నిర్వహించడం ఏమిటని ప్రజలు అంటున్నారు. ఇలా ఖాళీగా ఉన్న భవనాలను వాటికి లక్ష 2 లక్షల ఖర్చు పెట్టి మరమ్మతులు చేయిస్తే సచివాలయాలు ఇక్కడ పెడితే ప్రజలకు అనుకూలంగా ఉంటుందని వారు కోరుతున్నారు. ఎక్స్చేంజి పొలిటిషన్ లేక ఇదివరకు అద్దె భవనాలలో విధులు నిర్వహిస్తున్న ఎక్స్చేంజ్ పోలీసులకు ఇప్పుడు మినీ సెక్రటేరియ ట్ కార్యాలయంలో ఒక గదిను ఏర్పాటు చేశారు. అలాకాకుండా ఇక్కడ ఎక్స్చేంజ్ పోలీస్ స్టేషన్ ఇందులో పెడితే అసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా ఉంటాయని ప్రజలు అంటున్నారు. లేదా సచివాలయాలు ఈ గదులలో ఏర్పాటు చేస్తే రెండు సచివాలయాలు ఏర్పాటు చేయొచ్చని వారు అంటున్నారు. ఇవన్నీ అధికారులకు తెలిసినా కూడా ప్రభుత్వ ఆస్తులు ఉన్నప్పటికీ వాటిపై మక్కువ చూపించకపోవడానికి కారణమేమిటిని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఇలాంటి భవనాలను ప్రభుత్వ కార్యకలాపాలకు ఏదో ఒక దానికి ఉపయోగిస్తే అవి పాడుబడకుం డా ఉంటాయని వారంటున్నారు. అలాగే ఇటీవల కాలంలో పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కడప రోడ్డులో నూతనంగా నిర్వహించిన సర్వజన ఆస్పత్రికి తరలించడంతో ఇక్కడున్న గదులన్నీ వృధాగా ఉన్నాయని, ఈ ఆసుపత్రిని ఏదో ఒక కార్యాలయానికి ఇస్తే చాలా బాగుంటుందని ప్రజలంటున్నారు. ఇప్పటికే పిచ్చి మొక్కలు పెరిగాయని అవి గదులు అలానే వదిలేస్తే విషపురుగులు చేరుకునే ప్రమాదం కూడా ఉందని వారు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ ఆస్తులను మన గడలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు. ఇవన్నీ అధికారులు చూసినా కానీ చూడనట్లు వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని ప్రజలంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించి ఖాళీగా ఉన్న భవనాలను ఏదో ఒక కార్యాలయాలకు అప్పచెప్పితే బాగుంటుందని వారు అంటున్నారు. అధికారులు వచ్చి పాత హాస్టల్ గదులను పరిశీలించి వెళ్లారు తప్ప ఇంతవరకు వాటిపై చర్యలు తీసుకోలేదని స్థానికులు అంటున్నారు.

## అన్నమయ్య జిల్లాలో గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజభూమి :కంభంవారిపల్లి

అన్నమయ్య జిల్లా కేవిపల్లి మండలం గ్యారంపల్లి గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (బాలురు)లో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ విషయాన్ని గురుకుల విద్యాలయ జిల్లా, గురుకుల ప్రవేశ పరీక్ష సమన్వయకర్త డా. ఎం.రామకృష్ణంజనేయులు ప్రకటించారు. ప్రకటన ప్రకారం, 5వ తరగతిలోని అన్ని సీట్లకు, అలాగే 6వ, 7వ, 8వ తరగతుల్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీ కోసం విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ గురుకుల జూనియర్ కళాశాలలో గణితం--భౌతిక శాస్త్రం--రసాయన శాస్త్రం (60 సీట్లు), జీవశాస్త్రం (40 సీట్లు), వాణిజ్య శాస్త్రం (30 సీట్లు) గ్రూపులలో ప్రవేశాల కోసం కూడా దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆసక్తి గల విద్యార్థులు ూజూతీఅశ్రీ 7 వ తేదీ వరకు పొడిగించబడిన కారణంగా, ఆ లోపు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని అధికారులు సూచించారు. దరఖాస్తు చేసిన విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్షను ఏప్రిల్ 24వ తేదీ, 2026న నిర్వహించనున్నట్లు తెలిపారు. గురుకుల పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో బోధన జరగడంతో పాటు ఉన్నత ప్రమాణాల విద్య అందించబడుతోందని, విద్యార్థులకు పౌష్టికాహారం మరియు వసతి సదుపాయాలు పూర్తిగా ఉచితంగా కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరిన్ని వివరాలకు 8712625051, 8712625076 నంబర్లను సంప్రదించాలని సూచించారు. అలాగే పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు గురుకుల జూనియర్ కళాశాలలకు, ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు గురుకుల డిగ్రీ కళాశాలలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## పీలేరులో విషాదం..... అనారోగ్య కారణాలతో నరసాపూర్ క్రిందపడి వృద్ధురాలు దుర్మరణం



ప్రజభూమి :పీలేరు పట్టణం చిత్తూర్ రోడ్డులోని రైల్వే గేట్ సమీపంలో మంగళవారం ఉదయం విషాద ఘటన చోటుచేసుకుంది. ఉదయం సుమారు 6:30 గంటల సమయంలో నరసాపూర్ ఎక్స్ప్రెస్ రైలు కిందపడి ఓ వృద్ధురాలు దుర్మరణం చెందింది. ఈ ఘటనను చూసిన స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. రైలు ఢీకొనడంతో మృతదేహం సుమారు వంద మీటర్ల దూరం వరకు ఈడ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతురాలిని పీలేరు పట్టణం చెన్నారెడ్డి కాలనీకి చెందిన గుండ్లూరు మనోహరమ్మ(65), రామచంద్ర గా గుర్తించారు. ఘటన గురించి తెలుసుకున్న కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం అందించారు. ఆమె పెద్ద కొడుకు టైలర్ వేణు మాట్లాడుతూ తన తల్లి గత ఆరు నెలలుగా రొమ్ము క్యాన్సర్, మానసిక జబ్బులతో బాధపడుతోందని తెలిపారు. ఆమెకు తిరుపతిలోని రుయా ఆసుపత్రిలో చికిత్స అందించే వాళ్ళమన్నారు. ఆమె అప్పుడప్పుడు ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి మళ్ళీ వచ్చేదని, తనకున్న అనారోగ్య సమస్యల కారణంగా తరచూ డిప్రెషన్ కు గురయ్యేదని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆమె ఈరోజు వేకువ జామున ఇంటి నుంచి వెళ్ళిందని, మళ్ళీ తిరిగి వచ్చేస్తుందని భావించామన్నారు

## ఐపీఎల్ బెట్టింగ్‌పై ఏర్పేడు సీఐ శ్రీకాంత్ రెడ్డి. హెచ్చరిక



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు. ( ఐపీఎల్ )బెట్టింగ్‌పై ఏర్పేడు సిఐ శ్రీకాంత్ రెడ్డి. అప్రమత్తంగా ఉండవలసిందిగా హెచ్చరిక చేశారు. (2026). (ఐపీఎల్ )సీజన్ 2026. సమయంలో బెట్టింగ్ యాప్‌లు ఉపయోగించవద్దు అని పోలీసులు హెచ్చరిక ఇవి చాలా ప్రమాదకరమైనవి మరియు అలవాటు పడేలా చేస్తాయి. చాలా మంది డబ్బు కోల్పోయి మోసపోతున్నారు. పోలీసులు చెబుతున్న ముఖ్య విషయాలు సోషల్ మీడియా (టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, వాట్సాప్) ద్వారా బెట్టింగ్ లింకులు పంపి మోసం చేస్తున్నారు "100% గెలుపు", "" వంటి మాటలు మోసం చేసే ట్రిక్స్ మాత్రమే కొంతమంది ఇన్‌ఫ్లూయెన్సర్లు కూడా ప్రచారం చేస్తున్నారు. చట్టపరంగా భారత్‌లో ఎక్కువ రాష్ట్రాల్లో బెట్టింగ్ చట్ట విరుద్ధం. పట్టుబడితే కేసు నమోదు అవుతుంది. జరిమానా లేదా జైలు శిక్ష కూడా ఉండొచ్చు జాగ్రత్తగా ఉండాలి.

ప్రమాదాలు: 1.డబ్బు నష్టం 2.మానసిక ఒత్తిడి 3.వ్యక్తిగత డేటా దొంగతనం 4.మోసాలు, ఫ్రాడ్‌లు

మీరు చేయాల్సింది : (ఐపీఎల్)ను ఎంటర్టైన్‌మెంట్ కోసం మాత్రమే చూడండి. బెట్టింగ్ యాప్‌లు, లింకులు వాడకండి. అనుమానాస్పద మెసేజ్‌లు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి. (ఐపీఎల్) బెట్టింగ్ ప్రమాదకరం, చట్ట విరుద్ధం. పోలీసుల హెచ్చరికను సీరియస్‌గా తీసుకుని దూరంగా ఉండండి. బెట్టింగ్‌పై సమాచారం ఇచ్చిన యెడల వారి వివరాలు గోప్యంగా ఉంచబడును బెట్టింగ్ జరుగుతున్న సమాచారం తెలిసినచో మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని సిఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

# ఇంటి పన్ను రశీదులు వెంటనే అందజేయాలి

### - జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి



ప్రజాభూమి, వేంపల్లె

మండలం లోని ఇడుపులపాయ గ్రామ పంచాయతీ పరిధిలోని వీరన్నగట్టుపల్లె, మారుతి నగర్, మల్లేలమ్మ పల్లి గ్రామాల ప్రజలకు ఇంటి పన్ను రశీదులను వెంటనే అందజేయాలని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకుడు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆ గ్రామస్తులతో కలిసి ఎంపీడీవో కుళాయమ్మకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ, ఇడుపులపాయ పంచాయతీ కార్యదర్శి ఇంటి పన్నుల విషయమై అడుగుగా మార్చి 31తేదీ చివరి రోజు కాబట్టి ఆన్లైన్ లో పన్నులు చెల్లించాలని ఆ విషయం వారి సెల్‌ఫోన్ లకు మెసేజ్ వస్తుందని, ఆ మెసేజ్ చూసుకుని ఆన్లైన్లో పన్నులు చెల్లించాలని తెలిపిందని చలపతి అన్నారు. అయితే గ్రామాల్లో రైతులు, కూలీలు, నిరక్షరాస్యులు అధికంగా ఉన్న నేపథ్యంలో ముందస్తు సమాచారం ఇవ్వకుండా చివరి రోజున మాత్రమే తెలియజేయడం సరికాదని చలపతి అభిప్రాయపడ్డారు. ఈ సమస్యలను ఎంపీడీవో దృష్టికి వినతిపత్రం ద్వారా తీసుకెళ్లినట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో కుళాయమ్మ మాట్లాడుతూ ఇంటి పన్నుల చెల్లింపులకు గడువు ఇంకా ఉందని, మండలంలోని పలు పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లు దాదాపుగా పూర్తయ్యాయని తెలిపారు. ఎక్కడైనా పెండింగ్‌లో ఉన్న పన్నుల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు.

# అనాథ మృతదేహానికి అంతిమ సంస్కారాలు

## -మానవత్వానికి నిదర్శనంగా అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్




ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజంలో మానవత్వం ఇంకా బ్రతికే ఉందని మరోసారి నిరూపిస్తూ, అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఓ అనాథ వ్యక్తికి గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. మస్తాన్ వలి (50) అనే వ్యక్తి ఎడమ కాలు తీవ్రంగా దెబ్బతిన్న కారణంగా రోడ్లపై ఉంటూ బిక్షం ఎత్తుకుని జీవనం సాగించేవాడు. ఇటీవల ఆయన హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి, వన్‌టౌన్ సి.ఐ., హిందూపురం జామియా మసీదు కమిటీ సభ్యుల మద్దతుతో పాటు సిబ్బంది కేశవ్, మహేష్ సహాయంతో మస్తాన్ వలికి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు ఎం.డి.ఎస్ అమన్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని పేర్కొన్నారు. మతం, కులం అనే భేదాలు లేకుండా మానవత్వమే మా ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యమని, వసుధైక కుటుంబకం అనే భావంతో ప్రతి మనిషిని మా కుటుంబ సభ్యుడిగా భావిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కడైనా అనాథ మృతదేహాలు ఉన్నా వెంటనే అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్‌కు సమాచారం అందించాలని, వారు బాధ్యతగా అంత్యక్రియలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు ఎం.డి.ఎస్ అమన్, కోశాధికారి అర్షాద్, ట్రస్ట్ ప్రతినిధులు సాదిక్, ముబారక్, ఖాజీ సాబ్ నూర్ మొహమ్మద్, సుల్తాన్, రిహాన్, ఫయాజ్, అంబులెన్స్ డ్రైవర్ తోసిఫ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ఆలస్యం- బాయికాట్ చేసిన ఎస్సీ ఎస్టీ నాయకులు




ప్రజభూమి :కలకడ.పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమానికి అధికారులు ఆలస్యంగా రావడంతో ఎస్సీ, ఎస్టీ నాయకులు సమావేశాన్ని బాయికాట్ చేసినట్లు జిల్లా విసిటింగ్ అండ్ మానర్స్ రింగ్ జిల్లా సభ్యులు పాలకుంట శ్రీనివాసులు తెలిపారు. స్థానిక తహసిల్దార్ మహేశ్వరి బాయి సమావేశాన్ని నిర్వహించేటప్పుడు ఎవరికి సమావేశ వివరాలు తెలపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. సమావేశానికి సమయపాలన పాటించకుండా ఆలస్యంగా వస్తూ ఎస్సీ ఎస్టీ నాయకులు సమావేశం కోసం నిరీక్షించే నిరీక్షించి వెనుగరగవలసిన పరిస్థితి ఏర్పడుతున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నెల పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించే సమావేశానికి 16 మంది అధికారులు రావలసి ఉండగా ఏ ఒక్కరు కూడా రాకుండా ఎస్సీ ఎస్టీలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై ఎస్సీ కమిషనర్ జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమావేశం బహిష్కరించిన వారిలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు వంగిమల్ల హరినాథ, దళిత సంఘాల నాయకులు కటారి గంగాధర్, వి .వెంకటరమణ పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో సర్పంచులదే ప్రధాన పాత్ర

### - సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం



ప్రజా భూమి ప్రతినిధి నారాయణవనం

గ్రామాభివృద్ధిలో సర్పంచుల ప్రధాన పాత్ర అని సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. నారాయణవనం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం నారాయణవనం మేజర్ పంచాయతీ సర్పంచ్ శారద గణేషన్ సన్మాన సభ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రధాన పాత్ర వహించేది గ్రామ సర్పంచ్ అని తెలిపారు. పంచాయతీలో ప్రథమ పౌరుడిగా అతను తమ బాధ్యతను నిర్వహిస్తూ గ్రామాన్ని అభివృద్ధి చేయడం ఎంతో గర్వమన్నారు. సర్పంచ్ శారద గణేషన్ నారాయణవనం మేజర్ పంచాయతీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఇలాంటి వ్యక్తులను మనకు సర్పంచ్ గా ఎన్నుకోవడం మన బాధ్యత అన్నారు. అనంతరం గజ మాలవేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు, నారాయణవరం మండల జడ్పిటిసి సుమన్ కుమార్ సర్పంచ్ శారద గణేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమాన్ని సందర్శించిన తెలంగాణ గవర్నర్





ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం తెలంగాణ గవర్నర్ దంపతులు రామచంద్రపురం మండలంలోని శ్రీ బ్రహ్మశ్రీ గురూజీ ఆశ్రమాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. తిరుపతి జిల్లా రామచంద్రాపురం మండలం సి .రామాపురం దగ్గర ఉన్న శ్రీ బ్రహ్మశ్రీ గురుజి ఆశ్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల దంపతులు సందర్శించారు. ఆశ్రమంలో ఉన్నశ్రీ లక్ష్మీనారాయణ మందిరం, జైన్ మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ బ్రహ్మశ్రీ గురుజి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి వచ్చిన తెలంగాణ గవర్నర్ దంపతులకు ఆశ్రమ నిర్వాహకులు సాదర స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు.

## తిరుపతి జిల్లా సహకార శాఖ సిబ్బందికి శిక్షణ తరగతులు




ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

తిరుపతి జిల్లా సహకార శాఖా సిబ్బంది కి తిరుపతి లోని యూత్ హాస్టల్ తిరుపతి జిల్లా సహకార శాఖ సిబ్బందికి మంగళవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా సహకార శాఖ అధికారి ఎస్.వి. నాగవర్ధన, జిల్లా సహకార ఆడిట్ అధికారి బ్రహ్మానంద రెడ్డి , సహకార శాఖ డివిజనల్ ఆఫీసర్ సురేష్ హాజరై నాగభూషణం సబ్-డివిజనల్ ఆఫీసర్ వారు ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఏ. ఝాన్సీ ఉద్యోగులకు శిక్షణ అందించారు. శిక్షణలో భాగంగా సెక్షన్ 71 మరియు రూల్ 52, ఎగ్జిక్యూషన్ అఫ్ డిక్రెస్ ననుసరించి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార విద్యాధికారి కె. సుధాకర్ ఈ కార్యక్రమమునకు సహాయ సహకారులు అందించిన సహకార అధికారులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ హాజరైన సహకార శాఖ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ వారి వందన సమర్పణ తో విజయవంతంగా ముగిసింది



## రిజిస్టర్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి ప్రజభూమి :పీలేరు



శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం రిజిస్టర్ పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి అని నేడు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో యూనివర్సిటీ మెయిన్ గేట్ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల.అమృత్ తేజ, తిరుపతి జిల్లా అధ్యక్షులు శివ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "రాజ్యాంగ విలువలను కాలరాస్తూ, అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న రిజిస్టర్ ను వెంటనే సస్పెండ్ చేసి అరెస్ట్ చేయాలి. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతాం" అని హెచ్చరించారు.

# ప్రజాభూమి

జనరల్

బుధవారం, ఏప్రిల్ 01, 2026 **12**


## జిల్లాలో మాతా శిశు మరణాలను అరికట్టండి.!

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో
జిల్లాలో మాతా శిశు మరణాలు సంభవించకుండా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యాధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో మాతా శిశు మరణాలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించి ముగ్గురు తల్లుల మరణాలపై శస్త్ర చికిత్సలు చేసిన డాక్టర్లు, బాధితుల బంధువులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ తల్లి జన్మనిస్తూ మరణించరాదని, అలాగే ఏ బిడ్డ జన్మిస్తూ మరణించరాదని స్పష్టం చేశారు. ఎలమర్రు గ్రామానికి చెందిన కొల్లూరు స్వరూప రాణికి గుడివాడ ప్రాంతీయ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స ద్వారా ప్రసవం అయ్యాక, ఆమెను అక్కడి డాక్టర్లు విజయవాడ సర్వజన ఆసుపత్రికి తీసుకుపోవాలని సూచించినప్పటికీ 108 అత్యవసర వాహన సిబ్బంది అలా తీసుకొని పోకుండా మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు.

ఆ విధంగా ఎందుకు చేశారని కలెక్టర్ ప్రశ్నించగా 108 అత్యవసర వాహనం ఇన్చార్జి స్టీఫెన్ మాట్లాడుతూ వారి నిబంధనల ప్రకారం దగ్గర ఉన్న మచిలీపట్నం సర్వజన ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందని



వివరించారు.దీంతో జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ సరైన డాక్టర్లు, మందులు, పరికరాలు అందుబాటులో ఉండే ఆసుపత్రికి తీసుకొని వెళ్లే విధంగా రాబోయే రోజుల్లో ఇటువంటి సంఘట నలు పునరావృతం కాకుండా ఉండేందుకు ప్రభుత్వానికి ఈ విషయమై సమగ్ర నివేదిక సిద్ధం చేసి పంపాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి కి సూచించారు. మిగిలిన రెండు కేసులు ఒకటి పెద్ద అవుటుపల్లికి చెందినది కాగా రెండవది మచిలీ ప ట్నం నగరంలోని బాలాజీ నగర్ కు చెందినదని, ఈ రెండు కేసులు హై రిస్క్ తో కూడిన వ ని పిల్లల్ని కనకూడదు, గర్భం దాల్చకూడదు అని చెప్పినప్పటికీ వారు గర్భం ధరించడం వలన సమస్య ఏర్పడిందని డిఎంహెచ్ఓ కలెక్టర్ కి వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందిస్తూ ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇందుకోసం మహిళలు, వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ చేసి గర్భం దాల్చకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గర్భిణీ స్త్రీలకు శస్త్ర చికిత్సలు చేశాక ప్రసవానంతరం తల్లి బిడ్డ సురక్షితంగా ఉండాలని, ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు జరగ కుండా అన్ని జాగ్రత్త చర్యలు పాటించాలని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ సమావేశంలో డిఎం హెచ్వో డాక్టర్ యుగంధర్, డి ఐ ఓ డాక్టర్ ప్రేమ్ చంద్, జి జి హెచ్ పర్యవేక్షకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్లు స్వరాజ్యలక్ష్మి, అనురాధ, శ్రీనివాసు, జ్ఞాన కుమారి, స్వచ్ఛంద సభ్యులు సుశీల, ఏఎన్ఎంలు, ఆశా అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## జిల్లా పరిషత్ సీఈఓ గా అరుణ



మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో
కృష్ణాజిల్లా పరిషత్ నూతన సీఈఓ గా కృష్ణాజిల్లా పంచాయతీ అధికారిగా పనిచేసిన జే అరుణ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. నూతన సీఈఓ కి జిల్లా పరిషత్ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ తనకు అప్పజెప్పిన బాధ్యతలను అందరిని కలుపుకుని సమర్థవంతంగా నిర్వహించడానికి కృషి చేస్తానని తెలిపారు.

## జిల్లాలో జీఎస్టీ వసూళ్లు సక్రమంగా నిర్వహించండి

### జిల్లా కలెక్టర్ డీకే బాలాజి



మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో
జిల్లాలో వస్తు సేవల పన్నులు (జీఎస్టీ) సక్రమంగా వసూలు అయ్యే విధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్లోని తన చాంబర్లో వాణిజ్య పన్నుల వసూళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వసూలు అవుతున్న జీఎస్టీ పన్నుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జీఎస్టీ ఎగవేతకు అడ్డుకట్ట వేయా లని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో జరిగే ఆస్తులు, భూముల క్రయవిక్రయాలకు సంబంధించిన వివరాలను వాణిజ్య పన్నుల శాఖ అధికారులకు అందజేస్తున్నారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. పన్నుల వసూళ్లు పూర్తిస్థాయిలో జరి గేలా చర్యలు తీసుకోవాలని, జీఎస్టీ ఆదాయాన్ని పెంచడానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో వాణిజ్య పన్నుల శాఖ సంయుక్త కమిషనర్ జి కల్పన, డిప్యూటీ కమిషనర్ సోనియా తార, సహాయ కమిషనర్లు సౌమ్య, జగదీష్, రాజకుమార్, జెడ్పి డిప్యూటీ సిఈఓ డాక్టర్ ఆనంద్ కుమార్, జిల్లా రిజిస్ట్రార్ గోపాలకృష్ణ, గనులు భూగర్భ వనరులు శాఖ ఏడి కొండారెడ్డి, మచిలీపట్నం నగర కమిషనర్ బాపిరాజు, ఆడిట్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన జడ్పీ సీఈవో



మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో
జిల్లా పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న జే.అరుణ కు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గా రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.ఈ సందర్భంగా మంగళవారం నూతన సీఈవో కలెక్టర్ ఛాంబర్ నందు కలెక్టర్ డీకే బాలాజీని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

## జల జీవన్ మిషన్ బిల్లులు చెల్లించాలని కాంట్రాక్టర్లు రిలే నిరాహార దీక్షలు




ప్రజాభూమి ప్రతినిధి
విజయవాడ
దాదాపు 1000 కోట్లు బిల్లులు చెల్లించాలినవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరారు నమస్తే శ్రీ తేజ న్యూస్, విజ య వాడ రాష్ట్రంలోని ఆర్డబ్ల్యూఎస్ పనులకు సంబంధించి పెండింగ్లో ఉన్న సుమారు 1000 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలని నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి. శ్రీనివాస ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మార్చి 31లోపు ఈ బకాయిలు చెల్లించకపోతే వందలాది కాంట్రాక్టు కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గొల్లపూడి లోని గ్రామీణ నీటి సరఫరా పారిశుద్ధ్య శాఖ ప్రధాన కార్యాలయం ఎదుట నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ మంగళవారం రిలే నిరాహార దీక్ష చేపట్టింది. రాష్ట్రం నలుమూలల నుంచి విశేష సంఖ్యలో కాంట్రాక్టర్లు ఈ దీక్షలో పాల్గొన్నారు. బకాయి బిల్లులు చెల్లించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ ధర్నాను ఉద్దేశించి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస ప్రసాద్ తో పాటు పలువురు కాంట్రాక్టర్లు మాట్లాడారు ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధుల్లో 80 నుంచి 85 శాతం కేవలం కార్పొరేట్ కంపెనీలకే వెళ్తున్నాయని, మిగిలిన స్వల్ప మొత్తాన్ని పర్సంటేజీ పద్ధతిలో 750 మంది ఎంఎస్ఎంఈ కాంట్రాక్టర్లకు పంచుతున్నారని వారు విమర్శించారు. దీనివల్ల జీఎస్టీలు కట్టడానికే నిధులు సరిపోతున్నాయని, క్షేత్రస్థాయిలో పనులు చేసే చిన్న కాంట్రాక్టర్లకు ఎలాంటి ప్రయోజనం కలగడం లేదని పేర్కొన్నారు.ముఖ్యంగా 'ఫస్ట్ ఇన్ ఫస్ట్ అవుట్' యఫ్.ఐ.యఫ్.ఓ) పద్ధతిని అమలు చేస్తూ, సీనియారిటీ ప్రకారం నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్పొరేట్ సంస్థలకు, ఎంఎస్ఎంఈలకు మధ్య వివక్ష చూపడం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రావడమే కాకుండా, గత 30 ఏళ్లుగా ఈ రంగాన్నే నమ్ముకున్న వారి ఉనికి ప్రశ్నార్థకమవుతోందని హెచ్చరించారు.

జలజీవన్ మిషన్ వంటి ప్రతిష్టాత్మక పథకాలను అప్పులు చేసి మరీ ముందుకు తీసుకెళ్తున్నామని, ప్రభుత్వం స్పందించి తమను బ్యాంక్ కరప్ట్ కాకుండా కాపాడాలని కాంట్రాక్టర్లు విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నవ్యాంధ్ర ఆర్డబ్ల్యూఎస్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.రామలింగరాజు, గౌరవాధ్యక్షులు పివి బాలరామరాజు, ఉపాధ్యక్షులు వి రవికుమార్ రెడ్డి, కె. మధు కుమార్, ఎల్ వెంకట్రావు, కోశాధికారి కె. బాలకృష్ణ, కార్యదర్శులు బి శేషగిరిరావు, ఎన్. వి.ఆర్. కె. రాజు, కె. వి. వి. సత్యనారాయణరెడ్డి, ఆదిలక్ష్మి, సహా నలుమూలల నుండి వందలాది మంది కాంట్రాక్టర్లు విచ్చేశారు.

## నందిగామ లో వారం రోజులు మాసం విక్రయాలు బంద్

ప్రజాభూమి నందిగామ :
చందాపురం గ్రామం లో డయేరియా ప్రబలుతున్న దృష్ట్యా మున్సిపాలిటీ నిర్ణయం.నందిగామ పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని హోటల్స్, చికెన్ షాపుల్లో కర్రి పాయింట్స్ లో కూడా మాంసం నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కోడి,మేక, గొర్రె , చేపలు విక్రయాలు చేయరాదని ఈనెల 30 నుంచి ఏప్రిల్ ఎనిమిదోవ తేది వరకు ఈ నిషేధ ఆజ్ఞలు అమలులో ఉంటాయన్న మున్సిపల్ కమీషనర్ లోవరాజు తెలిపారు.


నోటీసు

## మిషన్ మోడల్ మైండ్స్ కార్యక్రమంలో అద్భుత ప్రతిభ

### పుట్లూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు మిషన్ మోడల్ మైండ్స్ కార్యక్రమంలోరాష్ట్ర స్థాయి శిక్షణకు ఎంపిక

ప్రజాభూమి, పుట్లూరు
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మిషన్ మోడల్ మైండ్స్" కార్యక్రమంలో భాగంగా పుట్లూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి శిక్షణకు ఎంపిక కావడం గర్వకారణం. ఎంపికైన వివరాలు: ఎంపీసీ విభాగం: 4గురు విద్యార్థులు (నంద్యాల జిల్లా, జూపాడు బంగ్లా సెంటర్)బైపీసీ విభాగం: 4గురు విద్యార్థులు (చిత్తూరు జిల్లా, శాంతిపురం సెంటర్)ఐఐటీ, నీట్ మరియు ఈఏపీసెట్ వంటి పోటీ పరీక్షల కోసం 30 రోజుల పాటు ఉచిత రెసిడెన్షియల్ కోచింగ్ పొందనున్న ఈ విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపినప్రిన్సిపాల్ ఓబుల్ రెడ్డి,పాఠశాల కమిటీ ఛైర్మన్ నారాయణ స్వామి మరియు మండల విద్యాధికారులు శ్రీదేవి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులూ.. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని ఎంఈఓ శ్రీదేవి విద్యార్థులకు ఆకాంక్షించారు




## క్షతగాత్రులైన సిబ్బందిని పరామర్శించిన జిల్లా ఎస్పీ

### ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తాం

### జిల్లా ఎస్పీవీ విద్యాసాగర్ నాయుడు

మచిలీపట్నం ప్రజాభూమి జిల్లా బ్యూరో
చల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న బాణసంచా పేలుడు ఘటనలో గాయపడిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు పరామర్శించారు. ఘటనకు సంబంధించిన వివరాలను స్వయంగా పరిశీలించి, ప్రమాదానికి దారి తీసిన కారణాలను తెలుసుకున్నారు.ఇటీవల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా విక్రయిదారులు, తయారీదారులు అనధికారికంగా నిల్వ ఉంచిన బాణసంచా పదార్థాలను సీజ్ చేసి, కోర్టు ఉత్తర్వుల మేరకు డిస్పోస్ చేసే క్రమంలో చల్లపల్లి పోలీస్ స్టేషన్ వెనుక వైపు గల గది నుండి బాణసంచాను వాహనంలోనికి ఎక్కించే క్రమంలో వాహనంలో అట్ట పెట్టి అడుగుభాగం ఒక్కసారిగా ఓపెన్ కావడంతో అందులో ఉన్న బాణసంచా కిందపడి పేలడంతో ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో అక్కడ విధుల్లో ఉన్న ఎస్సై దుర్గ ఆంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ తేజ, కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజు సహా ఇతర సిబ్బంది గాయపడ్డారు.ఈ ఘటన విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని, పరిస్థితులను సమీక్షించారు. ప్రమాదానికి కారణాలపై సవివరంగా విచారణ జరిపి, అక్కడ ఉన్న అధికారులతో మాట్లాడి సమాచారం సేకరించారు.అనంతరం గాయపడిన సిబ్బందికి చల్లపల్లిలో ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ఎన్నారైఆసుపత్రికి తరలించారు. ఎన్నారై ఆసుపత్రి వెళ్లి అక్కడ చికిత్స పొందుతున్న సిబ్బందిని ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి.అశోక్ కుమార్ ఎస్పీ గాయపడిన సిబ్బందిని పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు.సిబ్బందిని మినిస్టర్ కొల్లు రవీంద్ర ఇన్చార్జి మినిస్టర్ వాసంశెట్టి సుభాష్ పరామర్శించి వారి ఆరోగ్య సిద్ధిపతులగు వచ్చి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సహకారం కోసం డిఎంహెచ్వో వారిని ఆస్పత్రికి పంపడం జరిగింది.సిబ్బంది కుటుంబ సభ్యులతో మాట్లాడి, "మీకు అండగా మేమున్నాం, దిగులు పడవద్దు. మెరుగైన వైద్యం అందించడం పోలీస్ శాఖ బాధ్యత" అని భరోసా ఇచ్చారు.అలాగే వైద్యం అందిస్తున్న డాక్టర్లతో మాట్లాడి గాయాల తీవ్రత, ఆరోగ్య పరిస్థితిపై వివరాలు తెలుసుకుని, అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. సిబ్బంది యొక్క కుటుంబ సభ్యులకు సహకారం అందించడానికి ఒక ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని పోలీస్ స్టేషన్లలో సీజ్ చేసిన ప్రమాదకర పదార్థాల నిల్వ, తరలింపు విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.





## మనిషి మనుగడకు నీరు ప్రాణాధారం

### ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు

మచిలీపట్నం ప్రజా భూమి ప్రతినిధి
మనిషి మనుగడకు నీరు ప్రాణాధారం అని, ఆరోగ్యవంతమైన జీవనం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛమైన, సురక్షిత తాగునీటిని వినియోగించడం అత్యంత అవసరమని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ళ నారాయణరావు పేర్కొన్నారు. స్వచ్ఛమైన నీరు తాగడం ద్వారా అనేక రోగాల నుంచి దూరంగా ఉండవచ్చని ఆయన సూచించారు.* మచిలీపట్నం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్వో తాగునీటి ప్లాంటును ఆయన ప్రారంభించారు. మండుతున్న ఎండల్లో దాహార్తితో అలమటించే ప్రయాణికులకు రోజుకు సుమారు 1000 లీటర్ల సురక్షిత తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్లాంట్ను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని కొనియాడారు.వెలుగు ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు ఆధ్వర్యంలో గత పదేళ్లుగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం సమాజానికి ఆదర్శమని అన్నారు. ఈ ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు అమెరికాలో నివసిస్తున్న రాడవరపు నాగేశ్వరావు అందించిన సహకారం ఉదారతకు ప్రతీకగా నిలుస్తుందని కొనకళ్ళ అభిప్రాయపడ్డారు.

ప్లాంట్ నిర్వహణ కోసం ఐదు సంవత్సరాలపాటు సంస్థతో ఒప్పందం కుదుర్చుకొని, సంబంధిత ప్రతినిధులకు ఆయన చేతుల మీదుగా చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు చందమామ బాబు మాట్లాడుతూ, నగరంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కొరతను దృష్టిలో ఉంచుకుని, అవసరమైన చోట్ల ఇలాంటి ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసేందుకు కృషి కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విశేషంగా సహకరించిన కంచనపల్లి కృష్ణమోహన రావు దంపతులను ప్రజా రవాణా శాఖ తరపున కొనకళ్ళ నారాయణరావు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ టి. పెద్దిరాజు, ఫౌండేషన్ కార్యదర్శి కంచనపల్లి కృష్ణమోహన్ రావు, ఉపాధ్యక్షులు రేపల్లె వసంతరావు, పి. హరి రామకృష్ణ, కే. విజయ్, వేణు కుమార్, జి. రమాదేవి, ఉద్యోగులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

### -మేళాపురంలో పౌర హక్కుల దినోత్సవం



ప్రజాభూమి,
హిందూపురం టౌన్
ప్రజలందరూ చట్టాలపై కనీస అవగాహన పెంచుకోవాలని డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ సూచించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని మేళాపురం ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్యలపై అధికారులు కాలనీ వాసులతో ముఖాముఖి చర్చించారు. అలాగే రెవెన్యూ, పోలీసు తదితర చట్టాల గురించి తెలియజేశారు. భారత రాజ్యాంగం ప్రజలకు కల్పించిన ప్రాథమిక హక్కుల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, అన్యాయం జరిగిన వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. పౌరుల హక్కులు, బాధ్యతలు, ప్రభుత్వ సేవలను ఎలా పొందాలి, వివిధ విభాగాలను ఎలా సంప్రదించాలి అనే అంశాలపై వివరంగా చర్చించారు. ప్రత్యేకంగా సామాన్య ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై చట్టపరమైన పరిష్కార మార్గాలను అధికారులు వివరించారు. అవసరమైన పత్రాలు, ఫిర్యాదు విధానం, ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే విధానాలపై మార్గదర్శనం ఇచ్చారు. కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ధనుంజయ తో పాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## కోమటికుంట్లలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని కోమటికుంట్ల గ్రామంలో సోమవారం రాత్రి ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు సోమవారం రాత్రి 8.45 సమయంలో కోమటికుంట్ల గ్రామం లో స్థలము విషయంలో ఉన్న పాత కక్షలు మనసులో పెట్టుకొని పొట్టి పార్టీ నాగార్జున(మాదిగ),తోల్ల రాజు(మాదిగ), చిల్లు లక్ష్మీదేవి(గొల్ల),చిల్లు రాజు(గొల్ల) అనువారు ఒకవైపు శ్రీనివాసులు(బోయ) దుబాయ్ శీను, కుళ్లాయప్ప, కుళ్లాయప్ప భార్య లక్ష్మీదేవి, శ్రీనివాసులు భార్య మనీ, శ్రీనివా సులు చెల్లెలు లక్ష్మీదేవి అనువారు ఒకవైపు రెండు వర్గాలుగా ఏర్పడి ఇరువురు కట్టెలు మరియు రాడ్లతో, కొడవళ్ళతో కొట్టుకున్నారనీ ఇరువర్గాల వారు ఇవ్వబడిన ఫిర్యాదుల మేరకు గాను మంగళవారం ఇరు వర్గాలపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సురేంద్రబాబు తెలిపారు.


Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1219.cell:9502116677.

# జిల్లాలో 16 లక్షలపై చిలుకు ఓటర్ల నమోదు

## రాజకీయ పార్టీలతో డిఆర్వో సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి-కాకినాడ

జిల్లాలో నేటి వరకు 16,49,181 మంది ఓటర్లుగా నమోదు అయ్యారని డీఆర్వో తిప్పే నాయక్ తెలిపారు.మంగళవారం కాకినాడ కలెక్టరేట్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం జిల్లా రెవెన్యూ అధికారి డా.టి.తిప్పేనాయక్ అధ్యక్షతన జరిగింది. ఎన్నికల కమీషన్ సూచనల మేరకు జిల్లాలో చేపడుతున్న ఓటరు జాబితా కార్యక్రమాలు, పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, కొత్త పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదన, ఫారం-6, 7, 8 పరిష్కారం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్-సర్) వంటి అంశాలను వివరించారు. ఈ కార్యక్రమాలు జిల్లాల్లో సజావుగా సాగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారాన్ని అందించాలని ఈ సందర్భంగా డీఆర్వో తిప్పే నాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటివరకు 07 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని 1640 పోలింగ్ కేంద్రాల్లో నేటి వరకు 16,49,181 మంది ఓటర్లుగా నమోదైయ్యారన్నారు. ఓటర్ల జాబితాలోని పేర్ల చేర్పులు, మార్పులు, తొలగింపు, కొత్తగా ఓటు నమోదు వంటి అంశాలపై 2026 జనవరి 01 నుంచి మార్చి 30వ తేదీ వరకు ఫారం -6, 7, 8 లకు సంబంధించి 1219 క్లైములు వచ్చాయన్నారు. వీటన్నింటినీ నిర్దిష్ట గడువులోపు పరిష్కారించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఓటర్ల సౌలభ్యాన్ని పరిగణలోకి తీసుకుని పునర్వవస్థీకరణ, కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. పోలింగ్ నిర్వహణకు అనువుగాలేని కేంద్రాలను అనువైన మరో భవనంలోకి మార్పుకు ప్రతిపాదిస్తామన్నారు.



జిల్లాలో ప్రస్తుతం 1640 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని... హేతుబద్ధీకరణ ప్రకారం జిల్లాలో అదనంగా మరో 185 కొత్త పోలింగ్ కేంద్రాలు రానున్నాయని డీఆర్వో తెలిపారు. ప్రతి పోలింగ్ బూత్ లోను ఓటర్ల సంఖ్య గరిష్టంగా 1150గా తీసుకుని కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు ఆయన వివరించారు. జిల్లాల్లో త్వరలో స్పెషల్ ఇంటెన్సీ రివిజన్ - సర్ ప్రక్రియ ప్రారంభం కానున్నదని ఈ ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలని ఆయన కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పార్టీలకు సంబంధించిన బూత్ లెవెల్ ఏజెంట్లను తప్పనిసరిగా నియమించుకోవాలన్నారు. ఇందుకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి ఎన్నికల కమీషన్ నిర్ధేశించిన బిఎల్ఏ-2 ఫారమ్ లో వివరాల తెలియజేయాలని ఆయన సూచించారు. సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు గదుల సాయిబాబా (టిడిపి), రావూరి వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్ సీపీ), అడబాల సత్యన్నారాయణ (జనసేన); చోడిశెట్టి రమేష్ బాబు(భాజపా), సబ్బారపు అప్పారావు (బిఎస్పి); పోలిశెట్టి శ్రీనివాసు (ఐ.ఎన్.సీ); కరణం ప్రసాద రావు (సీపీఎం); కె.కృష్ణమోహన్(ఆప్), కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో 64 యోగిని చిత్రాల ప్రదర్శన అద్భుతః

- మంత్రి కందుల దుర్గేష్
- "ఏకా - ది వన్" జాతీయ స్థాయి సంచార చిత్ర ప్రదర్శనపై మంత్రి కందుల దుర్గేష్ ప్రశంసలు

ప్రజా భూమి ప్రతినిధి-విజయవాడ

విజయవాడ ఎంజీ రోడ్డులోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో (చుక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియం) ఏర్పాటు చేసిన "ఏకా - ది వన్" జాతీయ స్థాయి సంచార చిత్ర ప్రదర్శనను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం సందర్శించారు. ప్రముఖ కళాకారిణి డాక్టర్ బీనా ఉన్నికృష్ణన్ రూపొందించిన 64 యోగిని చిత్రాలను ఆయన ఆసక్తిగా తిలకించి వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రదర్శనలో ప్రధాన ఆకర్షణగా నిలిచిన 'వారాహి' యోగిని చిత్రపటాన్ని మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వాహనం పేరు కూడా 'వారాహి' కావడంతో, ఈ చిత్రపటం పట్ల సహజంగానే అందరిలో



ఆసక్తి నెలకొందన్నారు. "వారాహి అమ్మవారు భయాన్ని, పరధ్యానాన్ని ఛేదించే ఒక గొప్ప రక్షక శక్తి. ఆమె అచంచలమైన ధైర్యానికి, స్పష్టతకు నిదర్శనమన్నారు. "లక్ష్య సాధనలో వారాహి చూపించే ఏకాగ్రత, ప్రతికూలతలను ఎదుర్కొనే తీరును ఈ చిత్రంలో అత్యద్భుతంగా ఆవిష్కరించారని కొనియాడారు. అదే విధంగా మిగితా కళాఖండాలపై మంత్రి దుర్గేష్ ప్రశంసలు కురిపించారు. భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని, తంత్ర విద్యలోని లోతును నేటి తరానికి పరిచయం చేసేలా ఈ ప్రదర్శన ఉందని మంత్రి కొనియాడారు. ప్రపంచంలోనే ఒకే కళాకారిణి 64 మంది యోగినీలను పూర్తిస్థాయి సమకాలీన చిత్రాలుగా రూపొందించడం ఇదే మొదటిసారి



అని ఆయన అన్నారు.. ప్రతి యోగిని స్వరూపం ఒక విశిష్టమైన స్త్రీ శక్తికి ప్రతిరూపమని, సమాజంలోని చెడును కడిగివేసే సందేశం ఈ చిత్రాల్లో ఉందని పేర్కొన్నారు. కళారంగంలో లింగ వివక్ష లేని సమాజం కోసం, వెనుకబడిన కళాకారుల సాధికారత కోసం కృషి చేస్తున్న డాక్టర్ బీనా ఉన్నికృష్ణన్‌ను మంత్రి దుర్గేష్ అభినందించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక సృజనాత్మక సమితి చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఈ చిత్రాల విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ఆమెను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. లోక కళ్యాణార్థం సమాజంలో కుళ్ళను కడిగి వేయడం, సమస్యలు, చెడును అధిగమించడం తదితర ఉద్దేశ్యంతో మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రదర్శనను ప్రతి ఒక్కరూ తప్పక సందర్శించాలని మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ప్రాచీన ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని నేటి సామాజిక సంభాషణ లోకి తీసుకువచ్చే ఒక సమకాలీన కళాత్మక వివరణగా మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. ఈ సందర్భంగా యోగిని కాళీ, వారాహి, గంగ, కామాక్షి, మహేశ్వరీ, మాతంగి, జాంబవతి, విరాజ, గౌరీ, వరుణి, యమున, నర్మద, తార, చండి, కాత్యాయనీ, మహాలక్ష్మి తదితర అన్ని చిత్రాలను ఆసక్తిగా తిలకించారు.. శక్తి స్వరూపిణీ పాత్రలు పోషించే తీరును ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ గుర్తు చేసుకున్నారు. ఈ సంచార ప్రదర్శన 16 రాష్ట్రాల్లో, 81 రోజుల పాటు, 10 వేల కిలోమీటర్ల మేర సాగుతుందని కళాకారిణి ఉన్ని కృష్ణన్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ ఈ ప్రదర్శన జరుగుతున్న 15వ రాష్ట్రమన్నారు. మంత్రి కందుల దుర్గేష్ ఈ ప్రదర్శనకు వచ్చి తన విలువైన సందేశాన్ని ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర సాంస్కృతిక, సృజనాత్మక సమితి చైర్ పర్సన్ పాల్గొన్నారు.

## నిర్వాసితుల పట్ల అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడాలి



ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

పోలవరం నిర్వాసితుల పట్ల అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వీడాలనీ, రీవాల్యుయేషన్ చేసుకున్న వారికి పెరిగిన పరిహారాన్ని జమ చేయట్లేదని, పాత అమౌంట్ తో పాటు పెరిగిన అమౌంట్ ని కలిపి చెల్లించాలని, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రం రేకపల్లిలోని బొప్పెన భీమయ్య భవనం వద్ద పూనెం. ప్రదీప్ కుమార్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ మంగళవారం సమావేశం నిర్వహించారు. ?ఈ సమావేశంలో సున్నం రాజులు మాట్లాడుతూ వి ఆర్ పురం, చింత రేగుపల్లి, పంచాయితీల ప్రజలు ఇళ్ల ఎలివేషన్ (నిర్మాణ విలువ) పడుతున్న తరుణంలో, గతంలో రీవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి పాత పరిహారంతో పాటు, ప్రస్తుతం పెరిగిన అంచనాల ప్రకారం పెరిగిన మొత్తాన్ని కలిపి అమౌంట్ నేరుగా నిర్వాసితుల ఖాతాల్లో జమ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యం తెలుస్తుందని, తక్షణమే నిర్వాసితుడి ఖాతాలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ప్రభుత్వం, అధికారులు స్పందించి తక్షణమే పెరిగిన పరిహారం అందించకపోతే, నిర్వాసితులందరినీ ఏకం చేసి ఐటీడీఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు సోయం చిన్నబాబు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సత్తిబాబు, కారం సుందరయ్య, వడ్లది రమేష్, పులి బుజ్జి మండల నాయకులు పూనెం ప్రదీప్ కుమార్, కొండారెడ్డి, కారం సత్తిబాబు, సున్నం రంగమ్మ, గొర్రె రాజు తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహణ

## సర్పంచులకు ఘన సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ రోజు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ కుండా అన్నపూర్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి జెడ్‌పీటీసీ సభ్యులు బోణం సాయిబాబా, ఎంపీటీసీ సభ్యులు, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సమావేశ ప్రారంభంలో పేద కుటుంబాలకు అండగా నిలవడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన 'మార్గదర్శుల' సేవలను ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్ ప్రశంసించారు. వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, వివిధ అభివృద్ధి



కార్యక్రమాల పురోగతి వంటి కీలక అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.

ప్రతి శాఖ అధికారి తమ తమ విభాగాల పనితీరును, ప్రగతిని వివరంగా వెల్లడించారు. ఇదే సందర్భంగా గ్రామ సర్పంచుల పదవీకాలం ముగియుచున్న నేపథ్యంలో, తమ పదవీకాలంలో గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, స్థానిక సమస్యల పరిష్కారంలో విశేష సేవలందించిన సర్పంచులను గుర్తిస్తూ ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వారికి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జెడ్‌పీటీసీ సభ్యులు బోణం సాయిబాబా, ఎంపీడీవో బి.కె.ఎస్.ఎస్. వెంకట రామన్, తహశీల్దార్ ఆర్.డి. రామచంద్రమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో పి.వి.ఆర్.కె. రాజు, మండల పరిషత్ పరిపాలనాధికారి వి. రామస్వరూప్ పాల్గొన్నారు. అలాగే మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు కూడా హాజరయ్యారు. సమావేశం సాఫీగా, నిర్మాణాత్మకంగా కొనసాగి, మండల అభివృద్ధికి దోహదపడే నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

# రైతుల మేలుకోసం మార్కెట్ కమిటీలు కృషి చేయాలి

- సమర్థవంతమైన నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లుగా బాధ్యతలు స్వీకరించడం సంతోషకరం.
- అన్నదాతల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుంది.
- కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల ప్రమాణస్వీకారంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.

రైతుల మేలు కోసం వ్యవసాయ మార్కెట్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని, రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. రావులపాలెం కేంద్రంలోని పార్టీ కార్యాలయం నుంచి కూటమి నాయకులతో కలిసి ర్యాలీగా బయలుదేరిన ఎమ్మెల్యే, జనసేన ఇంచార్జి బండారు శ్రీనివాస్‌తో కలిసి కళా వెంకట్రావు విగ్రహానికి పూల మాల వేసి అనంతరం ఎం.కె.ఆర్ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార



కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర బీసీ కోఆపరేషన్ చైర్మన్ రెడ్డి అనంతకుమారి తదితరులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా రంజక పాలన అందిస్తున్నాయని అన్నారు. ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. సమర్థవంతమైన నాయకులను మార్కెట్ కమిటీ పదవుల్లో నియమించడం శుభపరిణామమని పేర్కొన్నారు. వానపల్లి గ్రామానికి చెందిన పల్లి మంగాదేవి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడం ఆనందకరమని, ఆమె కుటుంబం గ్రామ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. అలాగే వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కంఠంశెట్టి శ్రీనివాసరావు పార్టీకి దీర్ఘకాలంగా సేవలు అందించిన నాయకుడని అభినందించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, సేంద్రీయ వ్యవసాయం, బిందు సేద్యం, గిట్టుబాటు ధరలు, ధాన్యం కొనుగోళ్లు వంటి అంశాల్లో కీలక మార్పులు తీసుకువస్తున్నామని తెలిపారు. వ్యవసాయ వృద్ధి రేటును 15 శాతానికి పెంచే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అరటి, కొబ్బరి పంటల ఉప ఉత్పత్తులపై పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, దేవరపల్లిలో బనానా ఇంక్యూబేషన్ సెంటర్ కోసం రెండు ఎకరాలు కేటాయించినట్లు వెల్లడించారు. రైతుల సంక్షేమం కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద రోగులకు వాకర్స్ క్లబ్ పాలకొల్లు మందుల పంపిణీ

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ముగ్గురు పేద రోగులకు 20 వేల రూపాయల విలువైన మందులను వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు సభ్యులతో కలిసి మంగళవారం అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షుడు మానెం బసవరాజు సలాది రామచంద్రరావు, ధనాని శ్రీరామమూర్తి,కోశాధికారి పోతుల ఉమా శంకర్ రావు,సభ్యులు కటారి నాగేంద్ర కుమార్, చామా శ్రీనివాసరావు మరియు వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు. పాలకొల్లు మండలం పెదమామిడిపల్లి గ్రామానికి చెందిన గూడపాటి అనంత లక్ష్మి, పాలకొల్లు పట్టణానికి చెందిన రావూరి శ్రీనివాస్, అంబేద్కర్ కోనసీమ జిల్లా బట్టెలంక కు చెందిన తోలేటి రామాంజనేయులు లకు మందులు అందించారు.

## "బట్టు పండు కుటుంబానికి అండగా జనసేన పార్టీ"

### -5 లక్షల ఉద్యమి ప్రమాద బీమా అందచేత

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



గతేడాది రోడ్డు ప్రమాదంలో మరణించిన జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ నిస్వార్థ జనసైనికుడు, రాష్ట్ర చేనేత వికాస విభాగం దివంగత ప్రధాన కార్యదర్శి బట్టు నాగ పుల్లేశ్వర రావు (పండు) కుటుంబానికి జనసేన పార్టీ భరోసాగా నిలిచింది. పార్టీ అధినేత, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మక నిర్ణయంతో ఏర్పాటు చేసిన ప్రమాద బీమా 5 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును ప్రభుత్వ విప్ మరియు శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్ర సాద్, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కే కే చేతుల మీదుగా వారి కుటుంబానికి అందచే యడం జరిగింది. ఈ సందర్భంగా హరి ప్రసాద్ "బట్టు పండు" పార్టీకి అందించిన సేవలను గుర్తు చేసుకుని, వారి కుటుంబాన్ని ఆప్యాయంగా పలకరించి, వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హ్యాండీ క్రాఫ్ట్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్, సీనియర్ నాయకులు, సాధక్ లింగోలు పండు పాల్గొన్నారు.

## ఏపీ డబ్ల్యూజేఎఫ్ ఏపీ బి జె ఎసభ్యులను సన్మానించిన మాజీ ఎంపీ చింత అనురాధ

ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం



డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ మరియు ఏపీబీజేఏ కార్యవర్గానికి అమలాపురం ఎంపి చింతా అనురాధ అభినందనలు తెలిపారు. ఏపీ డబ్ల్యు జే ఎఫ్, ఏపీ బి జె ఏ జిల్లా మహాసభ విజయవంతమైన సందర్బంగా తమకు సహకరించిన మాజీ ఎంపి చింతా అను రాధకు కృతజ్ఞతలు తెలిపేందుకు మొగల మూరులో జర్నలిస్ట్ నేతలు కలసిన సందర్బంగా వారిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జర్న లిస్టుల సంక్షేమానికి తాను కృషి చేస్తానని జర్నలిస్టుల సమస్యలపై పోరాటమన్నారు. ఈ కార్య క్రమంలో ఈపిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు మట్టపర్తి శ్రీనివాస్. ఏపీ బీజేఏ అధ్యక్షులు కడలి రాజు, వాతాడ బాబులు, కడలి సూరిబాబు, ప్రధాన కార్యదర్శి పరమట బీమా మహేష్,దిడ్ల మోహన్, దంగేటి శ్రీనివాసరావు, అద్దంకి భాస్కర్ అక్రిడేషన్ కమిటీ సభ్యులు సమయ మంతుల హరి పాల్గొన్నారు.

## సవరపాలెంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం నియోజక వర్గం అమలాపురం రూరల్ మండలం సవరపాలెం గ్రామంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పలు అభివృద్ధి పనులను అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు మంగళవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్ప నే ద్వేయంగా సుమారు 79.54 లక్షలు రూపాయల వ్యయం తో నిర్మించన భవనాలను ఆయన ప్రజలకు అంకితం చేశారు. ముందుగా జల్ జీవన్ (జే జే యం) నిధులు 26.80 లక్షల రూపాయలతో నిర్మించిన 20 కే ఎల్ ఓంహెచ్ ఎస్ ఆర్ వాటరు ట్యాంకులు ఎమ్మెల్యే ప్రారంభించారు గ్రామంలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీటిని అందించాలనే సంకల్పంతో ఈ ట్యాంకు నిర్మాణాన్ని పూర్తి చేసినట్టు ఆయన తెలిపారు. అనంతరం రైతులకు సాగు సలహాలు నాణ్యమైన విత్తనాలు మరియు ఎరువులు ఒకే చోట అందుబాటు లో ఉంచేందుకు23.94 లక్షలు ఎంతో నిర్మించిన రైతు సేవ కేంద్రం (ఆర్ బి కే) భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) నిధులు 28.80 లక్షలు రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్ బిఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాన్ని కూడా ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి చెంతనే మీరు అయినా వైద్య సేవలు అందించడం తో పాటు రైతుల సంక్షేమ మరియు మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథం నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో . సవరపాలెం గ్రామ సర్పంచ్ సత్తి . నాగేశ్వరమ్మ.మాజీ సర్పంచి సత్తి.నాగబాబు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చొల్లంగి.సాయిబాబు.మాజీ. మండల అధ్యక్షులు తెలుగుదేశం సీనియర్ నాయకులుఎళుబండి. వెంకటేశ్వరరావు.సవరపాలెంతెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు. సత్తి . రాంబాబు.తెలుగుదేశం సీనియరు నాయకులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ నీటి సంఘం ఉపాధ్యక్షుడు సత్తి వెంకటరత్నం (శ్రీను బాబు.) ఎంపీటీసీ సత్తి. ఆదిలక్ష్మి సత్తి.సూరి బాబు. పంచాయతీ ఉపాధ్యక్షులు కేత .సూరిబాబు.కేతా. సత్తి మణికంఠ.జనసేన సత్తి శ్రీను(పెద్దబ్బులు) అమలాపురం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ బాబు. సచివాలయం సిబ్బంది పడుచూరి. ఎస్ .వి సూరి బాబు. పంచాయతీ అభివృద్ధి అధికారి.ఎ.విఎస్ రాజేష్ .విఆర్ఓ. కొల్లు. బాల మురళి కృష్ణ. ఇంజనీరింగ్ అసిస్టెంట్. ఎన్ ఎస్ వి శ్రీనివాస్ .డిజిటల్ అసిస్టెంట్. జి పుష్పావతి .ఏఎన్ఎం.ఎ ఎస్ .వి. భాగ్యలక్ష్మి మహిళా పోలీస్. జి మౌనిక ఏ హెచ్ ఏ. ఎం రమాదేవి ఎమ్ ఎల్ హెచ్ పి. జె .శ్రీనివాసరావు పంచాయతీ సిబ్బంది.ఎం శీను బాబు. ఫీల్డ్ అసిస్టెంట్. గ్రామస్తులు మహిళలు పెద్దలు కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## తపాలా ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక

నెల్లిపాక గ్రామంలో జరిగిన చింతూరు సబ్ డివిజనల్ తపాలా ఉద్యోగుల బ్రాంచ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి వై మర్రెడ్డి మాట్లాడుతూ తపాలా ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని, బలవంతపు టార్గెట్స్ రద్దు చేయాలని, గ్రామీణ తపాలా ఉద్యోగులకు వేతన సంఘాన్ని వెంటనే నియమించాలని తెలియజేసారు. ఈ సభకు సీనియర్ నాయకులు సిహెచ్ రామ్మోహన్రావు అధ్యక్షత వహించారు.ఇప్పటివరకు రాజమండ్రి డివిజన్లో అంతర్భాగంగా ఉన్న చింతూరు సబ్ డివిజనల్ ఉద్యోగుల కోసం ప్రత్యేక బ్రాంచిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మర్రేడు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు దేశవ్యాప్తంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు..ఈ సభలో పెన్షనర్ల సంఘం నాయకులు టీ పుల్లేశ్వరరావు, బి రామ గంగాధరం, బివివి రమణ, పోస్ట్ మాన్ ఎంటిఎస్ ఉద్యోగుల సంఘం నాయకుడు హరినాథ్, తదితరులు ప్రసంగించారు. అనంతరం జరిగిన ఎన్నికలలో అధ్యక్షునిగా మంద వీరబాబు కార్యదర్శిగా సిహెచ్ రామ్మోహన్రావు, కోశాధికారిగా షేక్ షబీరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## పౌర హక్కుల అవగాహనతో సమాజంలో సమానత్వం పెరుగుతుంది




ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండలంలోని చిన్న ఆగిరిపల్లి గ్రామంలో ఎం ఆర్ ఓ పి యెన్ వి ప్రసాద్ అధ్యక్షతన సివిల్ రైట్స్ (పౌర హక్కులు)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రజలకు ఉపయోగకరంగా నిలిచింది. ఆర్ఐ యునస్, వీఆర్వో లక్ష్మితేజ, గ్రామ సెక్రటరీతో పాటు గ్రామస్థులు పాల్గొని పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాస్టల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఎం మహాలక్ష్మమ్మ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన మౌలిక హక్కులు వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వం, గౌరవంతో జీవించే హక్కు, విద్య హక్కు, అభివృద్ధి హక్కు వంటి అంశాలను కలిగి ఉంటాయని తెలిపారు. జాతి, మతం, కులం, లింగం ఆధారంగా వివక్షకు తావు ఉండకూడదనే భావన కూడా సివిల్ రైట్స్‌లో భాగమని చెప్పారు.

సివిల్ రైట్స్‌పై అవగాహన ఉండటం వల్ల ప్రజలు తమ హక్కులను సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు అన్యాయం జరిగితే చట్టపరంగా ఎదురు నిలబడే ధైర్యం పెరుగుతుందని ఎమ్మార్వో ప్రసాద్ తెలిపారు. దీంతో సమాజంలో సమానత్వం పెరిగి ప్రతి ఒక్కరికీ గౌరవం లభిస్తుందని, ప్రభుత్వ పథకాలు, సేవలు పొందే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. ఈ తరహా అవగాహన సదస్సులు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం పెరిగి సమాజ అభివృద్ధికి దోహదం అవుతుందని పేర్కొన్నారు.

## కామవరపుకోట మండలం నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట

కామవరపుకోట మండలం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని 2026 – 2028 సంవత్సరానికి సభ్యులు ఎన్నుకున్నారు. కామవరపుకోటలో జరిగిన మండల విలేకర్ల సమావేశంలో అధ్యక్షుడిగా దాసి భూషణం ( వార్త ) , ఉపాధ్యక్షుడిగా రొఖ్ఖం సత్యనారాయణ ( వైకే టీవీ), ప్రధాన కార్యదర్శిగా ఉస్సే లక్ష్మీనారాయణ ( సాక్షి ), సహాయ కార్యదర్శిగా మానుకొండ మాణిక్యాల రావు ( భారత్ 180), కోశాధికారిగా ఇమ్మడి వీరభద్రస్వామి ( అమరావతి) ని ఎన్నుకున్నారు. నూతన కమిటీకి సీనియర్ జర్నలిస్ట్ టీవీఎస్. రాజు గౌరవ అధ్యక్షులుగా వ్యవహరించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన దాసి భూషణం మాట్లాడుతూ నూతన కార్యవర్గం మండల ప్రజలకు, రాజకీయ నాయకులకు, అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలికితీసి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నదే తమ లక్ష్యం అన్నారు. మండల విలేకర్లు అందరూ ఐక్యంగా ఉంటూ.. ప్రజా వార్తలతో అభిమానం చూరగొనాలని తెలిపారు. అలాగే ఈ కార్యవర్గం మండలంలో జర్నలిస్టుల సంక్షేమానికి కూడా కృషి చేస్తుందన్నారు. సమావేశంలో ఆంధ్రజ్యోతి బచ్చు పాండురంగారావు ( బీపీఆర్ ), సూర్య వుయ్యూరు శుభాష్, కాకతీయ వీ లీలాసాయి అమృత్‌కుమార్, విశాలాంధ్ర ఒడ్డేపల్లి అభిషేక్, కడిపి పాపారావు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు ఆందోళన

- రామచంద్రపురం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద బైఠాయింపు.
- కూటమి ప్రభుత్వం సమస్యలు గాలికొదిలేసింది.





ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపట్టిన ఆందోళనలో భాగంగా మంగళవారం రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద అంగన్వాడీలు భారీఎత్తున ధర్నా చేశారు.దానిలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ధర్నాని ఉదేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం, అంగన్వాడి జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గమ్మ, ప్రాజెక్టు అధ్యక్షురాలు వీరలక్ష్మి మాట్లాడుతూ మన రాష్ట్రంలో పేద గర్భిణీలు బాలింతలకు, చిన్న పిల్లలకు అంగనవాడి వర్కర్లు,హెల్పర్లు, మినీ వర్కర్లు అనేక సేవలు అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. ఒక ప్రక్కన ఎమ్మెల్యేలకు జీతాలు,అలవెన్స్ పెంచుకుంటూ పోతున్న ఈ ప్రభుత్వం చిరు ఉద్యోగులైన అంగన్వాడీలకు పెంచకపోవడం దారుణం అన్నారు. అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని 2023 డిసెంబర్లో 42 రోజులపాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించారు. ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని ఇతర సమస్యలు పరిష్కరిస్తామని ప్రభుత్వం మినిట్ కాపీ ఇచ్చారు. కానీ ఈ కోటమీ ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా జీతాలు పెంచకపోవడం చాలా అన్యాయమని ఇప్పటికైనా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని అన్నారు.

2024 మార్చిలో అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేస్తామని జీవో నెంబర్ 8 ఇచ్చారు. కానీ నేటికీ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటి చట్టం అమలు చేయడానికి గైడ్లెన్స్ రూపొందించలేదని పేర్కొన్నారు. 2025 డిసెంబర్ తర్వాత కొంతమంది రిటైర్ అయినారు. కొంతమంది సర్వీసులో ఉండి చనిపోయారు. వారికి ఎటువంటి బెనిఫిట్స్ రాలేదన్నారు .రూరల్ లో ఉన్న అంగనవాడి వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని హెల్త్ ప్రమోషన్ లో రాజకీయ జోక్యం వలన అర్హులకు ప్రమోషన్లు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం ఇస్తున్న స్నాక్స్ ఆపివేశారనిఅన్నారు.

అంగన్వాడీలకు కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని,పెండింగ్లో ఉన్న 1810 మిని వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలాక్సేషన్ ఇచ్చి మెయిన్ సెంట్రల్ గా మార్చాలి. గ్రాడ్యుటీ అమలుకు గైడ్లెన్స్ రూపొందించాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు .అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అర్బన్, రూరల్ వ్యత్యాసం లేకుండా అందరికీ అమలు చేయాలి. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్టమైన గైడ్లెన్స్ రూపొందించి అమలు చేయాలన్నారు. పెండింగ్లో ఉన్న 164 సూపర్వైజర్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలన్నారు. మే నెల అంతా వేసవి సెలవులు జీవో వెంటనే ఇవ్వాలన్నారు. లబ్ధిదారులకు బియ్యం, ఆయిల్, కందిపప్పు, క్వాంటిటీ పెంచాలి. మెనూ ఛార్జీలు పెంచాలి. ఉచితంగా గ్యాస్ సర్ఫరా చేయాలన్నారు. ఫ్రీ స్కూలు బలోపేతం చేయాలి , ఫ్రీ స్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడీ సెంటర్లో ఉండాలని జీవో ఇవ్వాలి అన్నారు. ఫ్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలన్నారు.సిడిపివోకి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు.

# ఏపీలో సర్పంచ్లకు ఊహించని షాక్

- వారం రోజులు ముందుగానే బిల్లుల చెల్లింపులపై ఆంక్షలు
- గగ్గోలు ఎత్తిపోతున్న సర్పంచ్లు

ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

ఏపీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సర్పంచ్లకు ఊహించని షాక్ ఇచ్చింది. సర్పంచుల పదవీ కాలం మరో వారం రోజులు ఉండగానే సడన్ గా విధుల విత్ డ్రాయలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ షాక్ తో సర్పంచ్లందరు రాష్ట్రవ్యాప్తంగా కంగుతిన్నారు.ఏపీలో 13, 326 గ్రామపంచాయతీలు ఉన్నాయి. దాదాపు కొన్నింటికి స్పెషలాఫీసర్లు మినహా అన్ని పంచాయతీలకు గ్రామ సర్పంచులు ఉన్నారు. వీళ్ళందరికీ పదవి కాలం వచ్చేనెల ఏప్రిల్ 2 తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత పంచాయతీలకు స్పెషల్ ఆఫీసర్ ను నియమించేస్తారు. మార్చి 31వ తేదీతో కార్యదర్శి సిబ్బంది పన్నుల వసూళ్లలో టార్గెట్లు సాధించేందుకు బిజీ బిజీ గా ఉన్నారు. ఈ సమయంలో నిధులు తీసుకునేందుకు ఆంక్షలు విధించడం దారుణమని పలువురు అంటున్నారు.

### పెట్టిన పెట్టుబడులు ఎప్పుడు వస్తాయని ఆందోళన

సాధారణంగా గ్రామపంచాయతీలో మంచినీరు, శానిటేషన్, రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులకు డబ్బులు ఎప్పుడు వస్తాయని భయంతో కాంట్రాక్టర్లు ముందుకు రాని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ప్రజల ఇబ్బందులు చూసి ప్రత్యామ్నాయం లేని పరిస్థితుల్లో సర్పంచులే పెట్టుబడులు లక్షల నుంచి కోట్ల రూపాయలు కూడా పెట్టిన పరిస్థితి ఉంటుంది. ఈ డబ్బులు సాధారణంగా మార్చి పూర్తయ్యాక వచ్చిన ఆదాయం బట్టి తీసుకుంటారు. అయితే ఈసారి ఒకవైపు మార్చి నెలకరు మరోవైపు పదవి కాలం, అయిపోతుండడం జరగడంతో దానికి వారం రోజులు ముందుగానే నిధులు విత్ డ్రా చేయడం నిలుపుదల చేసేశారు. దీంతో పెట్టుబడులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది అని సర్పంచులు గగ్గోలు ఎత్తిపోతున్నారు.

### వైసీపీ సర్పంచులనేమో ఆంక్షలు విధింప

గత వైసిపి పాలనలో సర్పంచులు ఎన్నిక కావడంతో అందరూ వైసీపీ సర్పంచులు ఏమోనని వారే నిధులు తీసేసుకుంటారు ఏమోనని విధించారు అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిజానికి 90 శాతం మంది తెలుగుదేశం పార్టీలోకి సర్పంచ్లు అందరూ చేరిపోయారు. కారణాలు ఏమైనప్పటికీ సర్పంచులు మాత్రం ఆఖరి చెక్కు స్వయంగా డ్రా చేసుకోవడానికి వీలు లేకుండా చేసినందుకు విచారం వ్యక్తం చేస్తున్నారు.పెట్టుబడులు మాత్రం యుద్ధ ప్రాతిపదికన చెల్లించాలని కోరుతున్నారు.

# గ్రామీణ సేవా మిషన్ జి ఎస్ ఎం పౌండేషన్ ద్వారా ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహణ






ప్రజా భూమి ప్రతినిధి–జీలుగుమిల్లి

జీలుగుమిల్లి మండల కేంద్రంలో గ్రామీణ సేవ మిషన్ జిఎస్ ఎం ఫౌండేషన్ ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని పేద ప్రజలకు అందించాలని పోలవరం శాసనసభ్యులు ఉద్దేశంతో ఏజెన్సీ ప్రాంతంలో పేద మధ్యతరగతి ప్రజలు కార్పొరేట్ స్థాయి ఆరోగ్యాన్ని ప్రతి ఒక్కరికి అందించాలని ఉద్దేశంతో ఈ మెగా క్యాంపును సోమవారం జి ఎస్ ఎం ఫౌండేషన్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి సభ్యులు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డం మణుగు రవికుమార్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ చంద్ర శంకర నేత్రా చికిత్సలయ జంగారెడ్డి గూడెం కంటి వైద్యులు సాయిదుర్గ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జంగారెడ్డిగూడెం వైద్యులు ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్ పీడియాట్రిక్ చిన్నపిల్లలకు సంబంధించిన అన్ని రకాల ఆరోగ్య సమస్యలకు పరీక్షించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో75 లను పరీక్షించగా 13 మందికి కంటి ఆపరేషన్ కొరకు రామచంద్ర శంకర్ నేత్ర చికిత్సలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సిహెచ్ దుర్గరాజు మాజీ రైల్వే ఎంప్లాయ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ జె. సాయి, చిన్న పిల్లల డాక్టర్ జి .లలిత, కంటి డాక్టర్ అప్పారావు, డాక్టర్ అపూర్వ ఆర్గనైజర్ మౌలానా ,హాస్పటల్ సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

# ఎండలు నేపథ్యంలో అంగన్వాడీలకు సెలవులు ఇవ్వాలి






ప్రజాభూమి ప్రతినిధి–కుక్కునూరు

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాలకు మే నెలలో సెలవుల ప్రకటించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు, జిల్లా కార్యదర్శి ఎర్రం సాయికిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అంగన్వాడీలకు మే నెల మొత్తం సెలవులు ఇవ్వాలని కుకునూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించి సిపిడిఓ అనంతలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు దుర్గారావు, సాయికిరణ్ మాట్లాడుతూ చిన్నారులు గర్భిణీలు బాలింతలు తీవ్రమైన ఎండల వల్ల ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు .అంగన్వాడి కేంద్రాల్లో ఫ్రీ స్కూల్ పిల్లలు అధిక ఉష్ణోగ్రతల కారణంగా హాజరు కావడం కష్టం అవుతుందన్నారు సిబ్బంది కూడా మండుతున్న ఎండల్లో విధులు నిర్వహించడం ఇబ్బందికరంగా మారింది అని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1.4 లక్షల అంగన్వాడీ కేంద్రాలు ఉండగా దాదాపు 50 లక్షల మందికి సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు ఆరోగ్యం సిబ్బంది సంక్షేమం దృష్ట్యా గర్భిణీ బాలింతలకు హోమ్ రేషన్ ఇచ్చి అంగన్వాడీలకు మే నెలలో పూర్తిగా సెలవులు ప్రకటించాలని డిమాండ్ చేశారు అంగన్వాడి కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేదంటే ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు కార్యదర్శి లతా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి నాగేంద్రరావు, కే వెంకట్రావు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి డి రమేష్, అంగన్వాడి నాయకులు పి అన్నపూర్ణ, భవాని ,సుహాసిని నయోమి, ప్రభావతి, రమణ సౌజ న్య, సంగీత రాణి సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# పౌల్ట్రీ రంగ సమస్యల పరిష్కార దిశగా ఆశావహ సమావేశం

- నమక్కల్ మోడల్‌ను అధ్యయనం కోసం జిల్లా నుంచి ప్రత్యేక బృందం ఏర్పాటు
- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లాలో పౌల్ట్రీ రంగం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలకు సమగ్ర పరిష్కార మార్గం చూపించడం, రైతులకు స్థిరమైన ఆదాయం కల్పించడం, అలాగే ఎగుమతుల అవకాశాలను విస్తరించడం ప్రధాన ఉద్దేశ్యంగా ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం రాజమహేంద్రవరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పౌల్ట్రీ రైతులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన నిర్వహించబడింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ , పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం, అధికారులు, రైతులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పౌల్ట్రీ పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లు, మార్కెట్ పరిస్థితులు, ఉత్పత్తి వ్యయాలు, ధరల మార్పులు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు తెలిపారు. గుడ్ల ఎగుమతుల అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి (వేల్యూ అడిషనల్ ) పై లోతుగా చర్చించి, కొత్త మార్కెట్లను అన్వేషించే అవకాశాలను పరిశీలించినట్లు చెప్పారు.పౌల్ట్రీ రంగం అభివృద్ధి కోసం ఆధునిక సదుపాయాలు కలిగిన వ్యాధి నిర్ధారణ (డిసైజ్ డైగ్నోస్టిక్) మరియు టాక్సికాలజీ ప్రయోగశాల ఏర్పాటు అవసరాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. అలాగే తమిళనాడులోని నమక్కల్ మోడల్‌ను అధ్యయనం చేసి జిల్లాలో అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.దీనికి అనుగుణంగా జిల్లా స్థాయిలో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తూ, పౌల్ట్రీ అభివృద్ధి, ఎగుమతుల విస్తరణపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ రైతులు మరియు అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ గుడ్ల ధరల్లో స్థిరత్వం లేకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఉత్పత్తి వ్యయాలు పెరుగుతున్న నేపథ్యంలో సరైన మద్దతు ధరలు అవసరమని, మార్కెట్ స్థిరీకరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక అధికారి




డా. టి. శ్రీనివాసరావు, డిప్యూటీ డైరెక్టర్ (కొవ్వూరు) డా. బి. జయప్రకాశ్, డీడీ (ఏహెచ్) రాజమహేంద్రవరం డా. ఎం.వి. లు, పీడీ ఏపీఎంఐపీ దుర్గేష్, ఐపీవో రాజమహేంద్రవరం సూర్యప్రకాశ్, ఏపీపీఎఫ్ అధ్యక్షుడు సుబ్బారావు, కార్యదర్శి పి. సుబ్బారెడ్డి, ఎన్ఈసీసీ చైర్మన్ కె.వి. ముకుందరెడ్డి, ఎన్ఈసీసీ గోదావరి జోన్ ఎం. శ్రీనివాసరావు, ఏపీపీఎఫ్ కార్యదర్శి ఎం.ఆర్.కె. రెడ్డి పాల్గొన్నారు.